XIII

No. 1

December, 1987

Friday

(20 Agrahayana, 1909 S. E.)

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. Business of the House. | ... | 1 |
| 2. Oral Answers to Questions. | ... | 4 |
| 3. Business of the House. | ... | 27 |
| 4. Condolence Motions : | | |
| re : (1) Demise of Sri Allam Sailu, former member of Andhra Pradesh Legislative Assembly. | ... | 27 |
| (2) Demise of Smt. D. Indira, former member of Andhra Pradesh Legislative Assembly. | ... | 28 |
| (3) Demise of Sri Jagarlamudi Chandramauli, former member of Andhra Pradesh Legislative Assembly. | ... | 28 |
| (4) Demise of Sri G. Ranga Reddy, former member of Andhra Pradesh Legislative Assembly. | ... | 28 |
| (5) Demise of Sri V. Narayana Murthy, former member of Andhra Pradesh Legislative Assembly. | ... | 29 |
| (6) Demise of Sri P. Rajarathnam, former member of Andhra Pradesh Legislative Assembly. | ... | 29 |
| 5. Announcement : | | |
| re : Panel of Chairmen | ... | 29 |
| 6. Business of the House | ... | 30 |

[Contd. on 3rd Cover

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | ... | Sri G. Narayana Rao |
| Deputy Speaker : | ... | Sri A. V. Suryanarayana Ra |
| Panel of Chairmen : | ... | Sri M. Rajaiah<br>Sri P. Chandra Sekhar<br>Smt. A. Bhanumathi<br>Smt. Y. Sita Devi<br>Sri Azmera Govind Naik<br>Sri Md. Jani |
| Secretary : | ... | Sri E. Sadasiva Reddy |
| Joint Secretaries : | ... | Sri A, V. G. Krishna Murthy<br>Sri C. Venkatesan |
| Deputy Secretaries : | ... | Sri N. Pattabhi Rama Rao<br>Sri P. Satyanarayana Sastry<br>Sri P.V.K.L.N.V. Raghava Sarn |
| Assistant Secretaries : | ... | Sri K. R. Gopal<br>Sri T. Muralidhara Rao<br>Sri V. V. Bhaskara Rao<br>Sri S. Suryanarayana Murthy<br>Sri B. K. Rama Rao<br>Smt. S. G. Sumitra Bai<br>Sri A. Iswara Sastry<br>Sri A. Padmanabhan<br>Sri G. Suryanarayana Reddy.<br>Smt. M. V. S. Jayalakshmi |
| Chief Reporter : | ... | Sri M. H. Kesava Rao |

7. Matter Under Rule 304 :

re : Central assistance to meet drought and cyclone.
(postponed to 16-12-87— converted under short discussion.) ... 31

Business of the House. ... 33

Calling Attention to a Matter of Urgent Public Importance :

re : 1. Purchase of discoloured paddy. ... 38

2. Lockup death of Sri Rachapalli Veera Reddy in Valluru Police Station, Cuddapah District
(postponed to 14-12-87.) ... 46

10. Papers Laid on the Table of the House. ... 46

11. Government Bills :

re : 1. The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987
—(introduced) ... 47

2. The Andhra Pradesh Gram Panchayat Laws (Amendment) Bill, 1987.
—(introduced) ... 47

3. The University of Health Sciences (Second Amendment) Bill, 1987
—(Introduced) ... 47

12. Non-Official Resolution :

re : Constitution of Handloom Corporation of India. ... 48

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At the Government Regional Press, Vijayawada
1988.

యివ్వాలని, ఆర్థికంగా ఆరు వేల రూపాయలలోపు ఆదాయం వున్న వారికి యీ సౌకర్యం కల్పించాలనే వుద్దేశముతో యిండివిడ్యువల్ ల్యాట్రిన్స్ కట్టించడం జరుగుతుంది. ఈ డబ్బు సరిపోవడం లేదని యింకా తెలుగు గ్రామీణ క్రాంతి పథకము క్రింద తెలుగు మహిళా బహిర్ ప్రాంగణాలను కట్టించడానికి కావలసిన ఏర్పాట్లు చేయడం జరిగింది. యునిసెఫ్ నుండి కొంత ఎయిడ్ తీసుకొని కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగింది. అంతే గాకుండా ఎ. పి. హౌసింగు కార్పొరేషనుకు కొంత డబ్బు యిచ్చి కొత్తగా బలహీన వర్గాల వారికి కట్టించే కాలనీలలో యిండివిడ్యువల్ ల్యాట్రిన్స్ విధిగా కట్టితీరాలనే నిర్ణయం తీసుకొని అక్కడ కూడ డబ్బు యివ్వడం జరుగుతోంది ఈ మాదిరిగా వివిధ పద్దుల క్రింద డబ్బు యిచ్చి గ్రామీణ ప్రాంతాలలో యీ కార్యక్రమాలు ముమ్మరంగా సాగడానికి కావలసిన ఏర్పాట్లు అన్ని ప్రభుత్వపరంగా చేయడం జరుగుతోంది.

శ్రీ యం. బాలకృష్ణారావు (గన్నవరం) :— పంచాయతీ నిధుల నుండి 50 పర్సెంటు కంట్రిబ్యూషన్ మీట్ అవడానికి ప్రొవిజన్ వుందా? దాని గురించి ప్రభుత్వం ఆదేశం యిస్తుందా?

శ్రీ కరణం రామచంద్రరావు :— ప్రస్తుతం అయితే పబ్లిక్ కంట్రిబ్యూషన్ కట్టాలని వుంది. గౌరవ సభ్యులు చేసిన సూచన దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ నిధుల నుండి యివ్వడానికి పరిశీలిస్తాము.

శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్టణము) :— అధ్యక్షా, విముక్తి కార్యక్రమము క్రింద జిల్లాలవారీగా బడ్జెటును ఎలొకేట్ చేస్తున్నారు. కాని దానిని సక్రమంగా వినియోగించకుండా వున్నారు. ముఖ్యంగా విశాఖ జిల్లాలో 20 లక్షలు ఎలొకేట్ చేస్తే 3 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. ఈ విషయములో మంత్రిగారు ఏమైనా చర్య తీసుకుంటారా? విముక్తి పథకాన్ని సక్రమంగా అమలు చేయడానికి ఏ విధమైన యిటువంటి చర్య తీసుకుంటారు?

శ్రీ కరణం రామచంద్రరావు :— బడ్జెటు మొత్తాన్ని కూడా అన్ని జిల్లాలవారీగా పంచడం జరుగుతుంది. ఇప్పటికి, విముక్తి కార్యక్రమము క్రింద 83-84లో ప్రారంభిస్తే 86-87 వరకు యిచ్చిన మొత్తం నిధులు సద్వినియోగం చేయడం జరిగింది. 87-88 కార్యక్రమము నడుస్తున్నది. గ్రామీణ క్రాంతి పథకము క్రింద యిచ్చిన కార్యక్రమాలు చాలా జిల్లాల్లో తీసుకోవడం జరిగింది. నిధులు మురిగిపోకుండా సక్రమంగా వినియోగించడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సమస్య చాలా తీవ్రముగా వుంది. మీరు యిచ్చిన విముక్తి కార్యక్రమము ద్వారా యింకా 20 ఏండ్లు అయినా అన్ని గ్రామాలు కవరు కావు. కేవలం నీళ్లు వున్న చోటనే ఆ పథకము పనికి వస్తుంది. అందుకని వూరుకు నాలుగు వైపుల భూమిని సేకరించి— 10, 15 సెంట్ల భూమిని— 5 గుంటలు త్రవ్వించి కందకాలు ఏర్పాటు చేయిస్తే వుపయోగంగా వుంటుందని గ్రామీణ మహిళలు అభిప్రాయపడుతున్నారు.

అలాంటిది చేస్తారా? రోడ్ వెంట డొంకల వెంట కూర్చుండే బాధ పోతుంది. దాని కొరకు ప్రభుత్వం— యీ పథకము క్రింద ప్రొవైడ్ చేస్తుందా? పంచాయతీవద్ద డబ్బు వుంటే పంచాయతీ ద్వారా లేకపోతే ప్రభుత్వం ద్వారా అయినా ఆ విధంగా చేయిస్తే ఎక్కువ సౌలభ్యంగా వుంటుంది. నీళ్లు వుంటే తప్ప యిప్పుడు మీ యింజనీరింగు డిపార్టుమెంటువారు అంగీకరించడం లేదు. నీళ్లు వుండాలి, ఫ్లష్ చేయాలి అంటున్నారు. అందుకని కనీసం యీ పద్ధతిన ప్రొవైడ్ చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు:— గౌరవ సభ్యులు సూచించింది వాస్తవమే, ప్రస్తుతమున్న విముక్తి కార్యక్రమం క్రింద కమ్యూనిటీ ల్యాట్రిన్స్ తీసుకోవడం జరుగుతుంది. అయితే రాఘవరెడ్డిగారు చేసిన సూచన చాలా ఉత్తమమైనది. చాలా గ్రామాల నుండి ఆ సూచన వచ్చింది. ప్రస్తుతంవారు సూచించిన మాదిరిగా పట్టి కాంపౌండ్ వాల్ కట్టే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నాము. వెంటనే అది అమలు చేయించడానికి తగిన ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వపరంగా ఆలోచన జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— మంత్రిగారి సమాధానంలో ఈ విముక్తి కార్యక్రమాన్ని చేపడుతున్నాము, మహిళలకే కాదు పురుషులకు కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గ్రామ పంచాయతీలు స్వంత వనరులు పెంచుకొని, ప్రభుత్వం పంచాయతీలకు వనరులు కేటాయించి ప్రభుత్వం ద్వారా కాకుండా ప్రభుత్వం నిర్ణయించే పద్ధతిలో కాకుండా గ్రామ పంచాయతీలే స్వయంగా ఈ బహిర్ ప్రదేశాలు నిర్మించుకునేట్లు ఏర్పాటు చేస్తారా? వారికి వనరులు కేటాయించి ఇటువంటి కార్యక్రమాలన్నీ గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ స్వయంగా నిర్ణయాలు తీసుకొని— స్వయంగా భూమి స్వాధీనం చేసుకొని, స్వయంగా నిర్మాణం చేసుకునేటటువంటి పద్ధతి కలుగజేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు:— శ్రీ రాజేశ్వరరావు గారు చేసిన సూచన చాలా సమంజసమైనది. ఈ ఉద్దేశాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయితీలను ఆర్థికంగా పరిపుష్టివంతంగా చేయడానికి, వాటి యొక్క ఆర్థిక స్థోమత పెంచడానికి కావలసిన రిసోర్సెస్ నన్నింటిని మొబలైజ్ చేసి వాళ్లకు స్వయంప్రతిపత్తి కలుగజేయడానికి కావలసిన విధానాలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానిలో భాగంగా స్ట్రీట్ లైట్ ఛార్జెస్ తీసివేయడం జరిగింది, ప్రభుత్వపరంగా కడుతున్నాము. అదే విధంగా పి. డబ్ల్యు.ఎస్. స్కీమ్సుకు వచ్చేటటువంటి కన్‌జంప్షన్ ఛార్జెస్ అన్నీ ప్రభుత్వపరంగా కడుతున్నాము. ఇవికాకుండా ఆర్థికవనరులు పెంచడానికి ఇంకా కొన్ని విధానాలకు రూపకల్పన చేసాము. త్వరలో ఉత్తర్వులు జారీ చేయబోతున్నాము. ప్రస్తుతం విముక్తి పథకానికి ఇచ్చే డబ్బు జిల్లాకే ఇచ్చి గ్రామ పంచాయతీలు ఎంపికచేసి ఆ గ్రామ పంచాయతీల ద్వారానే ఈ కార్యక్రమం చేస్తున్నాము. ఇండివిడ్యువల్ ల్యాట్రిన్సు బెనిఫిషరీస్ యొక్క సెలక్షను కూడా గ్రామ పంచాయతీలు చేయడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఆ డబ్బు వారికే ఇస్తున్నాము, వారే కట్టుకుంటున్నారు. అయినా ఇంకా కొంత డబ్బు కేటాయించి, రిసోర్సెస్ పెంచి గ్రామ పంచాయతీలను ఆర్థికంగా పరిపుష్టిచేసి- ఈ కార్యక్రమాన్ని పూర్తిగా తీసుకోవడానికి నిధులు వారికే కేటాయించాలనే ప్రభుత్వ ఆలోచనా విధానమని, అది తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని పంచాయతీలు ఉన్నాయి? ఇప్పటి వరకు ఏఏ పంచాయతీలలో ఎంత వెచ్చించి ఈ మరుగు దొడ్లు నిర్మించారు? గత సంవత్సరం విముక్తి కార్యక్రమం క్రింద ఎంత కేటాయించారు? ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ కరణం రామచంద్రరావు :— రాష్ట్రవ్యాప్తంగా 19,504 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దానిలో 1400 పైన మేజర్ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే 1983 నుంచి సాధించిన ప్రగతి గురించి చెబుతాను.

మిస్టర్ స్పీకర్ :— ఆ వివరాలు టేబుల్ మీద పెట్టండి.

శ్రీ కరణం రామచంద్రరావు :— టేబుల్ మీద పెడతాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :— తెలుగు మహిళా బహిర్ ప్రదేశ ప్రాంగణాల కార్యక్రమమును ఈ ప్రభుత్వం ఎనౌన్సుచేసి ఒక సంవత్సరంపైన అయింది. ఇంతవరకు ఈ బహిర్ ప్రదేశ ప్రాంగణాలు ఎన్ని గ్రామాలలో నిర్మాణం చేయగలిగారు? ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి ఎంత ఖర్చు చేసారు? తెలుగు మహిళా బహిర్ ప్రదేశ ప్రాంగణాలు అని అన్నారు, ఇది ఒక్క తెలుగు మహిళలకేనా? ఉర్దూ, తమిళ, కన్నడ మహిళలకు కూడా ఇందులో ప్రవేశం ఉందా?

శ్రీ కరణం రామచంద్రరావు :— గౌరవ సభ్యులకు ఆ అనుమానం ఎందుకు వచ్చిందో నాకు అర్థం కాలేదు. తెలుగు మహిళా బహిర్ ప్రదేశాలు అన్నాము తప్ప వేరే ఏమీ లేదు. అందరి ఉపయోగం కోసం ఇది కట్టబడుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— ఈ తెలుగు మహిళా బహిర్ ప్రదేశాలు ఎన్ని గ్రామాలలో ఏర్పాటు చేసారు? దానికి ప్రభుత్వం ఇంతవరకు ఎంత ఖర్చు చేసింది?

శ్రీ కరణం రామచంద్రరావు :— గతసంవత్సరం విముక్తి కార్యక్రమం క్రింద 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఇండివిడ్యువల్ లాట్రిన్సు 25,182 శాంక్షను చేయడం జరిగింది. దానిలో ఇప్పటికి 15,723 పూర్తి చేయడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— ఈ కార్యక్రమం క్రింద ఎన్ని గ్రామాలు కవర్ చేస్తారు? ఎంత ఖర్చు చేసారు?

శ్రీ కరణం రామచంద్రరావు :— దానిలో కమ్యూనిటీ లాట్రిన్సు అని, ఇండివిడ్యువల్ లాట్రిన్సు అని ఉన్నాయి. ఇంతవరకు 101 కమ్యూనిటీ లాట్రిన్సు పూర్తి చేసాము.

గౌరవ సభ్యుడు :— ఈ రోజున పంచాయతీలలో బహిర్ ప్రదేశాలు, స్థలాలు లేవు. రోడ్ల మీద కళ్లు మూసుకొని నడవవలసిన పరిస్థితి ఏర్పడు తున్నది. అందువల్ల కమ్యూనిటీ లాట్రిన్సు క్రింద ఊరికి దూరంగా నాలుగు వైపులా గోడలుకట్టి ఓపెన్‌గా ఉండేట్లు చేస్తే ఆ స్కీము విజయవంతం అవుతుంది. విజయవాడ పరిసరాలలో ఉన్నటువంటి గ్రామాలలో మహిళలు కట్టల మీదకు వెళ్లేవారు. ఈనాడు ఆ కట్టలమీద కూడా ఇళ్లు వేశారు. కనుక ప్రత్యేకంగా ఫండ్సు ఏర్పాటుచేసి సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు ద్వారా టేకప్ చేస్తే ఈ ప్రాబ్లం సాల్వు అవుతుంది. ఇది పంచాయితీల ద్వారా సాధ్యం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :— పంచాయతీ నిధుల నుంచి పర్మిట్ చేయడానికి, అధిక మొత్తాలు కేటాయించడానికి ఉత్తర్వులు జారీ చేయడానికి ఏర్పాటు చేస్తాము.

శ్రీమతి పి. మునెమ్మ (పెనుగొండ) :— విముక్తి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో చేయాలని అనుకొంటున్నాము. కాని పంచాయతీ ఏరియాలలోని ఖాళీ ప్రదేశాలను ఆక్యుపై చేయడంవల్ల ఇవి కట్టడానికి స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వేరే ప్రాంతాలలో ఇళ్లు కడితే ఆ గ్రామంలోని కొన్ని ప్రాంతాలు ఖాళీ అవుతాయి. నేను ఈ మధ్య ఒక తగవు తీర్చడానికి వెళ్లాను. 4 ఎకరాలు ఆక్యుపై చేసుకొని 2, 3 సెంట్లు భూమి కూడా లేకుండా చేసారు. అక్కడ ఆడవారు బాధపడుతున్నారు. గర్భిణీ స్త్రీలు వచ్చి మాకు బహిర్ ప్రదేశం లేదని చెబితే నేను వెళ్లి అడిగాను. అప్పుడు వారు నాపై రిట్ వేయడానికి సిద్ధపడ్డారు. అటువంటి బహిర్ ప్రదేశానికి రావలసిన సదుపాయాలు చేయవలసిన బాధ్యత పంచాయతీవారిపైన ఉందని మనవి చేస్తున్నాను.

(జవాబు లేదు)

శ్రీమతి వి. సరోజ (టెక్కలి) :— రూరల్ ఏరియాలలో ఇండివిడ్యువల్ లాట్రిన్సుకు 50% సబ్సిడీతో కట్టుకోవడానికి ఏర్పాటు చేస్తారా? 50% కాంట్రిబ్యూషను ఇస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :— ఇండివిడ్యువల్ లాట్రిన్సు ఎస్.సి.లకు అయితే ఫ్రీగా ఇస్తున్నాము.

శ్రీమతి వి. సరోజ :— బడుగువర్గాలవారికందరికి ఇవ్వాలి.

శ్రీ కరణం రామచంద్రరావు :— ఇండివిడ్యువల్ లాట్రిన్సుకు కాంట్రిబ్యూషను పద్ధతి ఉంది. 1983లో జి. ఒ. ఇష్యూ చేయడం జరిగింది.

## Opening of Veterinary Colleges

3—

*7960-O-Q.—Sarvasri U Venkateswarlu, K. Vidyadhar Rao, P. Venkata Ratnam and K. Yerramnaidu :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal to start a new Veterinary College during the academic year 1987-88;

(b) if so, the place selected for its location and its intake; and

(c) whether there is any proposal to increase intake of Veterinary College under A.P.A.U. if so, the details thereof?

శ్రీ వసంత నాగేశ్వరరావు (వ్యవసాయ శాఖ మంత్రి) :— అధ్యక్షా, (ఎ, బి) పరిశీలనలో వున్నాయి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ యు. వెంకటేశ్వర్లు (బాపట్ల) :—ఈ రాష్ట్రంలో పశు వైద్య కళాశాలను పెట్టడానికి ప్రదేశం పరిశీలనలో వుందని చెప్పారు. దీనిమీద సంవత్సరం క్రితం ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ ఏఏ ప్రదేశాలు వెళ్ళి చూసి రావడం జరిగింది? దానిలో బాపట్ల కూడా ఉందా? బాపట్లలో ఇంతకుముందు 1955-57 మధ్య వెటర్నరీ కాలేజీ ఒకటి వుంటే దానిని తిరుపతి తరలించడం జరిగింది. అందువల్ల దాని స్థానంలో మళ్ళీ బాపట్లలో పెట్టడానికి ఏమైనా ఆలోచన చేస్తున్నారా? ఏడవ పంచవర్ష ప్రణాళికలో అగ్రికల్చర్ యూనివర్శిటీ క్రింద మూడు కాలేజీలు పెట్టమని అన్నారు. ఏడవ పంచవర్ష ప్రణాళిక సగంపైన అయిపోయింది. ఇంతవరకు ఒక్క కాలేజీకూడా పెట్టలేదు. దానిని గురించి ఏమైనా పరిశీలన చేస్తున్నారా? ఈ మూడింటిలో ఫిషరీస్ కాలేజీకూడా ఏమైనా వుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—29-11-86న జి. ఒ. నెం. 1776 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నలుగురితో-శ్రీ పి. ఎస్. భట్, ఇండియన్ వెటర్నరీ ఇనిస్టిట్యూట్ నుంచి శ్రీ అజిత్, హిస్సార్ నుంచి శ్రీ ఛాద్, వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి శ్రీ అప్పారావు, వీరితో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఒక వెటర్నరీ కాలేజీ పెట్టాలనే విషయంలో వారు ఆరు ప్రాంతాలు పర్యటించారు. విశాఖ డైరీ ఫారం చూశారు. గరివిడి మండలం చూశారు. కాకినాడ చూశారు. ఏలూరు చూశారు. విజయవాడ చూశారు. గుంటూరు జిల్లాలోని లైవ్ స్టాక్ రిసెర్చి స్టేషన్ లామ్‌లో వున్నది చూశారు. ఇవి చూసిన తరువాత విశాఖ జిల్లాలోని మునసర, కృష్ణాజిల్లాలోని వీరవల్లి, విజయనగరం జిల్లా కోలూరు గరివిడి మండలంలో వున్నది. ఈ మూడు స్థలాలలో ఎక్కడైనా పెట్టడం బాగుంటుందని సిఫార్సు చేశారు. అది ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

డా. యు. వెంకటేశ్వర్లు :—ఎగ్రికల్చరల్ కాలేజీ, వెటర్నరీ కాలేజీ మామూలుగా ఒకేచోట వుంటాయి. రాజేంద్రనగర్, తిరుపతిలో అలాగే వున్నాయి. బాపట్లలో ఎగ్రికల్చరల్ కాలేజి వుంది కాబట్టి వెటర్నరీ కాలేజి కూడా అక్కడే వుంటే యూనివర్శిటీకి, ప్రభుత్వానికికూడా ఖర్చు తగ్గుతుంది. రెండు కోర్సులలో వున్న విద్యార్థులకు కూడా అనుకూలంగా వుంటుంది కనుక బాపట్లలో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—బాపట్ల శాసన సభ్యుడు అక్కడ వుండాలని అడగడం సమంజసమే. ఈ నిపుణుల కమిటీ ఆరు ప్రాంతాలు పర్యటించి చూసి, వాటిలో మూడు ప్రాంతాలలో ఎక్కడైనా పెట్టడం బాగుంటుందని చెప్పారు. బాపట్లలో అగ్రికల్చరల్ కాలేజీ వుంది. వెటర్నరీ కాలేజీ లేదు. వెటర్నరీ కాలేజీవున్నచోట ఎగ్రికల్చరల్ కాలేజీ లేకుండాపోయినా కూడా జరుగుతుంది. వేరే సందర్భం ఏదైనా వచ్చినప్పుడు వెంకటేశ్వర్లు గారి సూచనలు పరిశీలిస్తాము.

డా. యు. వెంకటేశ్వర్లు :—ఫిషరీస్ కాలేజి విషయంలో ఏమైనా ఆలోచించారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఇంకా ఆలోచించలేదు.

Sri K. Vidyadhara Rao (Chinthalapudi) :—I would like to ask one relevant point raised by my friend, Dr. Venkateswarlu that it is decided in the VII Five Year Plan.... . ఏడవ పంచవర్ష ప్రణాళికలో మూడు వెటర్నరీ కాలేజీలు ప్రారంభించాలని ప్లాన్‌లో చేర్చడం జరిగింది. ఇప్పుడు మూడు సంవత్సరాలు అయిపోయింది. మిగిలిన రెండు సంవత్సరాలలో అయినా ఈ వెటర్నరీ కాలేజీలు ప్రారంభించడానికి ప్రభుత్వానికి ఆలోచన వుందా? ఎక్కడైనా ప్రారంభిస్తామని హామీ ఇస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఇప్పుడు రాష్ట్రంలో రెండు వెటర్నరీ కాలేజీలు వున్నాయి. మూడవది కోస్తా ప్రాంతంలో పెట్టడానికి పరిశీలిస్తున్నారు. ఆ తరువాత వారు చెప్పింది పరిశీలిస్తాము.

శ్రీ పి. వెంకటరత్నం (తిరువూరు) :—కాకర్ల గ్రామంలో కేటిల్ ఫీడ్ ప్లాంట్ పని ఎప్పుడు ప్రారంభిస్తారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అది వేరే ప్రశ్న. రెండు వెటర్నరీ కాలేజీలు ఇప్పుడు రాష్ట్రంలో వున్నాయి. మూడవది కోస్తా ప్రాంతంలో పెట్టడానికి పరిశీలిస్తున్నాము. ఇప్పుడు కోస్తా ఆంధ్రలో పెట్టడానికి స్థలం నిర్ణయించడం అయిన తరువాత వేరే వెటర్నరీ కాలేజీలు పెట్టే విషయము పరిశీలిస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు :—ఏడవ ప్రణాళికలో వుంది. Mr. Speaker Sir, he has not answered to the point. He has not given correct answer. He has not answered my question at all. Within the VII Five Year Plan, are they going to start these colleges or by the end of this Plan?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఈ స్థలం నిర్ణయం అయ్యాక తరువాత పరిశీలిస్తాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :—ఏడవ ప్రణాళికలో తెలంగాణాలో పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? స్థలం పరిశీలనకు నారమ్స్ ఏమి పెట్టారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఎక్స్‌పర్ట్స్ కమిటీ సిఫార్సుల దృష్ట్యాను ఆ ప్రాంతం నుంచి వస్తున్న ఒత్తిడి దృష్టిలో పెట్టుకుని పరిశీలించడం

జరుగుతుంది. ఇప్పుడు రాజేంద్రనగర్, తిరుపతిలో వుంది కాబట్టి కోస్తా ప్రాంతంలో లేదని ఎర్రన్నాయుడుగారు రిప్రజంట్ చేశారు. ఇప్పుడు కోస్తా ఆంధ్ర ప్రాంతంలో పెట్టడానికి పరిశీలన జరుగుతున్నది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం) :—శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో పెట్టాలని, విజయనగరం జిల్లాలో సర్వే చేయడం జరిగింది. అక్కడనుంచి శాసన సభ్యులు అందరూ వెటర్నరీ కాలేజీ, ఫిషరీస్ కాలేజీ కోస్తా ప్రాంతంలో పెట్టాలని కోరుతున్నారు. అక్కడి పరిస్థితులు అనుకూలంగా వున్నాయి కాబట్టి విజయనగరం జిల్లాలో పెట్టేందుకు ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ప్రస్తుతం వెటర్నరీ కాలేజీ పెట్టేవిషయం పరిశీలనలో వుంది.

## Crop Insurance Scheme

4—

*7963-V-Q.—Sri B. Bal Reddy :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the Crop Insurance Scheme is applied to persons only who take loans for crops from the Co-operative and Commercial Banks;

(b) whether there is any proposal to relax these conditions and to extend this scheme to all the ryots; and

(c) the number of persons that are benefitted so far in our State by the "Crop Insurance Scheme"?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—(ఎ) అవునండి.

(బి) రాష్ట్రంలోని 2 లేదా 3 ఎన్నిక చేసిన జిల్లాలలో ప్లాయిలైట్ ప్రాతిపదికపై రుణాలు తీసుకొని రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయడానికి కేంద్ర ప్రభుత్వం వద్ద ఒక ప్రతిపాదన వుంది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకుతో చర్చించి పరిశీలించడం జరుగుతుంది.

(సి) సమగ్ర పంట భీమా పథకం క్రింద ఇప్పటివరకు ప్రయోజనం పొందిన వారి సంఖ్య ఈ క్రింది విధంగా వున్నది:

| వరుస సంఖ్య | పంట | ప్రయోజనం పొందిన వారి సంఖ్య |
|---|---|---|
| 1. | ఖరీఫ్, 1985 | 75,752 |
| 2. | రాబీ, 1985-86 | 10,326 |
| 3. | ఖరీఫ్, 1986 | 17,806 |
| | (పశ్చిమ గోదావరి జిల్లాలోని 17 మండలాల్లో వరిసమూలంగా పూర్తిగా వరి పంటకు నష్టం వాటిల్లింది) 1986 ఖరీఫ్ క్లెయిమ్స్ సెటిల్ అయ్యాయి. | —— |
| | | 1,03,984 |

శ్రీ డి. బాల్‌రెడ్డి (కారవాన్) :— సి.సి. ఇచ్చిన సమాధానంలో 1986లో 17,906 మంది ప్రయోజనం పొందారు అని చెప్పారు. ఈ బీమా పథకంక్రింద ప్రయోజనం పొందిన వారి సంఖ్య ఇచ్చారు గానీ వీరికి ఇచ్చిన డబ్బుకూడా చెప్పాలి. వాణిజ్య పంటలకు ఈ పథకం వర్తిస్తుందా లేదా కూడా స్పష్టంగా చెప్పాలి. ఇది వర్తించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఆంధ్ర ప్రాంతాన్నే తెలుగుదేశం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుందా? తెలంగాణాను మరచిపోయిందా? పశ్చిమ గోదావరి జిల్లాలో 17 మండలాలలో వరద మూలంగా పంట నష్టమయిందని చెప్పారు. 1986లో వచ్చిన వరదల్లో భద్రాచలం పూర్తిగా మునిగిపోయింది. వరంగల్ జిల్లా ఏటూరునాగారం మునిగిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వానికి తెలంగాణా గుర్తు వస్తుందా లేక ఆంధ్ర ప్రాంతానికే బీమా పథకం ప్రవేశ పెట్టిందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గౌరవనీయులైన శాసనసభ్యులు దు. దృష్టవశాత్తు ప్రాంతాలుఅని చెప్పినారు. అటువంటి ఉద్దేశ్యంకాని దురుద్దేశ్యం కాని రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. వాస్తవానికి ఈ పంటల బీమా పథకం క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ తీసుకొనే విధానంపైన ఆధారపడివుంటుంది. 1988 ఖరీఫ్‌కు చెంది యిప్పటివరకు సుమారు రూ. 11 కోట్లు యివ్వడం జరిగింది. ఇంకా రూ. 17 కోట్లు పేడీకి, ఖరీఫ్‌కు యివ్వడానికి క్లెయిమ్స్ సెటిల్ అయినాయి. అట్లాగే పేడీకి కాకుండా ఇతర పంటలకు క్లెయిమ్స్ చేసినారా అని వారన్నారు. అటువంటి క్లెయిమ్స్ 1986 ఖరీఫ్‌కు సంబంధించి ఒక రూ. 90 లక్షలు సెటిల్ అయినాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల ప్రాంతాలు కాకుండా ఖమ్మం, వరంగల్లు, మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వరదకు గురిఅయిన ప్రతి ఒక మండలంలో ఈ పంటల క్రాప్ లోన్ ఇన్సూరెన్సు ప్రకారంగా లబ్ధిదారులు వున్నారు. ఆ వివరాలు కావాలంటే వారికి చెబుతాను. కనుక యెక్కడయితే కరువు, వరదల నష్టం వచ్చిందో ఆ ప్రాంతంలో రైతులకు ఈ క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ యిప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.

శ్రీ పి. శ్రీరాములు (వర్ధన్నపేట):— ఈ పంటల బీమా పథకం రైతులకు అతి ముఖ్యమైన పథకం. అయితే దీనిలో గత సంవత్సరం శ్రీకాకుళం జిల్లా మరియు చిత్తూరు జిల్లా రైతులు అక్కడ డ్రాట్‌వల్ల వీరి పంటలు చెడిపోతే డబ్బుకొరకు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, ఇన్స్యూరెన్స్ కంపెనీకి చెప్పుకున్నారు. వీరు చాలా రోజులు తిరిగినారు. ఇంతవరకు వీరికి డబ్బులు ఇచ్చినారా? కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి సుల్తానాబాద్, వేములవాడ, దోమకుంట, వెలగటూరు మున్నగు ఈ గ్రామాలలో దోమకాటువల్ల, తుఫాను వల్ల అక్కడ కాటన్, పేడీ ఈ రెండు పంటలు చెడిపోయినాయి. ఈ గ్రామాలలోని ప్రాంతాలు ఈ బీమా పథకం తీసుకోలేదనేది ప్రభుత్వదృష్టికి వచ్చిందా? ఒకవేళ తీసుకోకపోతే వారికి వెసులుబాట్లు కలిగేటట్లు, ఈ బీమా పథకాన్ని కరీంనగర్ జిల్లాలో గ్రామాలకు వర్తించేట్లు చేస్తారా? లేదా యీ బీమా పథకం మండలవారీగా చేస్తున్నారు. మండలంలో 20 గ్రామాలు ఉంటాయి.

ఏదో 7 గ్రామాలలో డ్రౌట్ వచ్చి, వరద వచ్చి పంటలు సర్వనాశనం అవుతాయి. ఆ గ్రామాలకు వర్తించే పరిధిలో ఈ భీమా పథకం వర్తించేటట్లు లేదు. ఇది గ్రామవారీగా వర్తించేటట్లు ప్రభుత్వం చేస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—1988 ఖరీఫ్‌లో శ్రీకాకుళం జిల్లాలో 8 మండలాలు, తూర్పు గోదావరి జిల్లాలో 34 మండలాలు, పశ్చిమ గోదావరి జిల్లాలలో 36 మండలాలు, కృష్ణా జిల్లాలో 6 మండలాలు, ప్రకాశం జిల్లాలో 2 మండలాలు, నెల్లూరు జిల్లాలో 1 మండలం కర్నూలు జిల్లాలో 2 మండలాలు, రంగారెడ్డి జిల్లాలో 1 మండలం నిజామాబాద్‌జిల్లాలో 5 మండలాలు, మెదక్ జిల్లాలో 4మండలాలు, వరంగల్లు జిల్లాలో 5 మండలాలు, ఖమ్మంజిల్లాలో 6 మండలాలు మొత్తం 119 మండలాలకు ఈ ఖరీఫ్ లోన్ ఇన్సూరెన్స్ పథకం పొందడానికి అవకాశం వుంది. అయితే ఇందులో అక్కడి మండలవారీగా క్రాప్ కటింగ్ ఎక్స్‌పరమెంట్స్ జరుపుతారు. అక్కడ మామూలుగా హామీ దిగుబడి ఎంతయితే ఉంటుందో గత 5 సంవత్సరాల యేవరేజ్ క్రాప్ దానికన్నా ఎంత తక్కువ పర్సెంటేజ్ నష్టం జరిగిందనేది అంచనా వేస్తారు. ఆ నష్టం 10 పర్సెంటా, 20 పర్సెంటా, 30 పర్సెంటా, 90 పర్సెంటా, సెంట్ పర్సెంటా అనేది చూసుకొని క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. అందువల్ల అది అంతా సమానంగా ఇవ్వరు. అక్కడున్న నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ పర్సెంటేజ్ యివ్వడం జరుగుతుంది. కొన్ని చోట్ల ఎక్కువ, కొన్ని చోట్ల తక్కువ యివ్వవచ్చును. ఇప్పటివరకు రూ. 11 కోట్లు 1986 ఖరీఫ్ క్రింద ఇవ్వడం జరిగింది. ఇందులో ½ స్టేట్ గవర్నమెంటు, ½ సెంట్రల్ గవర్నమెంటు యిస్తుంది. ఇంకొక రూ. 17 కోట్ల 37 లక్షలు క్లెయిమ్స్ సెటిల్ అయినాయి. అట్లాగే యితర పంటలకు సంబంధించి రూ. 90 లక్షలు సెటిల్ అయింది. అసలు ఈ క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ దేశంలో అన్ని రాష్ట్రాలలో తాలూకా వారీగా చేయడం జరుగుతోంది. కాని మన రాష్ట్రంలో మండలాలు వున్నాయి. కాబట్టి తక్కువపరిధిలో మనకు చేయడానికి అవకాశం వుంది. ఈ నిర్ణయం సెంట్రల్ గవర్నమెంటు, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి అంగీకారంతో తీసుకున్నదే కాని మనము తీసుకున్న నిర్ణయం కాదు. కనుక ఒక్కొక్క గ్రామానికి క్రాప్ కటింగ్ తీసుకొని ఎక్స్‌పరిమెంటు చేసి ఆ గ్రామానికి దీనిని వర్తించే విధానం యిప్పటికి సాధ్యం కాదు.

శ్రీ వి. శ్రీరాములు :— నేను కరీంనగర్ జిల్లాలో కొన్ని మండలాల గురించి చెప్పినాను. వేములవాడ, సుల్తానాబాద్ మున్నగు వాటికి అక్కడ దోమకాటుతో పంటలకు యిబ్బంది కల్గుతోంది. అక్కడ యీ ఇన్సూరెన్స్ పథకం ఎప్పుడు ప్రవేశ పెడతారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గౌరవ సభ్యులు శ్రీ శ్రీరాములుగారు చెప్పినట్లు 1987 ఖరీఫ్ నష్టాలకు సంబంధించి కటాఫ్ డేట్ 31-1-1988లోగా కేంద్రప్రభుత్వానికి యిక్కడ ఉన్నటువంటి డైరెక్టర్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టేటిస్టిక్స్ వారికి పంపించాలి. ఇంకా టైము వుంది. దీనికిగాను రాష్ట్రంలో సర్వే జరుగుతోంది.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :—ఈ పంటల బీమా పథకంగురించి శ్రీరాములుగారు అడిగిన దానికి మంత్రిగారుచెప్పిన సమాధానం సరిగాలేదు. ఒక గ్రామం మునిగిపోతే మిగిలిన గ్రామాలకు కూడా రమ్మని ఆహ్వానించగా రు. తనకు వర్తించాలంటే మండలం అంతా మునగాలనే విధమైన పరిస్థితి వస్తుంది. ఆ విధంగా ఉభయ గోదావరి జిల్లాల్లో కనీసం 17 మండలాలకు మునక వచ్చి కూడా ఆ 17 మండలాలు నష్టపడినవి జాబితాలో లేకుండా పోయింది. ఉభయగోదావరి జిల్లాల్లో వరదకు నష్టపడిన ప్రాంతాలన్నిటిలోను ,క 11 మండలాలలో మాత్రం చెల్లింపులు జరిగినాయి. మిగతా మండలాల్లో ఇంతవరకు ఎందుకు చెల్లింపులు జరగలేదు? వీరికి చెల్లించడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఈ క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్మెంటు అనేది అర్థం కావడం లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో 34 మండలాలు, పశ్చిమ గోదావరి జిల్లాలో 36 మండలాలు దీనికి వర్తిస్తాయని చెబుతున్నాను. మన గౌరవ సభ్యులు శ్రీ వెంకటపతిగారు చెప్పినదానికి 17 మండలాల్లో యిప్పటివరకు రూ. 11 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా రూ. 17 కోట్లు క్లెయిమ్స్ సెటిల్ అయింది. వెంటనే డిస్‌బర్స్ చేయడానికి రడీగా వుంది. ఇప్పుడే జి. ఐ. సి. నుంచి క్లెయిమ్ సెటిల్ అయి వచ్చింది. ఎట్ ఎనీ మూమెంట్ మేము డిస్‌బర్స్ చేస్తాము.

శ్రీ పి. వెంకటపతి :—1986కు సెటిల్ కాకముందే 1987 తుఫాను వచ్చింది. మరల క్రొత్త స్కీమ్స్ వస్తున్నాయి. ఈ లేటు గురించి చెప్పక పోతే ఎట్లా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఇది రాష్ట్ర ప్రభుత్వం జాప్యం యే మాత్రం కాదు. కేంద్ర ప్రభుత్వం జి. ఐ. సి. వారు క్లెయిమ్స్ సెటిల్ చేయ వలసి వుంది. అందువల్ల యీ జాప్యం జరిగింది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :—ఈ క్రాప్ ఇన్సూరెన్స్ పథకం క్రింద అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం కీ, రాష్ట్ర ప్రభుత్వం కీ భరిస్తుందని అంటున్నారు. ఇది రాష్ట్రంలో కేవలం కొన్ని సెలెక్టడ్ మండలాల లోనే పెడుతున్నారు. నాకు తెలిసినంతవరకు ఎక్కడయితే ఇరిగేషన్ వుందో, ఎక్కడయితే క్రాప్ డెఫినిట్‌గా వస్తుందో అక్కడ మాత్రమే యిది అమలు జరుగుతోంది. రాష్ట్రం మొత్తం మీద మెట్ట ప్రాంతాలలో చాలాచోట్ల మండలాల్లో అమలు జరపబడడం లేదు. కనుక రాష్ట్రం మొత్తంమీద యిది అమలు జరపబడడానికి ఎంత టైము పడుతుంది? కనీసం దీనిని మొత్తం రాష్ట్రంలో మెట్ట ప్రాంతం కాని కెనాల్ ఇరిగేటెడ్ ప్రాంతాలకు కాని ఏర్పాటు చేస్తారా? గడచిన 5 సంవత్సరాలు నుంచి ప్రతి సంవత్సరం ఈ రాష్ట్రంలో కరువు వస్తూనే వుంది. అందువల్ల ఏవరేజ్ క్రాప్ యీల్డు అనే పద్ధతికాకుండా మామూలుగా సక్రమంగా పంట పండితే ఎంత క్రాప్ యీల్డు రావాలో అంత కంటె తక్కువ పంట వస్తే ఆ బేలెన్స్‌కు యీ ఇన్సూరెన్స్ వచ్చే ఏర్పాటు చేయగల్గుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—గౌరవ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డిగారు చెప్పినట్లు ఇది ఎస్టాబ్లిష్డ్ ఆయకట్టు మునిగిపోతేనో, వరదకు గురిఅవుతేనో కాదు. కరువుకు గురి అయిన మెట్ట మండలాల్లో యీ క్రాప్‌లోన్ ఇన్స్యూరెన్స్ తీసుకోవడానికి అర్హత వుంటుంది. ఇది వర్తిస్తుంది. అట్లా వరద వచ్చిన, కరువు వచ్చిన మండలాలు మొత్తం 112 ఉన్నాయి.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—అట్లా వచ్చిన 4 పేర్లు చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— శ్రీకాకుళం జిల్లాలో జాలమూరు, వీరఘట్టం, వంగర, సంతకవిటి, రాజం, బాల, విప్పర్ల మున్నగునవి వున్నాయి. అందువల్ల కరువు, వరద అనేది లేదు అన్ని ప్రాంతాలు స్వీక
9-30a.m. కరించడం జరుగుతుంది. అయిదు ఏండ్లు నుంచి నష్టం వస్తున్నది. ఆ ప్రకారంగా వివరాలు తయారు చేయాలి అని అంటున్నారు. ఏవరేజి ఎసెస్ చేస్తూ ఆ పర్సంటేజ్ మేరకు క్రాప్ లోను ఇన్స్యూ చేయుడం జరుగుతూంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— మొత్తం రాష్ట్రానికి ఆ స్కీము ఎప్పటికి వర్తింప చేస్తారు? ఎందుకంటే అయిదు సంవత్సరాల నుంచి పంటలు పండడము లేదు కనుక....

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఏ ప్రాంతము కరువు వచ్చినదో అక్కడ చేస్తున్నాము. వారు అడిగేది రాష్ట్ర వ్యాప్తంగా చేయుమంటున్నారు. అయిదు సంవత్సరాల పంటలు నష్టము వస్తాయి అని ఊహించి అంచనా వేయు మంటున్నారు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— మొత్తం రాష్ట్రానికి వర్తింప చేస్తున్నారా? అన్ని మండలాలకు ఇచ్చారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఆహా....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :—ఎక్కడుందండి. ఆకాశములోవుందేమో.

డా. యం. యస్. యస్. కోటేశ్వరరావు (మంగళగిరి) :—"పంటల భీమా పథకం" ఇది పంటల భీమా లోను పథకం. పంటల భీమా అన్నప్పుడు ఆ భీమా చట్టములో కొన్ని పంటలకే పరిమితం చేశారు. మిగతా వాటికి లోను తీసుకునే విధంగా ఎందుకు కవరు చేయుడము లేదు. అన్ని పంటలకు వచ్చే విధంగా ఈ చట్టము అచరణలో పెట్టడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—13 పంటలకు వర్తిస్తుంది. కమ్మర్షియల్ క్రాప్స్ వర్తింప చేయుడానికి వారికి లోను యివ్వడానికి ముందుగా పైలట్ స్కీము, రెండు జిల్లాలను తీసుకుని, చేయాలని ప్రోగ్రాము చేశాము.

డా. యం. యస్. యస్. కోటేశ్వరరావు :—పంటల భీమా పథకం అని కాకుండా పంటల భీమా లోను పథకం అని పేరు మార్చాలి.

(సమాధానం లేదు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అపార్థానికి దారి తీస్తున్నది. దీని పేరే పంటల భీమా పథకం రైతు తన భూమిమీద రుణము తీసుకుంటాడు. ఇది అందరికీ అన్ని పంటలకు వర్తింపచేసే పథకం కాదు, కొన్ని పంటలకు మాత్రమే వర్తింపచేసే పథకం యిది. ఇది అన్ని పంటలకు వర్తింప చేస్తున్నారనేది వాస్తవం కాదు. పంటల భీమా పథకం కాదు. పంటల భీమా రుణ పథకం కాబట్టి ఈ పథకం అందరికి రాష్ట్రములో వర్తింపచేసే విధానం చూస్తారా? ఒక గ్రామంలో ఎక్కడైనా రైతు ఇన్సూరెన్స్‌చేస్తే ఆ సర్వే నెంబరులో పంట చెడిపోతేనే యిస్తున్నారు. రాష్ట్రంలో వరదలకు, ప్రకృతి వైపరీత్యాలకు పంటలు పాడైపోతున్నవి. కాబట్టి మండలం అంతటకి వర్తించే విధానం చూడాలి. కాబట్టి అంతా కూర్చుని దీని గురించి చర్చించి దీనికి మెరుగైన విధానం చూడాలి. ఆ విధంగా పరిష్కారము చేయాలి. లేకపోతే ఇది నిజమైన బీమా పథకం కాదు.

మిస్టర్ స్పీకర్ :—ఇది సెంట్రల్ స్కీము కదా?

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి :—½ సెంట్రల్ గవర్నమెంటు ఇస్తుంది. ½ స్టేట్ గవర్నమెంటు యిస్తుంది.

. శ్రీ వసంత నాగేశ్వరరావు :—సభ్యులు పంటలు బీమా పథకం కాదు. పంటలకు తీసుకునే రుణ భీమాపథకం అంటున్నారు. నేను అంగీకరిస్తున్నాను. పంటల భీమా పథకం ప్రకారం రైతులు లోను తీసుకోవడానికి—అందరి రైతులకు అన్ని పంటలకు వర్తింపచేసే విధానం చూడండి అని సభ్యులు చెబుతున్నారు. ఈ విషయంలోనే పైలట్ స్కీము ఒకటి తయారు చేసి రైతులకు రుణాలు యివ్వడం విషయం గురించి పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వము ప్రతిపాదన వుంది. గ్రామస్థాయి వరకు అనేది కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి. రెండు జిల్లాలను ముందు తీసుకొని చేస్తాము రెండు జిల్లాలపేర్లు చెప్పండి అని అడగడం జరిగింది. ఈవిషయం ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర సహకార బ్యాంకుతో చర్చించి పరిశీలించడం జరుగుతుంది. ఈ విషయంలో ఒక సమావేశము ఏర్పాటు అన్ని పక్ష నాయకులతో చర్చించి కూర్చుని మీ అందరి సలహాలు తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తాము.

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి :—అన్ని పంటలకు వర్తింప చేయాలి.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—మొన్న గోదావరి వరదలు వచ్చినప్పుడు ఆ ఎఫెక్టు రెండు మాసాలవరకు కైకలూరుకు బాగా వుండని మంత్రి వర్యులకు తెలుసు. 1986 సంవత్సరములో కూడా యిట్లాగే వస్తే మాట యిచ్చినట్లు గుర్తు—అంటే అన్ని సిద్ధముగా వున్నాయి అని చెప్పినారు కాని ఈనాటివరకు అక్కడ రైతులకు ఒక రూపాయికూడా ముట్టలేదు. ఒకరూపాయి కూడా వారికి రాకపోవడానికి మంత్రిగారు కారణాలు చెప్పాలి. ఇప్పటికైనా మొన్న వచ్చిన సైక్లోన్ వలన వచ్చిన నష్టము గురించి స్టాటికల్ రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే వారు నిర్ణయము తీసుకోవడానికి సిద్ధముగా వున్నారు కాబట్టి వెంటనే రిపోర్టు పంపుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—1986 ఖరీఫ్ సీజనులో కృష్ణాజిల్లాల చాటరాయుపాలెం, ముదినేపల్లి, నూజివీడు, కలిదిండి, గుడివాడ, కైకలూరు మొదలైన మండలాలలో పంటల నష్టము జరిగినది. వారికి క్లెయిము సెటిల్ అయినది. కైకలూరు 76 పర్సెంటు డేమేజ్ అయినది. ముదినేపల్లి పర్సెంటువరకు వుంది. ఇమిడియేట్‌గా డిస్‌పోజ్ చేయడానికి కొద్ది రోజు క్రిందట జి. ఐ. సి.తో కూడా మాట్లాడటం జరిగింది. సత్వరమే చర్యలు తీస కుంటాము.

శ్రీ కె. బాపిరాజు :—ఇమిడియేట్ అని ఇంగ్లీషు పదము వాడకండి. ఎన్ని రోజులలో మీరు వారికి అందచేస్తారో ఖచ్చితంగా చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—సత్వరమే అతి త్వరలో చర్యలు తీస కుంటాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—ఇది పంటల భీమా పథకం కాదు. లోను పథకం యిది. పాత బకాయిలు వారు చెల్లించుకోవడంతప్ప క్రొత్తగా లోను ఇస్తున్నట్లుగా కన్పించడం లేదు. మహబూబునగర్ జిల్లాలో అలంపురం, గద్వాలలలో టుబాకో గోయుర్సుకు వి. ఎన్. టి. ద్వారా చెక్కులు ఇస్తే వారు బ్యాంకుకు కేష్ చేసుకోవడానికి పోతే పాత బాకీలు క్రింద జమ కట్టుకుని పేమెంటు చేయడం లేదు. కాబట్టి మీరే డైరెక్టుగా వారికి పేమెంట్ చేయండి. అట్లాగు మీరు డైరెక్టుగా పేమెంటు చేయకపోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ప్రతిపక్ష నాయకులతో ఒక సమావేశము ఏర్పాటు చేసి వారి సలహాలు తీసుకుంటాము. వారికి న్యాయం చేస్తాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—పేమెంటు విషయంలో చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఆలస్యము కాకుండా పేమెంటు జరుగు తుంది....

మిస్టర్ స్పీకరు :—మీరు అర్థము చేసుకున్నట్లు లేదు. వారు అడుగు తున్నది టుబాకో గ్రోయుర్సు చెక్కులు పేమెంటు గురించి....

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— వారికి అర్థమయినట్లుగా లేదు. వి.ఎన్.టి.ల ద్వారా రైతులకు అందేడబ్బులు చెక్కులద్వారా అందజేస్తున్నారు. ఆ చెక్కులను రైతు బ్యాంకుకు తీసుకొని వెళ్ళినప్పుడు దానిని పాత బాకీ క్రింద జమ కట్టుకుంటున్నారు. దానివల్ల రైతుకు అడిషనల్ లోను ఇవ్వడం లేదు. బ్యాంకులు రైతులను ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నాయి. ఈ విషయాన్ని గురించి మంత్రిగారు చెప్పరేమిటి? రైతులకు వచ్చే చెక్కులను లోను తీసు కున్న బ్యాంకులోనే వాటినివేయాలి. వేరేచోట వేయడానికి వీలు లేదు. రైతుల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. కనుక ఈ ఇబ్బందిని తొలగించడానికి రైతులకు డైరెక్టుగా క్యాష్ పే చేసేటట్లు చేయుడానికి మంత్రిగారు ఏమి చర్యలు తీసు కొంటారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—క్రాప్ లోను ఇన్సూరెన్స్ గురించి నేను సమాధానమిస్తున్నాను. వారు టుబాకో అప్పుల గురించి చెక్కుల విధానాన్ని గురించి అడుగుతున్నారు. అది వేరే ప్రశ్న. వారు చెప్పిన దాన్ని గురించి వివరాలు నాకు అందజేస్తే చర్యలు తీసుకొంటాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద తీసుకొన్న లోన్స్ గురించే నేను అడుగుతున్నాను. నేను స్వయంగా చెక్కులను డిస్ట్రిబ్యూట్ చేశాను. బ్యాంకులకు వెళ్ళి అడిగితే, ఇది ప్రభుత్వముయొక్క పాలసీ యని అంటున్నారు. నేరుగా క్యాష్ పే చేసేటట్లు చూస్తారా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :—ఎక్కడా సిన్సియర్‌గా ఇది అమలు కావడంలేదు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఇంటరెస్టు తీసుకొని, బ్యాంకుల బ్రాంచీలతో మీటింగ్ పెట్టి వత్తిడి చేస్తే తప్ప, ఎక్కడా శాటిస్‌ఫ్యాక్టరీగా పని జరుగదు.

మిస్టర్ స్పీకర్ :—ఆ కమిటీలలో ఎం. ఎల్. ఎ.లను కూడా పెట్టాలి. లేకపోతే రైతుల తరపున ఎవరు రిప్రజెంట్ చేస్తారండి?

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—ఈ ఇస్యూని సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎంతసేపూ వ్రాసి యిచ్చిన నోటు చదవడం జరుగుచున్నది. దీనిమీద చర్య తీసుకొనేటట్లు హామీ ఇప్పించండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—వ్రాసింది చదవడం లేదు. 1986 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్లెయిమ్స్ కేంద్రానికి పంపాము. 1987 ఖరీఫ్‌ది క్లెయిమ్ చేస్తున్నాము. దీనికి 31-1-88 దాకా టైం వుంది. గౌరవ సభ్యులు వారి వద్ద ఇంకా ఏమైనా సూచనలుంటే నాకు పంపవచ్చు. నాకు రాగానే చర్యలు తీసుకొంటాను.

## Waiver of Interest of Ceded Societies

5—

*7958-L-Q.—Sarvasri V. Rambhupal Chowdary, D. K. Samarasimha Reddy, J. C. Divakara Reddy, M. V. Mysoora Reddy, J. Venkaiah, P. Venkatapathi, M. Ramakrishna Rao and N. Raghava Reddy :—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that Chief Minister has announced to Waive the Interest on Ceded Societies on Dr. Ambedkhar's Birthday 14-4-1987; and

(b) the reasons for not implementing the same so far?

శ్రీ ఎస్. యతిరాజారావు (సహకారశాఖామంత్రి) :— (ఎ) అవునండి.

(బి) దత్తం చేసిన సంఘాలకు సహాయాన్ని విస్తరింపజేస్తూ 4-5-1987 తేదీగల ఆహార, వ్యవసాయ (సహకార-3)శాఖ వారి ఎం. ఎస్. నెం. 230 జి. ఒ. లో ఉత్తరువులు జారీ చేసింది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు) :— 4-5-87 తేదీగల జి. ఒ. ఇస్యూ చేశామని అంటున్నారు. మీరు జి. ఒ. యిచ్చినట్లు రైతులు

తెలుసుకొనే లోపలనే దాని గడువు అయిపోయింది. కనుక టైం ఎక్స్‌టెండ్ చేసి మిగతా వారికికూడా ఆ ఫెసిలిటీ అందిస్తారా? ఎంతవరకు తేదీ పొడిగిస్తారు?

శ్రీ ఎస్. యతిరాజారావు :— 30-6-87వ తేదీకి ఎవరయితే లోను కట్టారో అటువంటి వారికి దీన్ని వర్తింపజేయాలని నిర్ణయించేశాము. ఇప్పటికి 16 కోట్ల 72 లక్షల రూపాయలు వసూలు చేశాము. జి. ఒ. ఇచ్చిన తరువాత 9 కోట్ల రూపాయలు వడ్డీ బ్యాంకులకు యివ్వవలసిన అవసరం వుండింది. కనుక ఎక్స్‌టెండ్ చేసే ప్రశ్న లేదు.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— జి. ఒ. ఇష్యూ చేయుడం అసలు మెంబర్లకు తెలియదు.

శ్రీ ఎస్. యతిరాజారావు :— జిల్లా కలెక్టర్లకు, డిస్ట్రిక్టు కోపరేటివ్ ఆఫీసర్లకు జి. ఒ.ను పంపడం జరిగింది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— జి.ఒ. ఇష్యూ చేసిన వెరీ పర్పస్ డిఫీట్ అయింది. తిరిగి టైం ఎక్స్‌టెండ్ చేస్తేతప్ప, దాని ప్రయోజనం ఏమీ కనిపించలేదు.

శ్రీ ఎస్. యతిరాజారావు :— ప్రస్తుత ఆర్థిక పరిస్థితులవల్ల టైం ఎక్స్‌టెండ్ చేయడానికి వీలులేదు. 30-6-87 నాటికి ఎవరయితే కట్టారో వారికి వర్తింపజేశాము. చాలా మంది సస్పెన్స్ ఎకౌంట్స్ కూడా కట్టారు. జీ. ఓ. పత్రికలలో కూడా వచ్చింది. గజెట్‌లో పబ్లిష్ చేశాము. తెలియదని అంటే ఎట్లా? ఇప్పటికి కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు 69 కోట్లు. ఇపుడు దీనికి 9కోట్ల రూపాయలు వడ్డీ మొత్తం దాదాపు 80 కోట్ల రూపాయలు ఇస్తున్నాము. ఇంతకంటే ఎక్కువ ఇవ్వాలంటే కష్టమవుతుంది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి :— ఏ సొసైటీకూడా జి. ఓ. కాపీని రిసీవ్ చేసుకోలేదు. టైం అయిపోయింది అంటే ఎట్లా. ఎక్స్‌టెండ్ చేయించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నేను అడగడం జరిగింది.

## Zoological Park at Tirupathi

6—

*8305-Q.—Sarvasri M.S S. Koteswara Rao and P Chandrasekhar :—Will the Minister for Forests be pleased to state :

(a) whether there is any proposal to establish 'Zoological Park' at Tirupathi;

(b) if so, the estimated expenditure therefor and the extent of land proposed to acquire for the said park; and

(c) whether there is any proposal to establish such parks in other places of the state; if so, the details thereof?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (అటవీశాఖామంత్రి) :— (ఎ) అవునండీ.

(బి) అంచనావ్యయం దాదాపుగా 7.00 (ఏడు కోట్ల రూపాయలు మాత్రమే) 8,000 ఎకరాల భూమిని ప్రస్తుతానికి ఈ పార్కు కోసం కేటా యించేందుకు సంకల్పించడమైంది.

(సి) ప్రస్తుతం అట్టి పార్కులను ఇతర ప్రదేశాలలో ఏర్పాటుచేసే ప్రతి పాదన లేదు.

శ్రీ ఎం. ఎస్. ఎస్. కోటీశ్వరరావు :— ఇంతవరకు కేటాయించిన మొత్తం ఎంత? ఖర్చు చేసిన మొత్తం ఎంత? ఎప్పుడు పూర్తి చేస్తారు? తిరుపతిలోనే ఏర్పాటు చేయుడంలోగల ఉద్దేశమేమిటి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఈ సంవత్సరము 60 లక్షలు కేటా యించాము. ఇప్పటివరకు ఖర్చు చేయలేదు. తిరుపతి గొప్ప పుణ్యస్థలం. అచటికి పెక్కు యాత్రికులు వస్తూ వుండడంవల్ల, వారికి వినోదకరంగా వుండ టానికి, ప్రపంచ యాత్రికులకు కూడా మంచి వినోదకరంగా ప్రపంచంలో అతి పెద్దదిగా వుండేటట్లుగా, 8 వేల ఎకరాలలో 7 కోట్ల రూపాయల ఖర్చుతో జంతుప్రదర్శనశాల ఏర్పాటు చేయుటకు సంకల్పించడమైంది. 10-15 సంవత్స రాలలో పూర్తిగా డెవలప్‌మెంట్ కాగలదు.

## Women Police Stations

7—

*8039-Q.-Sri K. Adenna :—Will the Minister for Home be pleased to state :

(a) whether there is any proposal to establish "Women Police Stations" in the important towns; and

(b) if so, the details thereof?

శ్రీ కె. శివప్రసాదరావు (హోంశాఖామంత్రి) : — (ఎ, బి) అవునండీ. పరిశీలన నిమిత్తం 9వ ఆర్థిక సంఘానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఉద్దేశించడమయినది.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— ఏఏ పట్టణాలలో మొదటి దశలో అమలు చేస్తారో వివరాలు ఇమ్మని అడిగాను. మంత్రిగారు 9వ ఆర్థిక సంఘానికి ప్రతిపాదనలు నివేదించామని అన్నారు. ఆ ప్రతిపాదనలు ఏమో వివరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. శివప్రసాదరావు :— విజయవాడలో మొదట ప్రారంభించబడిన మహిళా పోలీసు స్టేషనుతోపాటు 9వ ఆర్థిక సంఘానికి ప్రతిపాదించిన వాటిల్లో జంట నగరాలలో రెండు, విశాఖపట్టణములో ఒకటి, వరంగల్‌లో ఒకటి, తిరుపతిలో ఒకటి వాటిలో ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టరు, ముగ్గురు ఎస్. ఐ.లు ముగ్గురు ఏ. ఎస్. ఐ.లు ఆరు హెచ్. సి.లు, వాటితోపాటు 40 పి. సి.లను మిగతా జిల్లా కేంద్రాలలో ప్రారంభించడానికి ప్రతిపాదనలు ఆర్థిక సంఘానికి సమర్పించడం జరుగుతుంది. వాటిల్లో ఒక ఎస్. ఐ., ఒక ఏ. ఎస్. ఐ. 7 హెచ్. సి. లతో పాటు 15 మహిళా పి. సి.లను ఏర్పాటు చేయడానికి ఆర్థిక సంఘము అనుమతి కోరడం జరుగుతుంది.

### Misuse of Funds in Co-operative Sugar Factory at Jampani

8—

*7965-I-Q.—Sarvasri A. Dharma Rao, B. Durga Rao and C. Atchuthakumar :—Will the Minister for Sugar and Wakfs be pleased to state :

(a) whether it is a fact that the In-charge Managing Director of the Co-operative Sugar Factory, Jampani has misused Rs. 30 lakhs released by the Government recently for the cane development; and

(b) if so, the action taken against him?

శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ (చక్కెర, వక్ఫ్స్ శాఖామంత్రి) :— (ఎ) కాదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :—మంత్రిగారు కాదండి, ఆ ప్రశ్నకు తావు లేదండి అని అంటున్నారు. ఈ ఫ్యాక్టరీకి 1986-87 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 30 లక్షల 30 వేల రూపాయలు డెవలప్‌మెంటు లోను క్రింద ఇస్తే ఆ లోను ఓబ్‌టెయిన్ స్పెసిఫిక్‌గా వెయ్యిమంది రైతుల పేర్లయితే 1000సర్వే నెంబర్లతో వెయ్యి ఫిల్టర్ పాయింట్సు వెయ్యి మోటార్ పంపుసెట్లు ఇన్‌స్టాల్ చేయడానికి అని చెప్పి, ప్రపోజల్స్ పెట్టి ఓబ్‌టెయిన్ చేశారు. ఆ డబ్బు అంతా ఖర్చు పెట్టలేదు అని నేను లోగడ అడిగితే పెట్టామని అన్నారు. దేనికి పెట్టారు. ఆ పర్పస్‌కి కాకుండా మరో పర్పస్‌కి ఎందుకు ఖర్చు పెట్టారు? 20 గ్రామాలలో పెట్టాలి అని ప్రపోజల్ పెట్టి తీసుకున్నారు. ఒక 20 ఫిల్టరు పాయింట్సు అయినా వేయలేదు. అది దుర్వినియోగం చేసినట్లు కాదా? అక్కడ మేనేజింగు డైరెక్టరు బాధ్యతలేని ఇన్‌ఛార్జిని పెట్టి ఒక సంవత్సరం నుంచి అక్కడే అట్టే పెట్టారు. ఆ ఎం. డి. సర్వదుంబాళంగా ఈ ఫ్యాక్టరీని తినేస్తున్నాడు. దీనికి మంత్రిగారు బాధ్యత అయిన సమాధానం చెప్పాలి.

శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ :—అధ్యక్షా! కేంద్రప్రభుత్వం నుంచి బృందం వచ్చి పరిశీలించడం జరిగింది. ఇంతవరకు రిపోర్టు ఇవ్వడం జరగలేదు. ఎం. డి. గారు ఏమైనా అవకతవకలు చేసినట్లు అభియోగం ఉంటే ప్రభుత్వపరంగా చర్య తీసుకుంటాము.

### Merit Promotion Scheme for Lecturers

9—

*7962-J-Q.-Sarvasri B. Venkateswara Rao, P. Venkatapathi, N. Raghava Reddy, A. Lakshminarayana and J. Venkaiah :— Will the Minister for Education, be pleased to state :

(a) whether it is a fact that the Government have issued orders to implement merit promotion scheme to the Lecturers, working in the Government and Private aided Degree colleges in the State;

(b) whether the above orders were implemented so far; and

(c) if not, whether immediate steps will be taken to implement the above orders?

శ్రీ పి. ఇంద్రారెడ్డి (విద్యాశాఖామంత్రి) :—(ఎ) అవునండి.

(బి) ఈ పథకం కాలపరిమితి 31-3-85 తేదీకి ముగిసినందున దీనిని అమలు చేయలేక పోవడం జరిగింది. అంతేకాకుండా, 7వ ప్రణాళికలో ఈ పథకాన్ని అమలు పరచడానికిగాను ఆర్థిక సహాయం చేయడానికి విశ్వ విద్యాలయ గ్రాంట్లు సంఘం ముందుకు రాలేదు.

(సి) ప్రభుత్వం మెరిటు ప్రమోషను పథకాన్ని మళ్ళీ సానుభూతితో పరిశీలించిన తరువాత ఈ పథకాన్ని అమలుచేసే ప్రతిపాదనను ఈ పథకాన్ని అమలు చేయవలసిందని ఆర్థిక శాఖకు పంపినప్పుడు వారుకూడా ఇది యు. జి. సి. తెలియజేసిన షరతుల పరిధిలోలేదని వారుకూడా తిరస్కరించడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :—మంత్రిగారు లేదన్నారు. కాల పరిమితి మించింది కాబట్టి రద్దు చేశాము అన్నారు. కాని 1985-86లో అప్పటి విద్యాశాఖ మంత్రిగారు ముద్దుకృష్ణమనాయుడుగారు దీనిలో 12 సంవత్సరాలు పి. హెచ్.డి. వున్న లెక్చరర్స్‌కి రీడర్స్‌గా 15 సంవత్సరాలు సర్వీసు ఉన్న వారికి అమలు చేస్తామని చెప్పారు. అందులో కొంత భాగము మీకు చదివి వినిపిస్తాను. అప్పటి విద్యాశాఖమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ వివరణలో ఇది ఉన్నది.

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం ఆరవ ప్రణాళికాకాలంలో ప్రతిభను బట్టి ప్రమోషన్ ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టింది. బోధన, పరిశోధన అందుకు సంబంధించిన విద్యా కార్యకలాపాల రంగంలో గణనీయముగా కృషి చేసి నందుకు గుర్తింపుగా ఉద్యోగంలో పురోభివృద్ధి నిమిత్తం కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు అనువైన అవకాశాలు కలగచేయడానికి దీనిని ఉద్దేశించడ మైనది. ఈ పథకానికి ప్రభుత్వం ఆమోదం తెల్పింది. దీనివల్ల షుమారు 1500 మంది కళాశాల అధ్యాపకులు ప్రయోజనం పొందుతారు అని ఉంది. దీనికి సంబంధించిన జి. ఓ. నెంబరుకూడా ఉంది. తరువాత తెలియజేస్తాను. కాబట్టి ఇది వాస్తవం కాదు. కళాశాల అధ్యాపకులతో చేసుకున్నటువంటి ఒప్పందాన్ని, ఆ తరువాత ఇటీవల కాలంలోనే ముఖ్యమంత్రిగారు ప్రకటించి నటువంటి దాన్ని జి.ఓ. ఇచ్చి అమలు పరచడానికి ఎందుకు వెనుకాడుతున్నదో అర్థము కావడంలేదు. నేను ఆ జి. ఓ.కూడా చెబుతాను. విద్యాశాఖమంత్రిగారు సంతకము పెట్టినటువంటిది ఎందుకు అమలు జరపరు? ఇది 1985-86 బడ్జెట్ వివరణలో పేజి 22లో 4వ పాయింటు. దానిని పరిశీలించినా అర్థం అవుతుంది. దీనిమీద సరియైన సమాధానం చెప్పాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— 1986వ సంవత్సరంలో 227 జి. ఓ. ఈ మెరిట్ ప్రమోషన్ స్కీముకి సంబంధించినటువంటిది రాష్ట్ర ప్రభుత్వం సూచన ప్రాయంగా అధ్యాపకులకు సంబంధించినటువంటిది అమలుపరుస్తామని జి. ఓ. విడుదల చేసింది వాస్తవమే. కాకపోతే యు.జి.సి. వారు విధించిన ఆంక్షలు సడలింపు చేసి ఈ మెరిట్ ప్రమోషన్ పథకాన్ని కళాశాల అధ్యాపకులకు

అమలుపరచాలని కళాశాలలకు సంబంధించినటువంటి అధ్యాపకుల సంఘంవారు ప్రభుత్వ సమక్షంలో 227 జి. ఓ. ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం సూచన ప్రాయంగా ఒప్పుకోవడం జరిగింది. ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితిలో యూనివర్శిటీ గ్రాంట్లు కమిషన్‌వారు ఇచ్చినతెలియజేసిన అంక్షలు పరిధిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలుపరచాలని వారు ఖచ్చితంగా వారు రాష్ట్రప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరం అను కుంటే గౌరవ సభ్యులు చెప్పినట్లు 227 జి.ఓ. ప్రకారం ఉన్నటువంటి గతంలో జరిగినటువంటి అంగీకారం ప్రకారం కళాశాలలకు సంబంధించిన అధ్యాపకుల సంఘాలతో చర్చించి, పైనాన్సు డిపార్టుమెంటుతో చర్చించి యు. జి. సి. వారికి మేము నాలుగుసార్లు ఉత్తరాలు వ్రాశాము. వారి దగ్గరనుంచి కూడా సమాచారము తెప్పించి కళాశాలల అధ్యాపకులకు అనుకూలంగా ఈ కార్య క్రమాన్ని రూపొందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

## Membership to Telangana Central Fisheries Co-operative Society

10—

*7962-W-Q.—Sarvasri M. Omkar, V. Sreeramulu, Nayini Narasimha Reddy, A. Narendra, B. Bal Reddy, V. Jayapal and C. Vithal Reddy :— Will the Minister for Animal Husbandary and Fisheries be pleased to state :

(a) whether it is a fact that the Government have recently registered a society called Andhra Pradesh Fisheries Co-operative Society;

(b) whether it is a fact that membership has not been given to the Telangana Central Fisheries Co-operative Society and to "The Andhra Central Fisheries Co-operative Society" in the said Society, is it not against the rules; and

(c) whether the scheme to supply fish to the market from water will be extended to Telangana, Rayalaseema and Andhra areas?

శ్రీ ఆర్. సత్యనారాయణ (పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి) :—

(ఎ) అవునండి.

(బి) కాదండి.

(సి) అవునండి.

శ్రీ ఎం. ఓంకార్ :—మంత్రిగారు (బి)కి కాదన్నారు. ఆ సంఘంలో తెలంగాణా కేంద్ర మత్స్య సహకార సంఘానికి, ఆంధ్ర కేంద్ర మత్స్య సహకార సంఘానికి సభ్యత్వం ఇచ్చారా, లేదా? ఇవ్వకపోతే వారినికూడా తీసుకోమని చెబుతారా? తరువాత సి.కి సమాధానం ఇస్తూ అవునండి అన్నారు. ఇంతవరకు మీరు ఈ తెలంగాణా, ఆంధ్రప్రాంతాలలో ఏ విధమైన ప్రదేశాలను ఎంపిక చేశారు? దయచేసి శలవిస్తారా? అవి ఎప్పుడు అమలు జరుపుతారు?

శ్రీ ఆర్. సత్యనారాయణ:—ఈ తెలంగాణ ఆంధ్ర సహకార సంఘాలకు సభ్యత్వం ఇవ్వడానికి అభ్యంతరంలేదు. దరఖాస్తు చేసుకున్నవారికి తేడా పిలిచికూడా ఇస్తారు. మార్కెట్ యార్డులకు డైరెక్టుగా చేపలను సరఫరా చేయుటకు పైలెట్‌గా ఒకచోట పెట్టడం జరిగింది. ఇతరచోట్ల కూడా త్వరలో పెట్టడానికి కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎప్పటిపరకు అమలు చేస్తారు?

శ్రీ ఆర్. సత్యనారాయణ :— ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కటే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఫండ్సు రావలసి వుంది. ఫండ్సు వచ్చిన తరువాత తప్పకుండా పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— Questions and Answers are over.

## BUSSINESS OF THE HOUSE

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అధ్యక్షా! నేను మల్లెల బాబ్జి డెత్ విషయంలో ఒక ఎడ్జర్నమెంటు మోషన్ ఇస్తే ఐదు నిమిషాలలో తమరు రిజెక్టు చేసినట్లు నాకు పంపించారు. కనీసం చదివి అయినా వినిపించలేదు. రాకరాక వచ్చి ప్రతిపక్షంలో కూర్చుని అంత పెద్ద ఎడ్జర్నమెంటు మోషన్ ఇస్తే త్రోసిపుచ్చారు. కాదనడంలేదు. కనీసం చదవనైనా లేదు. అట్లాగే మాకు మాజీ మంత్రులకు రెండవ రోలో ఇవ్వాలి సీట్లు. అపొజిషన్‌లో అయితే లీడర్ ఆఫ్ ది అపొజిషన్ తరువాత వరసలో ఇవ్వాలి. అట్లా ఇవ్వకుండా మమ్మల్ని వెనకాల పడేశారు. ఒక కన్‌వెన్షన్ వుంది. తమకుకూడా కనికరం లేకపోతే ఎట్లాగ. నన్ను, రాజగోపాలరెడ్డిగారిని వెనకాల పడేశారు. నేను చేయెత్తినా మీకు కనపడదు. మాకు రెండవ రోలో ఇవ్వాలి. మల్లెల బాబ్జి విషయంది కూడా తమరు రికన్సిడర్ చేయకపోతే ఆరు కోట్ల ప్రజానీకం దానికోసం ఎదురుచూస్తున్నారు. దీనిని గురించి ఎజిటేట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :—ఎప్పుడైతే మీకు ఎరేంజిమెంట్సుగాని ఏమైనాగాని బాగా లేదని అనుమానం వచ్చిందో అప్పుడు చాంబరులోకి వచ్చి కలవండి. అంతేగాని సడన్‌గా లేచి చెబితే ఎట్లా. మొన్న లెటర్ వచ్చింది. మొత్తం సీట్లు అన్ని మార్చాలి. తప్పకుండా ఎవరికి ఎంత గుర్తింపు ఇవ్వాలో అంతా ఇవ్వడం జరుగుతుంది. ఎవరికీ అమర్యాద జరగదు. ప్రత్యేకంగా పాత మంత్రులకు.

## CONDOLENCE MOTIONS

re . (1) Demise of Sri Allam Sailu, Former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ అల్లం 10-00 a.m.
సాయులుగారి మరణంపట్ల యీ శాసనసభ ప్రగాఢసంతాపాన్ని వెలిబుచ్చుతూ

శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ అల్లం సాయులు 1983 సంవత్సరంలో గజ్వేల్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యుడుగా ఎన్నికయ్యారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

(2) Demise of Smt. D. Indira, Former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్:–ఆంధ్రప్రదేశ్ మాజీశాసనసభ్యురాలు శ్రీమతి దొడ్డపనేని ఇందిర గారి మరణం పట్ల ఈ శాసనసభ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తు శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీమతి దొడ్డపనేని ఇందిర మాజీ శాసనసభ్యురాలు. ఈమె ప్రజల గౌరవాభిమానాలను చూరగొన్న ప్రజా నాయుకురాలు. శ్రీమతి ఇందిర నీతి నిజాయితీలతో, నిస్వార్థ సేవచేసిన ఉత్తమురాలు. కనుకనే ఈమె తెనాలి నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలుగా పలుసార్లు ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లాపరిషత్తు అధ్యక్షురాలుగా ఎన్నిక అయిన కొద్ది కాలంలోనే మరణించారు. ఈమె ఆత్మశాంతికి ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

(3) Demise of Sri Jagarlamudi Chandramouli, Former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యుల శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారి మరణం పట్ల యీ శాసనసభ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ జాగర్లమూడి చంద్రమౌళిగారు మాజీ శాసనసభ సభ్యులు. ఈయన రాజ్యసభ సభ్యులుగా కూడా పనిచేశారు. చంద్రమౌళిగారు విద్యారంగానికి ఎంతో సేవ చేశారు. అనేక కళాశాలల స్థాపనకు ఆయన ఎంతో సహాయం చేశారు. వ్యవస్థాపకులు. జీవితాంతం ప్రజా నాయకులుగా కృషి చేశారు. ఉద్యమాలు నడిపారు. వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

(4) Demise of Sri G.Ranga Reddy, Former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :—ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. రంగారెడ్డి గారి మరణం పట్ల ఈ శాసనసభ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన

వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ జి. రంగారెడ్డి మాజీ శాసన సభా సభ్యులు. ఈయన కడప నియోజకవర్గం నుండి 1978 ఎన్నికల్లో ఎన్నికయ్యారు. పురపాలక అధ్యక్షులుగా పనిచేశారు. దళిత వర్గ ప్రజోన్నతికికృషి చేశారు. అనేక సంస్థలతో వీరికి సంబంధం ఉంది. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలుపాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

(5) Demise of Sri V. Narayana Murthy, Former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి గారి మరణం పట్ల ఈ శాసనసభ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి మాజీ శాసన సభ సభ్యులు, ఆయున శాసన పరిషత్తు సభ్యులుగా కూడా పనిచేశారు. సామర్లకోట పురపాలక సంఘాధ్యక్షులుగా ఉన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.)

(6) Demise of Sri P. Rajarathnam Former Member of Andhra Pradesh Legislative Assembly.

మిస్టర్ స్పీకర్ :— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ పి.రాజరత్నం గారి మరణం పట్ల ఈ శాసనసభ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు. శ్రీ పి. రాజరత్నం గారు రామన్నపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఈయన నల్లగొండ పురపాలకసంఘ అధ్యక్షులుగా పని చేశారు. వీరికి సాహిత్యం, నాటకరంగాలలో కూడా ప్రమేయం ఉంది. వీరి ఆత్మకు శాంతి సమకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

(రెండు నిముషాలు సభ మౌనం పాటించింది.)

## ANNOUNCEMENT

re : Panel of Chairmen.

Mr. Speaker :— I am to announce to the House that I have nominated the following Members to the panel of Chairmen for the 9th Session :

1. Sri M. Rajaiah
2. Sri P. Chandrasekhar
3. Smt A. Bhanumathi
4. Smt. Y. Seetha Devi
5. Sri Ajmera Govind Naik
6. Sri Mohammed Jani

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా ! శాసనసభా ప్రాంగణంలో మొత్తం అంతా పోలీసు బందోబస్తు ఉంది. మెంబర్సు తప్ప ఎవరూ అసెంబ్లీ లాన్స్ లోనికి రాకూడదు. అయినా యీ లాన్స్‌లో కూడా పోలీసులు తిరుగుతున్నారు. దానికి గల కారణాలు ఏమిటో చెబుతారా ?

మిస్టర్ స్పీకర్ :— నేను తెలుసుకుంటాను. నేను కొంతమందికి పోలీసు వారు రావడానికి అనుమతి యివ్వడం జరుగుతుంది. అంతకుమించి పోలీసు వారు వచ్చారేమో తెలుసుకుంటాను. ఇక్కడ అసెంబ్లీలో అందరికీ కూడా ప్రొటెక్షన్ యివ్వవలసిన అవసరం ఉంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఈ శాసనసభ అత్యవసరంగా సమావేశపరుస్తున్నట్లు ముఖ్యమంత్రిగారు చెబుతూ పంచాయతీలలో ఎన్నికలు జరపడానికిగాను యీ ఎన్నికల చట్టాన్ని సవరణకు సంబంధించి ఇక్కడ బిల్లు తీసుకువస్తున్నామన్నారు. ఈ రెండు బిల్స్ గురించి చర్చించడానికి 24 గంటలు, 36 గంటల నోటీసుతో అసెంబ్లీని పిలవవలసిన అవసరం లేదు. అంత అత్యవసరం పరిస్థితి కాదు ఇది. ముఖ్యమంత్రిగారికి అసెంబ్లీని పిలవాలన్న తలంపు మొన్ననే వచ్చివుంటే ఇంకో నాలుగు రోజుల తరువాత కూర్చుని వుండవచ్చు. రాష్ట్రంలో, దేశంలో ఒక విధంగా అత్యవసర పరిస్థితి వుందని స్ఫురించేవిధంగా ఇంత అర్జెంట్‌గా పిలవడం అనవసరంగా జరిగింది. ఇక ముందైనా ఈ పద్ధతిని మానుకోవాలని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :— అధ్యక్షా ! రాష్ట్రంలో కేంద్ర మంత్రుల ప్రకటనలకు సంబంధించి ఒక నోటీసు ఇచ్చాము. అది ఏమైందో తెలియదు. We have given a Motion regarding interference of the Centr l Minister.

Mr. Speaker :—I am not going to reply any thing on that, now You can meet me and ask me about it in my Chambers.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— బూటాసింగ్‌గారి వ్యాఖ్యలపై మేము ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్ :— ఎడ్జర్న్‌మెంట్ మోషన్ డిజలౌ చేశాము. ఇందులో కేంద్ర మంత్రి ఇన్‌వాల్వ్ అయివున్నారు కాబట్టి ఆలోచించవలసిన విషయం. రెగ్యులర్ మోషన్ ఇవ్వండి, ఆలోచిస్తాము.

[అంతరాయము]

శ్రీ సి. జనార్థన్‌రెడ్డి (ఖైరతాబాదు) :— మంచినీటి సమస్య గురించి మంత్రి గారు చెపుతానన్నారు.

మిస్టర్ స్పీకర్ :— అది అస్యూరెన్స్ కమిటీకి రెఫర్ అవుతుంది. ఏదైనా అస్యూరెన్స్‌కు భిన్నంగా జరిగితే అస్యూరెన్స్ కమిటీవారు చర్చ తీసుకొంటారు. అంతకంటె చేయగలిగిందేమిటి ? ఇప్పుడు డ్రౌట్ గురించి డిస్కస్ చేద్దాము.

## MATTER UNDER RULE 304

re : Central Assistance to meet Drought and Cyclone.

Mr. Speaker :—Mr. K. Yerram Naidu to initiate the discussion.

శ్రీ. కె. ఎర్రం నాయుడు :— అధ్యక్షా ! ప్రకృతి వై పరీత్యాలవల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ రోజు తీవ్రమైన కరువు పరిస్థితులలో బాధపడుతున్న సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఆ కరువు పరిస్థితులేకాకుండా ఒక్క మాసంలోనే వరుసగా వచ్చిన మూడు తుఫానుల మూలంగా కోస్తా ఆంధ్రలో రైతాంగానికి తీవ్రమైన నష్టం వాటిల్లడమే కాకుండా ప్రభుత్వ ఆస్థులకు కూడా నష్టం వాటిల్లిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్లవాత్మకంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాష్ట్రంలోని 18 జిల్లాలలోని 880 మండలాలలో 671 మండలాలను రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రాంతాలుగా ప్రకటించినప్పటికీ కరువు పనుల అమలుకు సరైన నిధులు లేకపోవడం మూలంగా రైతాంగంగానీ, కార్మికులుగానీ చాలా బాధపడుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇప్పటి వంకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 70 కోట్ల రూపాయలు విడుదలచేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఆ నిధులు సరిపోనందువలన ఇంకా ఎక్కువగా కార్యక్రమాలు నిర్వహించలేకపోతున్నామని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. తుఫానుల మూలంగా వచ్చిన కరువుపనులకోసం సుమారు 500 కోట్లపై చిలుకు డబ్బు ఇవ్వమని కేంద్రప్రభుత్వాన్ని అడిగితే కేంద్ర ప్రభుత్వం 58 కోట్ల రూపాయలే విడుదల చేయడం జరిగింది. ఆరుకోట్ల ఆంధ్రప్రజానీకం ఎన్నికలలో పాలుపంచుకొని కేంద్రప్రభుత్వానికి కూడా ఓట్లు వేశారు కాబట్టి రాష్ట్రంలో కార్యక్రమాలను నిర్వహించవలసిన బాధ్యత, ధర్మం కేంద్ర ప్రభుత్వంపై కూడా ఉందని మనవిచేస్తున్నాను. రాష్ట్రం కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు విడుదల చేయమని అడిగితే ఇదివరకు తాము విడుదలచేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదు కాబట్టి నిధులను ఇవ్వలేకపోతున్నామని కొందరు కేంద్ర మంత్రులు పత్రికలలో ప్రకటనలు చేయడం చూస్తున్నాం. కేంద్రప్రభుత్వం ఇచ్చిన డబ్బును ఖర్చుచేయడం జరిగిందని రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినప్పటికీ కేంద్ర మంత్రులు వచ్చి ఇలాంటి విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు. దీనిపై వివరణ ఇవ్వాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈనాడు శ్రీకాకుళం జిల్లాలోని 37 మండలాలను ప్రభుత్వం కరువు ప్రాంతాలుగా ప్రకటించింది. ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన మంత్రిగారు కూడా పర్యటించడం జరిగింది. ప్రధానమంత్రిగారు పర్యటించి వెళ్లాక ఇప్పటి వరకూ ఏమైనా నిధులు మంజూరు చేశారా ? ప్రధానమంత్రి స్వయంగా వచ్చి శ్రీకాకుళం జిల్లాలోని కరువు పరిస్థితులను అవగతం చేసుకొన్నప్పటికీ ఈనాటికీ ఒక్క పైసా ఇవ్వలేదు. కరువు వల్ల ఈనాడు రాష్ట్రంలోని రైతాంగం, కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. వారిని ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైనేకాదు, కేంద్ర ప్రభుత్వంపైన

కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టి యుద్ధప్రాతిపదికపై కరువు పనులను చేపట్టి ప్రజలు వలసపోకుండా చూడాలని ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి గారికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— రాష్ట్రంలో వరుసగా మూడుసార్లు తుఫాను వచ్చింది. కరువు వచ్చింది. ఇది చాలా తీవ్రమైన సమస్యకాబట్టి రెండు గంటల చర్చ జరిపితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— ఈ రోజు లంచ్ తరువాత 4-00 గంటలకు కూర్చుందాము.

శ్రీ కె. విద్యాధరరావు :— సోమవారంనాడుగానీ, మంగళవారంగానీ పెట్టండి.

మిస్టర్ స్పీకర్ :— సోమవారంనాడు రెండుగంటల చర్చపెట్టుకొందాం.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా ! డ్రౌట్ అండ్ సైక్లోన్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్ అన్నవి రాష్ట్రానికి సంబంధించిన చాలాముఖ్యమైన సమస్యలు. ఆ విషయంలో ఎవరికీ వేరే అభిప్రాయం లేదు. ఈ విషయంలో మా పార్టీ తరఫున కూడా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ డ్రౌట్ మరియు సైక్లోన్‌తోపాటు వాస్తవంగా ఇంకో సైక్లోన్ కూడా రాష్ట్రంలో ఉంది. దానియొక్క ఎఫెక్ట్స్ గురించి కూడా చర్చించడానికి మేము ఎడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసు ఇవ్వడం జరిగింది.

(అంతరాయము)

(Several Treasury Members rose shouting 'no' 'no')

Sri D. K. Samarsimma Reddy :— I do not want to be disturbed when I am on my legs. Is there any thing Unparliamentary or is there any thing which is going to hurt anybody? ఎందుకు వారు గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకొంటున్నారు ? నేను చెప్పినదానిలో ఈజ్ దేర్ ఎనీ థింగ్ అన్ పార్లమెంటరీ ? Is there any thing which is going to hurt anybody ? రాష్ట్రంలో సి.సి.ఎస్. అనే ఒక స్కీము స్టార్ట్ అయింది.

మిస్టర్ స్పీకర్ :— ఇంత ఇంపార్టెంట్ సబ్జక్ట్ డిస్కస్ చేస్తున్నాము. దానిని డైల్యూట్ చేయకుండా, ఎడ్జక్టివ్స్ పెట్టకుండా సక్రమంగా సభను నడుపుకొంటే బాగుంటుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మేము ఇదివరకే నోటీసు ఇచ్చాము, అందువల్ల మిగతా బిజినెస్‌ను ఎడ్జర్న్ చేసి దీనిగురించి డిస్కస్ చేయమని చెపుతున్నాం. వారికి అంత బాధ ఎందుకు ?

(అంతరాయము)

శ్రీ కె. విద్యాధరరావు :— ఎవరికి బాధ ?

మిస్టర్ స్పీకర్ :— దీనిని సోమవారం సాయంత్రం 4-00 గంటలకు పోస్ట్ చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— ప్రపంచం ఏమి మునిగిపోతున్నది ? సెషన్ ప్రారంభంలోనే ఉదయం, మధ్యాహ్నం అంటే ఎట్లా ? ఉదయమే పెట్టండి. అంతగా ప్రోగ్రాం ఎడ్జస్ట్ కాకపోతే ఈవినింగ్ కూర్చుందాము.

మిస్టర్ స్పీకర్ :— ప్రివిషనల్‌గా వస్తున్నది. ఇది ఇంపార్టెంట్ విషయం కాబట్టి సోమవారం సాయంత్రం 4-00 గంటలకు ప్రత్యేకంగా కూర్చొని డిస్కస్ చేద్దాము.

## BUSINESS OF THE HOUSE

శ్రీ కె. వి. నారాయణరావు (సిరిపూర్) :— అధ్యక్షా ! ఈనాడు అనేక పత్రికలలో ముఖ్యమంత్రిగారిపై ఆరోపణలు వచ్చాయి కనుక వాటిగురించి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని మేము కోరుతున్నాం.

(అంతరాయము)

**Mr. Speaker :— You come with any Motion.**

**(Interruptions)**

**Sri Ch. Rajeswara Rao :— Point of Order, Sir.**

**Mr. Speaker :— I am not allowing.........**

**(Interruptions)**

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా! అసెంబ్లి యొక్క విలువైన సమయాన్ని అనవసరమైన విషయాల మీద చర్చించుకుంటున్నారు. ప్రజలకు ఏది అయితే అవసరమో....

మిస్టర్ స్పీకర్ :— అయాంనాట్ ఎలౌవింగ్, అయామ్ హియర్ టు డిసైడ్ థింగ్స్.

(ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారు మాట్లాడుటకు నిలుచున్నారు.)

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు లేచి ఉన్నారు. అయాం ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డరు.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు లేచి నిల్చొని ఉంటే చెప్పమని చెప్పాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— సబ్జెక్టు ఏమిటో మాకు తెలియాలి.

శ్రీ ఎన్. టి. రామారావు(ముఖ్యమంత్రి) :— అధ్యక్షా! గౌరవనీయమైన యీ సభకు, గౌరవనీయులైన తమకు, సమస్త ప్రజానీకానికి తెలుసు;

తెలుగుదేశం ప్రభుత్వం ఆది నుంచి కూడా స్వచ్ఛమైన పరిపాలనా విధానాన్ని ప్రజలకు అందజేస్తున్న....

(కాంగ్రెసు ఇదితర ప్రతిపక్ష సభ్యులందరూ ఒక్కసారిగా
"షేమ్" అని అన్నారు.)

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డరు....

మిస్టర్ స్పీకర్ :—మాట్లాడాలని అడిగితే, ముఖ్యమంత్రిగారికి పర్మిషన్ ఇచ్చాను. మీరు సబ్జెక్టు తెలియాలి అన్నారుకదా, మీ సబ్జెక్టు తెలుసుకోవడానికి...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— వారు సబ్జెక్టు ప్రారంభించారు...

Mr Speaker :—I Will not allow any discussion on that. Unless and until I give permission, nobody can make a statement. స్టేట్‌మెంటు కూడా ఇవ్వడం జరగదు.

(Interruptions)

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా! ఈ విధానంమీద, ఈ మధ్య వచ్చిన ఆరోపణలు, అనుమానాలుఎన్నో....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— అయాం నాట్ ఎలౌవింగ్ ఎనీ స్టేట్‌మెంట్....

శ్రీ ఎ. నరేంద్ర :— మొదటి మాటతోనే అర్థమయింది.

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు తమకు తోచిన, సముచితమైన పద్ధతిలో మాట్లాడతారు. మాకు అభ్యంతరం లేదు. కాని ఈ శాసనసభలో వారు పార్టీ తరపునగాని, సభా నాయకులుగా గాని, లేక ఈ సందర్భంగా ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే అప్పటి కప్పుడు తమకు ఉత్తరం వ్రాసి గాని, నోటీసు ఇచ్చిగాని, అనుమతి తీసుకుని మాట్లాడితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఇప్పుడే తమరు చెప్పారు....

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— తమరి అనుమతిలో మాట్లాడితే విన్నాము. ఏ నిబంధన క్రింద, ఏ సందర్భంగా వారు తమ స్టేటుమెంటు ఇవ్వదలుచుకున్నారు? అనుమతి కోరితే వింటాము. మాకు అభ్యంతరము లేదు. గాని, స్పీకరుగారు లేదు అన్నప్పుడు అప్పటికి కూడా తమంతటాము వేరే సబ్జెక్టుపై పోతున్నారు. తమరి అనుమతి కొరకు వేచి ఉండడం లేదు. అనుమతి లేకుండా వేరే సబ్జెక్టు మాట్లాడుతున్నారు.

శ్రీ కె. వి. నారాయణరావు :— శ్రీ సమరసింహారెడ్డిగారు చెప్పారు కదా...

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— నా పాయింట్ ఆఫ్ ఆర్డరు పై నిర్ణయం చేసి, తరువాత ..

(ఇంటరప్షన్)

Sri P. Ramachandra Reddy :— Let us adopt the procedure Let us also hear if there is any thing. What is the subject on which the Hon Cheif Minister wants to make a statement ? Let that be made clear and we are here to hear him

Mr. Speaker :—I am not allowing any statement Let him tell what he wants to tell. రాజేశ్వరరావుగారు మాట్లాడారు. గౌరవ సభ్యులు మాట్లాడారు. నేను చెప్పేది ఏమిటంటే, అయాంనాట్ ఎలౌవింగ్ ఎనీ స్టేట్ మెంటు; లెట్ హిమ్ ఎక్స్ప్రెస్ ఇన్ వన్ మినిట్. అయాం పర్మిటింగ్ వాట్ హి వాంట్స్ టు సే.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— తమకు చెప్పవలసిన అవసరం మాకు లేదు.

మిస్టర్ స్పీకర్:— విద్యాధరరావుగారు, వసంత నాగేశ్వరరావుగారు మాట్లాడారు. ఐ హావ్ సాటిస్ఫైడ్ ఆల్ ది మెంబర్స్. ఏదో ఒక నిబంధనకు వ్యతిరేకంగా పని చేయుడంలేదు. ప్రొసీజరు ప్రకారం చేస్తాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— సభానాయకులుగారిని నిబంధన ప్రకారం తమరి అనుమతి తీసుకుని స్టేట్ మెంటు ఇవ్వమనండి? ....

మిస్టర్ స్పీకర్:— స్టేటుమెంటు ఇవ్వడం లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అనుమతి లేకుండా, నిబంధన లేకుండా వేరే, వేరే సబ్జెక్టులోకి పోయారు. అందుకే లేచి మాట్లాడుతున్నాము. ఎజెండాలో లేనిది, తమరి అనుమతి లేనిది, వేరే సబ్జెక్టు రావటానికి వీలులేదు. ముఖ్యమంత్రిగారు ఏదైనా చెప్పవచ్చు. ఇందులో తప్పులేదు. రూల్సు రిలాక్సుచేసి కూడా అనుమతి ఇవ్వండి, మాట్లాడవచ్చు.

(తెలుగుదేశం శాసనసభ్యులవైపు నుండి ఇంటరప్షన్స్)

Mr. Speaker :— First, the House must come to order. 10 30 a.m.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, తమరు సమాధానం చెబుతారని వేచి వున్నాను.

(శ్రీ కె. వివేకానంద లేచి నిలబడి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:— వారు మాట్లాడిన తక్షణము ఏదయినా వుంటే ఒకరి తర్వాత ఒకరు మాట్లాడండి. ప్రొసీజర్కు, రూల్స్కు విరుద్ధంగా ఏమీ జరుగదు. వివేకానందగారూ, ముందు రూల్స్, డైరెక్షన్స్ ఏమిటో వినండి. అంతేకానీ, మీరే లేచి రాజేశ్వరరావు గారికి సమాధానం యిస్తే, యిక నేను ఏమి ఆన్సర్ చెప్పాలి? ముఖ్యమంత్రి గారి స్టేట్ మెంట్ వుండదు. ఇది క్రొత్త సబ్జెక్టు యింట్రొడక్షన్ కూడా కాదు. స్పెసిఫిక్ మోషన్. When he wants to

say something on the subject, you hear and then you may raise any objection. వారు ఏదయినా అంటే తక్షణమే తెలుపండి.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, రాష్ట్రంలో ఏదయినా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అందుకు సంబంధించి ఏదయినా స్టేట్‌మెంట్ యివ్వదలచుకుంటే యివ్వవచ్చునండి. అదయినా మీ పర్మిషన్‌తోనే యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— వారు స్టేట్‌మెంట్ యివ్వబోవడం లేదని చెబుతున్నాను కదా.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— నేను ఒక విషయం సజెస్ట్ చేయదలచుకున్నాను. అధ్యక్షా, ఉపన్యాస ధోరణిలోకి వారు పోకపోయినదే, సబ్జెక్టు ఏమిటో చెప్పగలుగుతారా? సబ్జెక్టు ఏమిటో చెబితే అందరికీ తెలుస్తుంది. పర్మిషన్ యిస్తారా, లేదా అనేది తరువాతి విషయం.

(ఇంటరప్షన్స్)

ఈ విధంగా అల్లరి చేయుడంవల్ల వాళ్ళ ముఖ్యమంత్రికి వాళ్ళే హాని చేసిన వారు అవుతారు. అధ్యక్షా, వారు ఏమి చెప్పదలచుకున్నారో, ఒక వాక్యంలో చెబితే సరిపోతుంది. తరువాత టైమ్ ఎడ్జస్టు చేయండి. అంతేగాని, అల్లరుల వల్ల లాభం లేదు. సారాంశం ఏమిటో తమరు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— రామచంద్రారెడ్డిగారూ, మీరు చెప్పింది. రాజేశ్వరరావు గారు చెప్పింది కూడా నేను విన్నాను. సభ్యుల ఆందోళనను కూడా గమనించాను. ముఖ్యమంత్రి గారు ఏమి చెప్పదలచుకున్నారో కనీసం ఒక వాక్యం అయినా పూర్తి చేయనివ్వండి. నేను వారు చెప్పడానికి అనుమతి యిస్తున్నాను.

శ్రీ యన్. టి. రామారావు:— అధ్యక్షా, మీకు నమస్కారాలు. మీరు అనుమతించారు. ఇది స్టేట్‌మెంట్ కాదు. ఈ సభా సమ్మానం కాపాడడానికి, సభా నాయకుడుగా నా యొక్క సత్ప్రలాన్ని నిరూపించుకోవడానికి, ఏ అవమానం, ఎప్పుడు ఎవరివల్ల వచ్చినప్పటికీ కూడా దానిని నివారించవలసిన ధర్మ సంబంధమైన బాధ్యత నా మీద వున్నది. ఈనాడు కొంతమంది ద్వారా ఏవో వదంతులు వచ్చాయి. వీటికి సమాధానం చెప్పవలసింది ముఖ్యమంత్రి గారే అని నన్ను అడిగారు. దీని విషయంలో ఇదివరకు వచ్చిన అన్ని ఆరోపణలకు వివరాలన్నీ కూడా మీకు 14 వ తేది ఉదయం మీ టేబుల్ మీద గౌరవనీయమైన సభ ముందు వుంచబోతున్నాను. అందరూ చూడండి. అవి ఏమిటో తెలుసుకోండి.

(తెలుగుదేశం శాసనసభ్యులపై పునుండి హర్షసూచకంగా చప్పట్లు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. గౌరవ ముఖ్యమంత్రి గారు తమపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా సమాధానం చెబుతామనీ, ఆ సమాధాన పత్రాన్ని 14 వ తేదీ తమ టేబుల్‌పైన పెడతామనీ, తమరి అనుమతిని మొదట తీసుకోకుండానే సభలో మొదట

ప్రకటించారు. 14 వ తారీకు నాడు ఒక అభియోగానికి సమాధానమైన పత్రాన్ని శాసనసభలో పెడతామని బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చెప్పకుండానే, తమరి అనుమతి తీసుకోకుండానే, గౌరవసభ్యులు లేవతీశారు కనుక దానికి సమాధానం అని చెప్పారు. ఇది మన నిబంధనలకు విరుద్ధం.

శ్రీ వసంత నాగేశ్వర రావు (వ్యవసాయ, శాసనసభా వ్యవహారాల మంత్రి) :— అధ్యక్షా, తమరు అనుమతి యిచ్చిన తరువాతనే, ముఖ్యమంత్రి గారు అంతకు ముందు సభ్యులు అడిగిన దానికి సమాధానంచెప్పారు. సీనియర్ సభ్యులైన శ్రీ రాజేశ్వరరావు గారికి 284 రూల్ గురించి తెలుసు. 284 రూల్ క్రింద ఏ సభ్యులైనా అడిగిన దానికి వ్యక్తిగత వివరణ యివ్వవచ్చు. గౌరవ ముఖ్యమంత్రి గారు చీఫ్ విప్ అడిగిన దాని పైన 14 వ తారీకునాడు యిస్తానని, వ్యక్తి గతవివరణ యిచ్చారు. అందులో ఏవిధంగానూ నియమనిబంధనల ఉల్లంఘన లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నేను ఈ విషయంలో ఏ డిస్కషన్ కూడా ఎలౌ చేయడం లేదు.

డాక్టర్ వై. యస్. రాజశేఖరరెడ్డి:— అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు తమ పర్మిషన్ తీసుకోకుండానే ఆయనకు కావలసిన విషయం చెప్పివేశారు. అది టోటల్‌గా శాసనసభ రూల్స్‌తో వున్న ఏ రూల్‌కూ సంబంధించింది కాదు. పూర్తి వ్యతిరేకం.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్ విషయంలో మీరు డిస్కషన్‌కు అనుమతించవలసిన అవసరం ఎంతో వున్నది. శాసనసభలో ఫేస్ చేసే మెటీరియల్ పైన డిస్కస్ చేయడానికి ఎర్లీయస్టు అవకాశాన్నిటి మీరు యివ్వాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నేను ఆ విషయం చూస్తాను.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. ముఖ్యమంత్రిగారు, 14 వ తారీకునాడు ఆరోపణలపైన సమాధానం చెబుతామని అన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, I want your indulgence మీరు మా పాయింట్ ఆఫ్ ఆర్డర్‌కు సమాధానం చెప్పండి.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ఈ హౌస్‌లో ఎటువంటి ఆరోపణలూ రాలేదు. బయట వచ్చిన ఆరోపణలను గురించి యిప్పుడు ఎందుకు? మేము రెయిజ్ చేసిన వాటికి సమాధానం చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :— నేను ఇది కూడా కన్సిడరేషన్‌లోకి తీసుకుంటాను. మీరు చెప్పిందంతా విన్నాను. రూలింగ్ యిస్తాను, దయచేసి కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ :— కాలింగ్ అటెన్షన్ తీసుకోవద్దనా పాయింట్ ఆఫ్ ఆర్డర్.

**Sri K. Vidyadhara Rao** :— Sir, when the Chief Minister has requested to place his statement on the Table of the House, why should there be any objection to it. It is open for discussion.

**Mr. Speaker** :— I will take your point also into consideration.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

**re : (1) Purchase of discoloured paddy.**

శ్రీ ఎం. గోపాలకృష్ణ (పౌర సరఫరాల శాఖమంత్రి):— ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో 13-11-1987 తేదీన, ఆ తర్వాత భారీ వర్షాలు కురిసి, తుఫాను సంభవించిన కారణంగా వరి పంటకు తీవ్ర నష్టం సంభవించింది. అంతే కాకుండా, కోత కోసి, నూర్పిడి కాని ధాన్యం బాగా దెబ్బతిన్నది. భారీ వర్షాలవల్ల 3.54 లక్షల హెక్టార్లలోని షుమారు 11.34 లక్షల టన్నుల ధాన్యం తడిసిపోవడం గాని, నీటిలో మునిగిపోవడం గాని జరిగింది. దాని మూలంగా, ధాన్యం బాగా దెబ్బతిన్నది. తుఫాను సంభవించి, పరిమిలా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రైతులకు వాటిల్లిన తీవ్ర నష్టాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడి, దెబ్బతిన్న ధాన్యాన్ని అయినకాడికి అమ్ముకోకుండా, వారిని రక్షించే నిమిత్తం కొనుగోలు కేంద్రాలను తెరచి దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేయవలసిందిగా రైస్ ఫెడ్‌ను ఆదేశించింది. తదనుసారం, దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో రైస్ ఫెడ్ 35 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. రైస్‌ఫెడ్ సకాలంలో జోక్యం చేసుకొనడం ద్వారా రైస్ మిల్లర్లు సముచిత ధరకు ధాన్యం కొనుగోలు చేయడంవల్ల రైతులు అయినకాడికి తమ ధాన్యాన్ని తెగనమ్ముకోవాల్సిన పరిస్థితిని నివారించడం జరిగింది. భారత ఆహార సంస్థ సేకరించడానికి వీలుగా నూకలు, పిండిబారిన, రంగుపోయిన ధాన్యాల విషయంలో నిర్దిష్ట ప్రమాణాలను సడలించ వలసిందిగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సమయంలో కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారిని కోరడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాల విషయంలో చేసిన సడలింపులను 7-12-1987 తేదీన తెలియచేసింది.

అత్యంత మేలురకం, మేలురకం, ముడిబియ్యం విషయంలో నూకలకు సంబంధించినంత వరకు తిరస్కరణ పరిమితిని 23 శాతం నుంచి 25 శాతానికి

మామూలు రకం విషయంలో ఆ పరిమితిని 25 శాతం నుండి 30 శాతానికి పెంచారు.

అయితే, ఆ విధంగా సేకరించిన బియ్యాన్ని కేంద్రానికి ఇవ్వవలసిన రాష్ట్ర వాటాగా పరిగణించాల్సి వుంటుందని, అంతేకాక కేంద్రం రాష్ట్రానికి ఇచ్చే కేటాయింపు క్రింద దానిని రాష్ట్రంలోనే వినియోగించుకోవాల్సి వుంటుందని షరతు విధింపడం జరిగింది.

ఉప్పుడు బియ్యానికి సంబంధించి అత్యంత మేలురకం విషయంలో రంగుపోయిన ధాన్యానికి తిరస్కరణ పరిమితిని 5 శాతం నుంచి 8 శాతానికి మేలురకం, మామూలు రకాల విషయంలో ఆ పరిమితిని 8 శాతం నుంచి 10 శాతానికి పెంచారు. నీటిలో తడిసిన ధాన్యంలో ఎక్కువ భాగం ఉప్పుడు బియ్యం తయారు చేయడానికి మరింత అనువుగా వుంటుంది కాబట్టి, సెంట్రలు పూల్ కోసం అందచేయాల్సిన ఉప్పుడు బియ్యం లక్ష్యాలను సాధించేందుకు దెబ్బతిన్న ధాన్యంలో చాలా భాగాన్ని రైస్‌మిల్లర్లు సముచితమైన ధరకు కొనుగోలు చేయగలరని ఆశిస్తున్నాం.

తదనుగుణంగా, సడలించిన నిర్దిష్ట ప్రమాణాల మేరకు వున్న ఉప్పుడు బియ్యాన్ని వెంటనే అంగీకరించ వలసిందిగా భారత ఆహార సంస్థను కోరడం జరిగింది. రంగు పోయిన ముడి బియ్యం, మేలు రకానికి చెందిన ముడి బియ్యం నూకలకు సంబంధించి నిర్దిష్ట ప్రమాణాలలో సడలింపులను కేంద్ర ప్రభుత్వం తెలియుచేయులేదు కాబట్టి, ఆ సడలింపులను తెలియుచేయువలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని మళ్ళీ కోరడం జరిగింది.

ఈ విధంగా తీసుకుంటున్న చర్యలవల్ల తుఫాను మూలంగా దెబ్బ తిన్న రైతులకు చాలా మేరకు సహాయం లభ్యం కాగలదని ప్రభుత్వం విశ్వసిస్తున్నది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— కేంద్ర ప్రభుత్వం డిస్‌కలర్డ్ పాడీకి 10-40 a.m.
8 నుంచి 10 శాతం, అదే విధంగా నూకలకు 25 నుంచి 30 శాతం వరకు పరిమితిని సడలింపు చేయుడం హర్షించదగిన విషయం. మరి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా తీసుకోవలసిన చర్యలలో ఈ డిస్‌కలర్డ్ పాడీని మిల్ చేసుకోడానికి అనుకూలంగా ఇప్పుడు ఉన్నటువంటి పపర్‌కట్‌ను సడలింపు చేసినట్లయితే మిల్లర్స్ తక్షణం ఈ డిస్‌కలర్డ్ పాడిని మిల్ చేసుకొని క్విక్‌గా డిస్‌పోజ్ చేసే దానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ పర్మిట్స్ ఇచ్చి వీలైనంత తొందరలో మిల్ చేసినటువంటి ఈ రైస్‌ను ఎక్స్‌పోర్ట్ చేసుకొనే దానికి అవకాశం కలిగిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈ డిస్‌కలర్డ్ పాడీ అయితేనేమి, నూకలు అయితేనేమి-వీటి విషయములో కాలక్షేపం చేసినట్లయితే అది పాయిజన్‌గా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ కన్‌జమ్‌షన్‌కి అవసరంగా ఉండేదానికి ప్రభుత్వం తక్షణం ఎలక్ట్రిసిటీ పవర్

కట్‌కు సడలింపు చేసి, ఫ్రీ పర్మిట్స్ ఇచ్చి రైస్ విషయములో ఫ్రీ మూవ్‌మెంట్ ఎక్షణం ఇస్తే బాగుంటుందని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వడ్డే రంగారావు (బందరు) :— రైతులు, ముఖ్యంగా కోస్టల్ ఏరియాలో రైతులు చాలా చిక్కుల్లో పడ్డారు. మొట్టమొదట అనావృష్టి, తరువాత అతివృష్టి వల్ల పంట నష్టమయి రైతులకు ఉపయోగం లేకుండా పోయింది. దెబ్బతిన్న ధాన్యానికి ప్రభుత్వం వారు డిపోలు ఓపెన్ చేసినా సరయినటువంటి ధరకు మిల్లర్స్ తీసుకోవడం లేదు. అందువల్ల నేను ముఖ్యముగా కోరేది ఏమిటంటే, రైతులకు రక్షణ కల్పించడం కోసం ప్రభుత్వం వారు ఎంతోకొంత సపోర్ట్ రేటు ఇస్తేబాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఇప్పుడు కూడా డిపోలు ఓపెన్ చేశామని చెప్పారు కాని ఫీల్డులోకి దిగి ధాన్యాన్ని కొనడం లేదు. మరి ప్రభుత్వం వారు దిగితేనేకాని మిల్లర్స్ సరయిన ధరకు ధాన్యాన్ని తీసుకోరని తమకు మనవి చేస్తున్నాను. దీనిలో అసభ్యమైనా ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. దీనిలో నియమావళి విషయం వచ్చింది. ఇప్పుడు ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి మండలమా లేక గ్రామమా యూనిట్‌గా తీసుకోవాలనేదానికి సంబంధించి తర్జనభర్జన జరిగింది. ఏ పరిస్థితులలోను గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోనట్లయితే రైతులు ప్రీమియమ్ క్రింద కట్టిన కోట్లాను కోట్ల రూపాయలు నష్టపరుస్తున్నారు తప్ప రైతులకు ఇన్స్యూరెన్స్ ఏవిధంగానూ ఉపయోగపడటం లేదని, ఇది చాలా లోపభూయిష్టంగా ఉంది అని చెప్పాలి. ప్రభుత్వం వారు దీని విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సెంట్రల్ గవర్న్‌మెంట్‌తో మాట్లాడి ఇది అందరికి వర్తించేటట్లు చేయాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— ఇప్పుడు బియ్యానికి, నూకలకు ఎఫ్.సి.ఐ. వారు సడలించారు. ముడి బియ్యానికి సడలించలేదని మంత్రివర్యులు చెప్పారు. 1977 లో సైక్లోన్ వచ్చినప్పుడు ఖచ్చితముగా 4 నుంచి 8 శాతం సడలించడం జరిగింది. అప్పుడు మిల్లర్స్ అందరూ కూడా ముందుకు వచ్చి తడిసిపోయిన ధాన్యాన్ని కొనడంవల్ల రైతులకు 5 నుంచి 15 రూపాయలు లాభం చేకూర్చడం జరిగింది. కాని ఈరోజున సెంట్రల్ గవర్నమెంట్ అది చేయడం లేదు. సివిల్ సప్లయిస్ కమీషనర్ వచ్చినప్పుడు అడిగితే మేము పరిశీలిస్తామని చెప్పారు కాని ఇప్పుడు మంత్రివర్యులు చెప్పిన దానిలో దానికి సమాధానం లేదు. 8 శాతం వరకు చేయకపోతే మిల్లర్స్ ఎవరూ ముందుకు రారు, రాలేదు. సివిల్ సప్లయిస్ రంగములోకి దిగి ఈ సడలింపు తీసుకొని దీనిని తప్పకుండా చేపట్టాలని మా అభిప్రాయం. ఫుడ్ ఎడల్టరేషన్ యాక్టు క్రింద అని సెంట్రల్ గవర్నమెంట్ చెప్పడం కూడా జరుగుతోంది. అది వాస్తవం కాదు. 4 నుంచి 8 శాతం వరకు గింజలు బ్రోకెన్స్ ఉండవచ్చు అని చెప్పి మేము ఖచ్చితముగా చెబుతున్నాము. తడిసిపోయిన ధాన్యాన్ని ముక్కిపోయిన ధాన్యాన్ని ఉంచుకొని రైతాంగము ఒక్క కృష్ణా జిల్లాలోనే

రు. 40 కోట్ల నుంచి రు. 80 కోట్ల వరకు నష్టపోయింది. [illegible] ఈరోజున [illegible] ముఖ్యమంత్రిగారు [illegible] తడిసిపోయిన [illegible] చేసుకోవటం [illegible] నష్టపోవటం జరుగుతోంది. ఎన్.సి.డి.సి. [illegible] సప్లయిస్ కార్పొరేషన్ [illegible] మిల్లర్స్ [illegible]. సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ [illegible] కొనుగోలు కేంద్రాలు [illegible], మిల్లర్స్‌కి [illegible] కొనుగోలు చేయాలని [illegible] చర్యలు తీసుకుంటున్నాము. మాయిశ్చర్ 4 నుంచి 8 శాతం [illegible] ఉంటే అది సెంట్రల్ గవర్నమెంట్‌కి [illegible] 1977 [illegible] జి. ఓ. [illegible] మరవ వేస్తున్నాము.

[illegible] సేనారెడ్డి :— [illegible] ఈ [illegible] తడిసిపోయిన, [illegible] ధాన్యానికి సబ్సిడీ [illegible] ప్రభుత్వం ప్రకటించింది. కాని [illegible] ఎవరికి మాత్రం [illegible] లేదు. [illegible] ఖరీదు [illegible] లేదని మేము పేపర్స్‌లో చూశాము. [illegible] అన్ని [illegible] అరేంజ్‌మెంట్స్ చేస్తున్నామని అంటున్నారు. [illegible] ద్వారా, ఎక్కడ కొంటున్నారు, ఎప్పుడు కొంటున్నారు అన్నది వారు ఇచ్చిన సమాధానములో లేదు. ఇప్పటికైనా ఎంత [illegible] అది కేష్ [illegible] కేష్ కాకుండా చెక్ [illegible] అది ఎస్‌కేష్ [illegible] కొనుగోలు చేస్తారు? ఏ [illegible] ద్వారా కొనుగోలు చేస్తారు [illegible] చెప్పాలి. అంతేకాకుండా [illegible] రైతులు [illegible] ఈ [illegible] కోరు [illegible].

[illegible] :— అధ్యక్షా! [illegible] 10-50 a.m.
[illegible] వచ్చిన [illegible] కృష్ణా, గుంటూరు జిల్లాలు, [illegible] జిల్లా, [illegible] జిల్లాలు [illegible] ప్రాంతాలు, [illegible] చాలా నష్టం జరిగింది. కొన్ని పొలాలు [illegible] ముందే నీటిలో మునిగిపోవడం, కొన్ని తరువాత మునిగిపోవడం, ఆ తరువాత [illegible] చేసుకోవాలంటే [illegible] సుమారు రు. 150 కోట్ల [illegible] రాష్ట్రవ్యాప్తంగా నష్టం వచ్చినట్లు [illegible] వేయబడినది. [illegible] నష్టం [illegible] కొంత మాత్రమే కాకుండా, రైతులు పండించిన పంటలకు నష్టం కలిగింది. వ్యవసాయం [illegible] పరి [illegible] జరుగుతుంది. గోదావరి, కృష్ణా, గుంటూరు డెల్టా ప్రాంతాలలో, అదే [illegible] నీటివసతులుగల ప్రాంతాలలో వరి పంట [illegible] మునిగిపోవడంవల్ల ధాన్యం చేసుకోకపోవడంవల్ల చాలా నష్టం జరిగింది. ఆ నష్టాన్ని గురించి చెప్పాలంటే, కొన్నిచోట్ల 75 నుండి 80 శాతంవరకూ, మరికొన్నిచోట్ల 30 శాతం వరకు నష్టం కలిగింది. వారందరి

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. ఈ ప్రాతిపదికమీద స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్ మరికొన్ని ఇతర సంస్థలకు డబ్బు కేటాయించి రైతుల నుండి వారు ధాన్యం స్వీకరించేలా చేయాలి. మిల్లర్స్‌మీద ఆధారపడరాదు. ఇదివరకే వారు లెవీ ప్రాబ్లంతో వున్నారు. కనుక వారు ముందుకు రారు. వచ్చినా వారు ఇచ్చే ధర రైతాంగానికి మరింత కృశింపచేస్తూ నష్టం కలుగుతుంది. ఈ సమస్యకు మిల్లర్స్ పరిష్కారం కారు. ప్రభుత్వము, సహకార సంస్థలకు ప్రభుత్వ పెట్టుబడినుంచి డబ్బు కేటాయించి అన్ని కొనుగోలుచేసి అవసరమైన పద్ధతులలో-ఇప్పుడు బియ్యంగాకాని, మరొక రకంగాగానీ కొని నష్టాలనుంచి రైతాంగాన్ని ఆదుకొనే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. షుమారు రు. 130కోట్లు నష్టం జరిగితే తక్షణం ప్రభుత్వం రు. 50 కోట్లు పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయించాలి. అప్పుడే రైతాంగానికి సంతృప్తి ఉంటుంది, లేకపోతే రైతాంగం చాలా బాధ పడుతుంది. అనావృష్టివల్ల, ఇప్పటి అతివృష్టివల్ల ఇప్పటికే రైతులు చాలా బాధపడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో నిర్దిష్టమైన ప్రకటన చేయాలి.

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా! తమద్వారా ఒక విషయం మనవి చేస్తాను. ఇప్పుడు జరుగుతున్న చర్చకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రపోజల్‌ని కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లుగా ఒక జీ. వో వచ్చింది. ఒక అర్థగంటలో సి.ఎం. గారికి మీద్వారా పంపుతాను. బ్రోకెన్ ప్యాడికుగాను 20 శాతం నుండి 35 శాతం వరకూ తడిసిన ధాన్యం అయితే 8 శాతంనుండి 10 శాతంవరకూ రాష్ట్ర ప్రభుత్వం ఏ మేరకు కోరిందో దానిని యధాతథంగా ఏ డీవియేషన్ లేకుండా కేంద్రం ఆమోదించింది. దయచేసి దానిని కార్యరూపంలో తేవాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా! గౌరవ సభ్యులు చెప్పిన మాట నేను విన్నాను. ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుల సంక్షేమం చూస్తుందని మనవి చేస్తున్నాను. అతివృష్టివల్ల ధాన్యం రంగుపోవడం, మట్టి కొట్టుకుపోవడం అందరికీ తెలుసు. వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో గౌరవ సభ్యురాలు సోదరి సీతాదేవి చెప్పినట్లు 8 శాతం డిస్‌కలర్ ధాన్యానికి 30 శాతం, బ్రోకెన్ రైస్ అయితే రిలాక్సేషన్ ఇచ్చి కొనుగోలు చేయాలని ఆదేశాలను ఇచ్చాము. దీనికోసం రూ. 50 లక్షలు వెంటనే మంజూరు చేయడం జరిగింది. ఈనాడు సభ్యులు కొందరు సూచించారు. ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు రంగుమారిన ధాన్యాన్ని తీసుకువెళ్ళడానికి అనుమతిస్తే ధర పెరగగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కనుక ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు రవాణా చేసుకునే అవకాశాలు కల్పించబడతాయి. ధాన్యం కొనుగోలుకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాము. ఏ సమస్యలు వచ్చినా రైతాంగాన్ని సరైన పద్ధతులలో ఆదుకొనడం, వారి సంక్షేమం చూడడం జరిగిందని సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా! నేను కొన్ని ప్రశ్నలు వేశాను. వాటికి సమాధానాలు రాలేదు. ఎప్పుడు కొంటున్నారు? ఎవరు కొంటున్నారు? ఎక్కడ కొంటున్నారు? వాటికి వివరాలు రాలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఆ వివరాలు టేబుల్‌మీద పెడతారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—వివరాలన్నీ అట్లాగే సభ్యులకే పంపవచ్చు కదా. ఇక్కడ చర్చలెందుకు? రూ. 150 కోట్ల వరకూ నష్టంవస్తే రూ. 50 లక్షలు ఇస్తే ఎక్కడ సరిపోతుంది? డబ్బులేదు అని నేను అన్నాను. ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలకు ఖాతరులేదు. ఖజానాలో డబ్బులేదు అన్నాను. సమాధానం రాలేదు. కొనుగోలు ఎక్కడా జరగడం లేదు.

మిస్టర్ స్పీకర్ :—ప్రతిదానికి వివరాలంటే రెడీగా లభ్యం కావాలికదా? ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత కూడా—

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఏదో ఒక బాల్‌వేసినట్లు స్టేట్‌మెంట్ ఇస్తే ఎట్లా? దిస్ ఈజ్ నాట్ ఎ ఫుట్‌బాల్. ఎవరు కొనుగోలు చేస్తున్నారు? ఎక్కడ? ఎప్పుడు?

శ్రీ పి. వెంకటపతి :—తడిసిపోయిన ధాన్యాన్ని ఏమేరకు కొనుగోలు చేశారు? నష్టపోయిన ధాన్యంలో ఏ భాగం కొన్నారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—వివరాలన్నీ నేను చెబుతాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్స్. ఒక పద్ధతిలో మాట్లాడితే బాగుంటుంది. నలుగురూ ఒకేసారి మాట్లాడితే ఎట్లా? రిజల్ట్ రావాలంటే ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మేము ఉపన్యాసం యిస్తే పాయింట్స్ చెప్పమంటారు. పాయింట్ చెబితే సమాధానం రాదు. నేను నాకిచ్చిన సమయంలో పాయింట్స్ మాత్రమే అడిగాను. సమాధానం రాలేదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—పాయింట్స్ అన్నిటికి చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాత నగర్) :—ఉభయ గోదావరి జిల్లాలలో అతివృష్టివల్ల ఎఫెక్ట్ వచ్చిందని ఆ జిల్లాలకే పరిమితం ఇచ్చినట్లు మాకు తెలిసింది. వాటిని ఆనుకొని, ప్రక్కనేవున్న ఖమ్మం జిల్లాలోకూడా ఈ పరిస్థితి వుంది. ఆ విషయం చెప్పలేదు. అక్కడ ఆ ధాన్యాన్ని వుంచుకొనే వీలులేదు. గోదాములలో నిలువ చేసుకొనే అవకాశం లేదు. కొనుగోళ్ళు చేస్తున్నారనేది స్పష్టంగా రాలేదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—అధ్యక్షా! రాంభూపాల్ చౌదరిగారు, రంగారావుగారు, సీతాదేవిగారు, ఇంద్రసేనారెడ్డిగారు, రాజేశ్వరరావుగారు ఎన్నో అనుమానాలను వ్యక్తం చేశారు. వారంతా ఏ ఏ జిల్లాలలో ఎంతెంత ఎక్కడ కొన్నారని చెప్పలేకున్నారు. ఎక్కడా కూడా కొనడం జరగలేదని అన్నారు. అది వాస్తవం కాదు. 8-12-87నాడు కృష్ణాజిల్లాలో 8 సెంటర్స్ ఓపెన్ చేశాము. మూడువేల నలభై ఎనిమిది క్వింటాల్స్ ధాన్యాన్ని కొన్నారు. 4 లక్షల 50వేల రూపాయలు రైతులకి ఇచ్చారు. వెస్ట్ గోదావరి జిల్లాలో 6-12-87న 675 క్వింటాల్స్ ధాన్యాన్ని సేకరించి రు. 8 లక్షల 25వేలు ఇచ్చారు. తూర్పు గోదావరి జిల్లాలో 12 సెంటర్స్ ఓపెన్ చేశారు. కానీ అక్కడ రైతులు ముందుకు రాలేదు. 24 సెంటర్స్‌ని సుమారు ప్రారంభించడం జరిగింది. ఈనాడు ధాన్యసేకరణ విధానంలో పరిమితి లేకుండా సుమారు 50 శాతం ధాన్యాన్ని రైతులనుంచి స్వీకరించడానికి ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. అందుకు కావలసిన ధనాన్ని రైస్‌పెడ్‌కి ఇచ్చాము. ఈ పరిస్థితులలో పరిశీలించినట్లయితే సపోర్ట్ ప్రైస్ మంచి ధాన్యానికి రు. 158 వుంది. రైస్‌ఫెడ్ రు. 168కి కొంటుంది. 10 శాతం డిస్‌కలర్ అయితే రు. 10 ఎక్కువ, 20శాతం అయితే రు. 10 ఎక్కువ, 30 నుండి 50 శాతం వున్నా కూడా రు. 10 ఎక్కువచేసి కొనడం జరుగుతుంది.

11-00 a.m. ఈ పరిస్థితులలో ఈ ధాన్యం అంతా ఉప్పుడు బియ్యానికి వుపయోగ పడుతున్న పరిస్థితులలో రైస్‌మిల్లర్లే ముందుకువచ్చి కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే అయిదులక్షల టన్నుల వుప్పుడు బియ్యం కోటాను వాడుకొనే నిమిత్తం ముందుకువచ్చే రైతుల దగ్గర నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని 10 రూపాయలు ఎక్కువ డబ్బుపెట్టి కొనడంవలన ఈనాడు ఈ ప్రభుత్వం సుమారు 10వేల టన్నులకంటే ఎక్కువ స్వీకరించలేక పోయింది. ఈనాడు ఇతర జిల్లాలు అయిన నిజామాబాద్, ఖమ్మం, వరంగల్ మొదలైన ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సూచన మేరకు సెంటర్స్‌ను ఓపెన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. రైతు నష్టపోని విధంగా రైస్ మిల్లర్లు వారిని దోపిడీ చేయడానికి వీలులేని పరిస్థితులలో ఈనాటి ప్రభుత్వం వారికి పూర్తి రక్షణ కల్పిస్తుందని, వారికి సరైన మద్దతు ధరే కాకుండా పైన ఎక్కువగా ధరను ఇచ్చి కొని వారి నష్టాన్ని పూర్తిచేయడానికి సిద్ధంగా వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—ఇక్కడ సమస్య ఏమంటే కొన్ని కోట్ల రూపాయల విలువచేసే ధాన్యం చెడిపోయింది. కానీ రైతులు ముందుకు రాలేదంటే హాస్యాస్పదంగా వుంది. తడిచిపోయిన ధాన్యాన్ని ధర ఎక్కువ ఇస్తామంటే కూడా ముందుకురాని రైతులు వున్నారని చెప్పడం హాస్యాస్పదం. 50 లక్షల రూపాయలతో వీరిని ఏమయినా చేసుకోమనేది "మంచము అయిదు అడుగులు వున్నది కాబట్టి ఆరు అడుగుల మనిషి పండుకోవాలంటే అడుగు కాళ్ళు తెగకోయుమన్నట్లు" వుంది. అక్కడ వున్న అవసరానికి డబ్బు

లేకుండా ఏమి పెట్టి కొంటారు? వాస్తవంగా కొనుగోలు జరగడం లేదు. ఈ మంత్రిగారు ఇక్కడ కొనుగోలు చేయడం జరుగుతోందని చెప్పడం, మేము మాటలు వినడంతప్ప అక్కడ వాస్తవంగా తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. అందుకు తగినంత డబ్బు కేటాయించాలి. అలా లేకుంటే కొనుగోలు చేయలేరు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :—34 కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయడం వాస్తవం. సుమారు 13 లక్షల కంటే ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేయలేక పోవడం వాస్తవం. ఎన్ని కోట్ల రూపాయల విలువచేసే ధాన్యాన్ని రైతులు తీసుకువచ్చి ప్రభుత్వానికి ఇచ్చినా ఈ ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా వున్నది. ఈనాడు ఇచ్చిన 50 లక్షల రూపాయలలో ఒక రైస్‌ఫెడ్ 13.77 లక్షలు తప్పించి ఎక్కువ ఖర్చు పెట్టలేని పరిస్థితి ఈనాడు వుంది. శాసన సభ్యులు ముందుకువచ్చి మాకు ధాన్యాన్ని అమ్మించిన పరిస్థితులలో మేము ఎన్ని కేంద్రాలు అయినా తెరవడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ పి. వెంకటపతి :— ఈ స్టేట్‌మెంట్ అవాస్తవం అధ్యక్షా!

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— అది ప్రజలకు తెలుసు అధ్యక్షా! 34 కేంద్రాలను ఓపెన్ చేశాము.

శ్రీ పి. వెంకటపతి :— అసలు క్వాలిటీ పేరుతో మిల్లర్ల కంటే తక్కువ ధర ఇస్తున్నారు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :— మేము కొనుగోలు చేస్తున్నామో లేదో అనే విషయం కృష్ణాజిల్లా, వెస్ట్ గోదావరి జిల్లా శాసన సభ్యులను అడిగితే తెలుస్తుంది.

శ్రీ పి. వెంకటపతి :—తెలుసు. మేము శాసనసభ్యులమే.

(ఇంటరప్షన్)

శ్రీ వి. శ్రీరాములు :—తెలంగాణా, ఖమ్మం జిల్లాల్లో కూడా తుఫానుకు గురి అయి తడిచిపోయిన ధాన్యం వున్నది. అక్కడ కూడా సెంటర్స్ ఓపెన్ చేయలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా! ఈనాడు అందరిదీ ఒకే దృష్టి, రైతు జన సంక్షేమం జరగడం. మంత్రిగారేమో ఎన్నో కేంద్రాలు ఓపెన్ చేశారని చెప్పారు. దయచేసి గౌరవనీయ సభ్యులను అడుగుతున్నాను. ఎక్కడెక్కడ ధాన్యాలు నిల్వ వున్నాయో వారు చెబితే వెంటనే రైస్‌ఫెడ్ వారు కొనేందుకు సెంటర్స్ ఓపెన్ చేస్తారని సవినయంగా మనవి చేస్తున్నాను. ఎక్కడ ధాన్యం వున్నది వారు ఇస్తే అక్కడ కేంద్రాలు తప్పకుండా ఓపెన్ చేయిస్తాము.

2. Lockup death of Sri Rachapalli Veera Reddy in Valluru Police Station, Cuddapah District.

Mr. Speaker :— The Second Calling Attention (Regarding Lockup Death of Sri Rachapalli Veera Reddy in Valluru Police Station, Cuddapah District) is postponed to Monday.

Now, I am adjourning the House for coffee break.

(The House then adjourned at 11-10 A.M. for coffee break.)

(The House re-assembled at 11-38 A.M )

(Mr. Deputy Speaker in the Chair.)

## PAPERS LAID ON THE TABLE

Mr. Deputy Speaker :— All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

1. re: Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Ordinance, 1987 and The Andhra Pradesh Gram Panchayat Laws (Amendment) Ordinance, 1987.

Copies of the following Ordinance as required under Sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India :

1) The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Second Amendment) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 6 of 1987)

2) The Andhra Pradesh Gram Panchayat Laws (Amendment. Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 7 of 1987.)

2. re: Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Ordinance, 1987.

A copy of the Andhra Pradesh Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No. 11 of 1987) as required under Sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

3. re: The University of Health Sciences (Amendment) Ordinance 1987.

A copy of the University of Health Sciences (Amendment) Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No.8 of 1987) as required under Sub-clause (a) of Clause(2) of Article 213 of the Constitution of India.

4. re: The Andhra Pradesh University Acts (Amendment) Ordinance, 1987.

A copy of the Andhra Pradesh University Acts (Amendment) Ordinance: 1987 (Andhra Pradesh Ordinance No. 10 of 1987) as required under Sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

5 re : The Andhra Pradesh Sports Authorities Ordinance, 1987.

A copy of the Andhra Pradesh Sports Authorities Ordinance, 1987 (Andhra Pradesh Ordinance No 9 of 1987) as required under Sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

## GOVERNMENT BILLS

1. The Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987.

Sri K. Ramachandra Rao (Minister for Panchayat Raj) :— Sir, I beg to move : 11-30 a.m

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987".

Mr. Deputy Speaker :— Motion moved Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals (Fourth Amendment) Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

2. The Andhra Pradesh Gram Panchayat Laws (Amendment) Bill, 1987.

Sri K. Ramachandra Rao :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayat Laws (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :— Motion moved. Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayat Laws (Amendment) Bill, 1987.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

3 The University of Health Sciences (Second Amendment) Bill, 1987.

Dr D. Venkateswara Rao :— Sir, I beg to move :

"That leave be granted to introduce the University of Health Sciences (Second Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :— Motion moved. Now the question is :

"That leave be granted to introduce the University of Health Sciences (Second Amendment) Bill, 1987."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## NON-OFFICIAL RESOLUTION

re : Constitution of Handloom Corporation of India.

Sri N. Indrasena Reddy :—Sir, I beg to move that : "This House recommends to the Government that Handloom Corporation of India with a capital of Rs. 100 crores be constituted with equal contributions from the State and Central Governments to ensure minimum wages supply of yarn, colours and chemicals at subsidised rates, to supply clothes and to introduce group insurance and pension schemes for handloom workers to uplift them.".

Mr. Deputy Speaker :— Motion moved.

11-40 a.m. శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా ! మిత్రులు శ్రీ ఇంద్రసేనారెడ్డిగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానము చేనేత కార్మికులకు నూలు, రంగులు, రసాయనాలు సబ్సిడీ మీద సప్లయి చేయడం, సామూహిక బీమా పథకము, పింఛను పథకము అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక వంద కోట్ల రూపాయల పెట్టుబడితో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లైన్సులో టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అని పెట్టి చేనేత కార్మికులకు ఎక్కువగా ఉపాధి కల్పించే ఆలోచన చేయవలసిన అవసరం వుందని తీర్మానము సభ ముందు వుంచడం జరిగింది. ఇవాళ వ్యవసాయం తరువాత ఎంప్లాయ్‌మెంటు పొటెన్షియల్ కలిగిన వృత్తి చేనేత వృత్తి అని మనవి చేస్తున్నాను. దేశములో సుమారు 2 కోట్లమంది ఈ వృత్తిమీద బ్రతుకుతున్నారు. మన రాష్ట్రములో 6 లక్షల మగ్గాలు, 30 లక్షల మంది చేనేత వృత్తిపైన బ్రతుకుతున్న విషయం తెలుసు. ఇంగ్లీషు వారు పరిపాలించిన కాలములో చేనేత పరిశ్రమ నైపుణ్యాన్ని గురించి వ్రాసిన వ్రాతలు చూస్తే తెలుస్తుంది. ఒక అగ్గిపెట్టెలో పడత పెట్టగల చీరలను నేసిన ఘనత చేనేత కార్మికులకు వుంది. కాని ఈ వృత్తిలో వున్న కార్మికుల పరిస్థితి చూస్తే నెలకు 250/- 300/- రూపాయలు కూడా గిట్టని పరిస్థితి కన్పిస్తోంది. కుటుంబంలో వున్న 4, 5 మంది ఆసు పట్టడం కాని, అచ్చువేయడం కాని అన్ని పనులు చేసుకొంటే కాని బట్ట తయారు కాదు. దానివల్ల ఆ కుటుంబానికి వచ్చే ఆదాయము 250 రూపాయలు. ఇది చాల శోచనీయమైన దారుణమైన పరిస్థితి. ఈ రాష్ట్రములోని చేనేత కార్మికుల స్థితిగతులను గురించి నేను చెప్పడం కాదు. పోయిన సంవత్సరం ఆంధ్రా యూనివర్శిటీలోని పొలిటికల్ సైన్సు, అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన కొంతమంది స్కాలర్స్ ఆంధ్రప్రదేశ్ లోని చేనేత కార్మికుల స్థితిగతులను గురించి స్టడీచేసి రిపోర్టును యివ్వడం జరిగింది. ఆ రిపోర్టును ఆప్కో ద్వారా వచ్చే పత్రికలో ప్రచురించారు. పావర్టీ లైనుపైన ఒకరు వుంటే బిలో ది పావర్టీ లైన్ 99 మంది వున్నారని రిపోర్టులో వుంది. అంటే చేనేత కార్మికుల స్థితిగతులు ఏ విధంగా వున్నది అర్థమవుతుంది. ఈ రాష్ట్రములో 1984కి ముందు 7,500 కో ఆపరేటివ్ సొసైటీలుంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అనేక బోగస్ సొసైటీలున్నాయని, బోగస్ మెంబర్ షిప్ వుందనే ఆలోచనతో ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకొని 7,500 సొసైటీలను 748కి తగ్గించారు. ఈ సొసైటీలలో 2 లక్షల మంది

కార్మికులున్నారు. గత 9 నెలనుంచి ఈ సొసైటీలకి పేరుకుపోయిన స్టాక్‌ని లిఫ్ట్ చేయలేదు. ఆప్కోవారు గత 8, 9 నెలలుగా కొనుక్కోక పోవటం వల్ల 5 కోట్ల విలువగల బట్ట ఈ సొసైటీలలో కుప్పలుకుప్పలుగా పడివుంది. రాయలసీమ ప్రాంతములోని కడప, కర్నూలు అనంతపురం, చిత్తూరు జిల్లాలలోను, తెలంగాణాలోని మహబూబ్‌నగర్, వరంగల్లు ప్రాంతాలలోను 5 కోట్ల విలువగల బట్టలు నిల్వవుంది. రాయలసీమ జిల్లాలలోనే 4 కోట్ల విలువగల బట్టలున్నాయి. ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి స్వయంగా మెమోరాండం యిచ్చాను. ఆ స్టాక్స్ లిఫ్ట్ చేస్తే తప్ప చేనేత కార్మికులకు పరిష్కారం లేదు. అనంతపురం జిల్లాలోని తాడిపత్రిలో ఆడవారు, మగవారు గిన్నెలు పట్టుకొని వీధులలో అడుక్కొనే పరిస్థితి వుంది. తాడిపత్రిలో కోటి రూపాయల విలువగల స్టాక్ వుంది. నికృష్టముగా బ్రతుకుతున్న చేనేత కార్మికులకు కనీస వేతనాలు లేకున్నా వున్న వేతనం కూడా లేకుండా చేసే పరిస్థితి కల్పింపబడింది. ఈ స్టాక్స్‌ని లిఫ్ట్ చేయవలసి వుందని ముఖ్యమంత్రి గారికి, మంత్రిగారికి మెమోరాండం యిచ్చాను కాని ఎలాంటి చర్య తీసుకొనలేదు. ఈ వెనుకబడిన చేనేత కార్మికుల సంఖ్య ఇంతకుముందే చెప్పాను. కేంద్ర ప్రభుత్వం ఆల్ ఇండియా లెవెల్‌లో సబ్సిడీ గాని రిబేటు ద్వారాగాని యిచ్చేది 60 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన రిబేటు 50 లక్షల వరకు పోయిన సంవత్సరం ఈ సొసైటీలు తీసుకొన్నాయి. వ్యవసాయం తరువాత రెండవ వృత్తిగా వున్న 30 లక్షల మంది చేనేత వారికి ఈ ప్రభుత్వం ఎంత సహాయం చేస్తున్నారనేది ఆలోచించాలి. ఫెర్టిలైజర్స్‌కి 600 కోట్లు, పరిశ్రమలకు 700 కోట్లు, కొన్ని వందల కోట్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కేంద్ర ప్రభుత్వం యిస్తున్నది. చేనేత కార్మికుల బ్రతుకు కొంత ఉద్ధరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొంత సహాయం అందించవలసి వుంటుంది. కో ఆపరేటివ్ సెక్టారులో 2 లక్షల కంటె ఎక్కువ మగ్గాలు లేవు. ఈరోజు 11-50 a.m. గ్రామాలలో స్వంతంగా మగ్గాలు పెట్టుకొని బట్టలు నేసుకొనే వారిని పట్టించుకునేవారు లేరు. కార్మికులకు అక్కడక్కడా ఇండ్లు కడుతున్నామని చెబుతున్నారు కాని అవి కూడా పూర్తి కాలేదు. గ్రామాలలో గాని, పట్టణాలలో కాని వున్న చేనేత కార్మికులకు బ్యాక్‌వర్డు క్లాస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా కాని, డి.ఆర్.డి.ఎ. సంస్థద్వారా కాని రెండు, మూడు వేల రూపాయల వరకు సహాయంచేసే పద్ధతిని రూపొందించాలని మనవి చేస్తున్నాను. చేనేత పారిశ్రామికుల జీవన పరిస్థితులను బాగు పరచటానికి గతంలో అనేకసార్లు మా పార్టీ మెమోరాండములు ఇచ్చింది. వరంగల్లులో, కరీంనగర్‌లో, నల్గొండలో ప్రదర్శనలు జరపడం, మెమోరాండములు ఇవ్వడం జరిగింది. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు ఒక కమిటీ వేసి వారి పరిస్థితులను సాకల్యంగా పరిశీలింపచేస్తామని చెప్పారు. అఫీషియల్స్‌తో, నాన్ అఫీషియల్స్‌తో ఒక కమిటీ వేసి చేనేత వృత్తిపై జీవించేవారి పరిస్థితులను బాగుపరచాలని కోరుతున్నాను. ఈనాడు అయిదుగురు సభ్యులున్న ఒక కుటుంబానికి కనీసం 800 రూపాయల వేతనం వుంటే తప్ప ఆ కుటుంబాలు బ్రతికే పరిస్థితిలో లేవు.

వారికి కనీస వేతనం 800 రూపాయలు వుండేట్లుగా జి.వో. ఇష్యూ చేయాలని మనవిచేస్తూ వున్నాను. ఇంద్రారెడ్డిగారు లేబర్ మినిష్టరుగా వున్నప్పుడు ఒక జి.వో. ఇష్యూ చేశారు కాని అది అమలు కాలేదు. ఇప్పటి లేబర్ మంత్రిగారు కూడా జి.వో. ఇచ్చినా అది అమలు జరపటానికి శ్రద్ధ తీసుకోవడం లేదు. ఇప్పటికైనా కనీస వేతనం 800 రూపాయలు వుండేట్లుగా జి.వో.ను అమలు చేయాలని కోరుతున్నాను. ఇప్పటికైనా చేనేత పరిశ్రమ బాగు పడాలంటే, చేనేత కార్మికుల స్థితిగతులు బాగుపడాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చిత్త శుద్ధితో కొన్ని చర్యలు తీసుకోవలసి వుంది. తువ్వాళ్లు, దుప్పట్లు వంటి ముతక బట్టలను రాష్ట్రప్రభుత్వ పరిధిలోగల ఇన్‌స్టిట్యూషన్లలో ఉపయోగించేటట్లుగా కొనుగోలు చేయాలి. పాఠశాలల్లో చదువుకొనే ఒకటి నుండి యూనివర్సిటీ లెవెల్ వరకూ వున్న పిల్లల డ్రెస్‌కు ఉపయోగించేటట్లుగా చర్యలు తీసుకోవాలి. ఇంకా హాస్పిటల్స్‌లో, ఇతర పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో కాకి, నీలం, తెలుపు డ్రెస్‌లు ఉపయోగించే సంస్థలలో చేనేత బట్టను ఉపయోగించేట్లుగా చర్యలు తీసుకోవాలి. ఇలా చేస్తే చేనేత వృత్తిపై జీవించేవారికి జీవనాధారం దొరుకుతుంది కనుక ప్రభుత్వం చిత్తశుద్ధితో అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎండలో ఎండి, వానలో తడిసి పగలూ రాత్రి కష్టపడే చేనేత పారిశ్రామికులకు ఇక్కడ జీవనం గడవక బొంబాయి, షోలాపూరు, అహమదాబాద్ ప్రాంతాలకు వెళ్ళి తమ స్థితిగతులను బాగు పరచుకున్న కుటుంబాలు అనేకం వున్నాయి. ఆప్కో క్రిందగాని, మాస్టర్ వీవర్స్, స్వంతంగా నేసుకునే వారికి కాని గ్రూప్ ఇన్స్యూరెన్సు స్కీమును ప్రవేశ పెట్టాలి. అలాగే 60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇచ్చే సౌకర్యం కలుగచేయాలి. ఈనాడు అన్ని వస్తువుల ధరలూ పెరిగాయి. అలాగే నూలు ధరలు పెరగడం వల్ల చేనేత వృత్తిపై జీవిస్తున్న వారు నానా ఇబ్బందులూ పడుతున్నారు. అందువల్ల అనేక సొసైటీలు నష్టపడ్డాయి. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని వారికి సబ్సిడీ రేట్లపై నూలు సరఫరా చేయాలి. అలాగే వారు ఉపయోగించే కెమికల్స్‌ను, రంగులనుకూడా సబ్సిడీ రేట్లకు వారికి అందచేయాలి. మన రాష్ట్రంలో 48 నూలు మిల్లులు వున్నాయి. వాటిద్వారా లెవీ పద్ధతిలో నూలు సేకరించి చేనేత వృత్తి వారికి సప్లయి చేయవలసిన అవసరం వుంది. ఆప్కోలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి. అక్కడి అధికారులు లక్షల డబ్బు తింటూ అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు. డి.ఎమ్. కాని, టెక్నికల్ పీపుల్ కాని పది పర్సెంటు కమీషన్ తీసుకుంటు న్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలి. అంతేగాక చేనేత పని వారికి నెల లోపుగా పేమెంట్ జరగాలి. అయిదారు నెలల వరకూ డబ్బు ఇవ్వక పోవడం వల్ల వారు చాలా బాధలు పడుతున్నారు. ఆప్కో సంస్థ నాసి రకం నూలు సప్లయి చేస్తున్నది. సెకండ్ గ్రేడ్ నూలు సప్లయి చేస్తూ మార్కెట్ రేటు కంటే పది పర్సెంటు ఎక్కువ రేటుకు సప్లయిచేస్తూ అక్కడి
12 noon జి.ఎమ్. ఇతర అధికారులు లక్షల డబ్బు కాజేస్తున్నారు. దానిమీద లెక్కవేస్తే ఆప్కో సంస్థ వారు యిప్పుడున్న 750 సొసైటీల నుండి సాలీనా 5 కోట్ల

రూపాయల కమీషను కొడుతున్నారు—ఈ ప్రైమరీ సొసైటీలను ముంచి—ఆప్కోలో జరుగుతున్న అన్యాయాలు—ఆప్కో ఛైర్మన్, మార్కెటింగ్ జనరల్ మేనేజరు నాసి రకము నూలు సప్లయిచేసి దానికికూడ మార్కెట్ కంటే పది పర్సెంట్ ఎక్కువ తీసుకుంటున్నారంటే, యిది చేనేత సహకార సంఘాలను బాగు చేయడం కాదు. వాటిని క్రుంగి కృశింపచేసి కార్మికులను నాశనంచేసే ఆలోచనను ఆప్కో చేస్తున్నది. ఫ్రీగా సొసైటీలు కొనుక్కునే దానికి వారికి చెల్లించవలసిన డబ్బు నెల రోజుల్లో చెల్లించే ఏర్పాటు చేయించండి. వారు మార్కెట్టులో ఏరేటు వుంటే ఆ రేటు ప్రకారము కొనుక్కుంటారు. ఒకవైపు నూలుకు సబ్సిడీ యివ్వాలని మేము అడుగుతుంటే మీరు సప్లయిచేసే నూలుకు మార్కెట్టు రేటుకంటే పది పర్సెంటు ఎక్కువ వేసుకుంటే ఏ విధంగా యీ ప్రభుత్వము కార్మికులను ఆదుకుంటుంది? రాష్ట్ర ప్రభుత్వము చేనేత కార్మికులకు సంబంధించిన అనేక విషయాలను మనస్సులో పెట్టుకొని అటు ఆప్కో సంస్థను సరిచేయవలసిన అవసరం వుంది, యిటు గ్రామాల్లో సొసైటీల క్రింద లేని నాలుగు లక్షల కార్మికులకు బి.సి. కార్పొరేషను ద్వారా డి.ఆర్.డి.ఎ. ద్వారా రు. 2,500/- లు అప్పు యిచ్చే కార్యక్రమాన్ని ఇంటర్డ్యూస్ చేయాలి. ఈవాళ మీ ప్రభుత్వానికి అనేక జిల్లాల్లో వున్న బేక్వర్డు క్లాసెస్ మద్దత్తు చెసిన దానిలో పెద్ద సెక్షను చేనేత పారిశ్రామికులు అనే విషయాన్ని ప్రభుత్వం మరిచిపోకూడదు. నేను అనేక జిల్లాలు తిరిగి చూశాను, యిటు తెలంగాణాలోగాని అటు ఆంధ్రాలోగాని, రాజమానులు ఎటు వున్నప్పటికీ, చేనేత కార్మికులు మాత్రము ఈ ప్రభుత్వాన్ని సమర్థించారు. దీనిలో అబద్ధం లేదు—ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు—చేనేత పారిశ్రామికులకు సంబంధించి ఆప్కోలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి, అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో వున్నవారిని ఆదుకోడానికి అఫిషియల్స్, నాన్ అఫీషియల్స్తో ఒక హై లెవెల్ కమిటీని వేసి కొంత అవగాహన చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పనులు చేసట్టడానికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను. దురదృష్టవశాత్తు, తాడిపత్రి, కర్నూలు, కడపలలో దాదాపు నాలుగుకోట్ల రూపాయల స్టాకు 9 నెలల నుండి పెండింగ్లో వుంది. ఇంతవరకు ఆప్కో లిఫ్ట్ చేయలేదు. మెమోరాండం యిచ్చాము. తాడిపత్రిలో బోగస్ మెంబరు షిప్ వుంది, మదరాసు నుండి తెచ్చి అమ్ముతున్నారని కంప్లైంటు యిచ్చారు. ఎవరు? రెస్పాన్సిబుల్ ఎం.ఎల్.ఎ. గారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చినప్పుడు, దానిమీద ఆర్.డి.ఓ. ఛైర్మన్గా, డిప్యూటీ డైరెక్టరు ఆఫ్ టెక్స్టయిల్ డెవలప్మెంటు కమీషనరు ఆఫీసునుండి ఒకరిని, అనంతపురముకు చెందిన అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ హ్యాండ్లూమ్స్తో సహా—ముగ్గురితో కమిటీని వేసి విచారణ జరుపమంటే—ఒక వైపు ఆ కమిటీ విచారణ జరుపుతుంటే, ఆ విచారణ చేయకూడదని ఆ ఎం. ఎల్. ఎ. గారి శిష్యుడు ఒకడు పోయి మీరు ఎందుకు విచారణ చేస్తున్నారు, మా ఎం.ఎల్.ఎ. వద్దు అన్నారని అడ్డుపడుతాడు. కార్మికులు అప్పటికే ఆకలితో మాడి వుంటున్నారు. తాడిపత్రికి చెందిన వేలాదిమంది కార్మికులపైన నీవు

చేసిన కంప్లైంటువల్ల 8 నెలల నుండి మాకు డబ్బులేదు. అడుక్కు తింటున్నాము, రిక్షాలు తొక్కుతున్నాము, మళ్ళీ వచ్చి ఎంక్వయిరీ వద్దు అంటున్నావా, ఒకవైపు కంప్లైంటు యిచ్చి మా కడుపులు మాడ్చావు, మరో వైపు ఎంక్వయిరీ పూర్తిగాకుండానే మా కడుపులు మాడుస్తావా అని ఆ కార్మికులందరు ఆ ఎం.ఎల్.ఎ. శిష్యుడు సూర్యనారాయణ రెడ్డి పైన తిరగబడ్డారు. ఆకలితో అలమటిస్తున్న తాడిపత్రి కార్మికులు—కోటి రూపాయల విలువైన జనతా చీరెలు, ధోవతులు, జనరల్ వెరైటీస్ 16 సొసైటీలలో అక్కడ పేరుకొని వున్నవి—ఆ విధంగా ఆ ఎం.ఎల్.ఎ. శిష్యుడిని అడ్డు పడతావా అని తరిమి వేస్తే, తరువాత వారిమీద ఆ సొసైటీల ప్రెసిడెంట్లు 16 మంది మీద 304 క్రింద, 324 క్రింద కేసులు పెడితే చేనేత పారిశ్రామికులకు చేసే న్యాయం ఏమిటి అని అడుగుతున్నాను. వాడికి దెబ్బలు తగలలేదు, అంగీ చినగలేదు, మరి అలాంటప్పుడు 307 క్రింద—ఎటెంప్ట్ టు మర్డర్ అని—పోలీసులు ఏ విధంగా కేసు పెట్టారు? 324 క్రింద ఏ విధంగా పెట్టారు. ఒక ఎం.ఎల్.ఏ. అధికారములో వుంటే యిష్టం వచ్చినట్లు పోలీసులచేత కేసులు పెట్టించడమేనా? పోలీసులచేత కేసులు పెట్టించిన తరువాత కూడ మేము చెప్పినట్లుగా వారిని అరెస్టు చేయడం లేదని, యివాళ సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేశారు. 16 మంది సొసైటీల అధ్యక్షులు తాడిపత్రిలో రాత్రిళ్ళు తమ యిండ్లలో పడుకోకుండా ఫియర్ కాంప్లెక్స్‌తో బయట తిరుగుతున్నారు. వారిలో కొంతమంది పోలీసులకు సరెండరు అయినారు. కొంతమంది యాంటిసిపేటరీ బెయిల్ తీసుకున్నప్పటికి కూడ అధికారములో వున్నవారు వారిని అనేక రకాల భయపెట్టి ఎందుకు చేస్తున్నారో వారికే అర్థం కావాలి. అక్కడ జరుగుతున్నటువంటి వాస్తవాన్ని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో వున్నటువంటి చేనేత కార్మికుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చిన్నచిన్న కార్యక్రమాలను ప్రవేశపెట్టింది వర్కుషెడ్స్ లాంటివి. అవికూడ సఫిషియంట్‌గా లేవు. ఆప్కో పరిస్థితిని సరిదిద్ది, ఆప్కో క్రింద లేని గ్రామీణ స్థాయిలో వున్న కార్మికులకు చిన్నచిన్న అప్పులు యిచ్చే సదుపాయం కల్పిస్తూ, బి.సి. కార్పొరేషను, డి.ఆర్.డి.ఎ. ద్వారా ఒక స్కీమును అమలుచేసి, 30 వేల రూపాయల గ్రూప్ యిన్స్యూరెన్సును పెట్టి, సబ్సిడీ ద్వారా నూలు, రంగులు, రసాయనాలు సప్లయిచేసి గవర్నమెంటు పరిధిలో వున్న యిన్‌స్టిట్యూట్స్‌లో రిజర్వేషను పెట్టి, జి.ఓ. యిచ్చి చిత్తశుద్ధితో అమలుచేస్తే చేనేత పారిశ్రామికులకు సరైన పని దొరుకుతుంది. ఆ విధంగా చేస్తే మనం అనుకున్న కనీస వేతనం—కుటుంబానికి 800 రూపాయలు—వచ్చే అవకాశం వుంటుంది. ఆప్కో క్రింద లేనివారికి కొనుగోలు మార్కెట్టు సదుపాయాలు కల్పించాలి. అటు కేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఫుడ్ కార్పొరేషను ఆఫ్ యిండియా లైన్స్‌లో టెక్స్‌టయిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే దానిని—కేంద్రం 50 కోట్లు, రాష్ట్రం 50 కోట్లు పెట్టి స్థాపించి నాన్ కో ఆపరేటివ్ సెక్టారులో వున్న వీవర్సును ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. ఈ రెజల్యూషనును మిత్రులందరు

ఆమోదించాలని—తెలుగు దేశము పార్టీలో వున్న సభ్యులందరికి చేనేత పారిశ్రామికుల సపోర్టు లభించింది కాబట్టి వారందరూ ఆమోదించాలని—కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా ! చేనేత పరిశ్రమ మన దేశములో, రాష్ట్రములో కూడా వ్యవసాయ పరిశ్రమ తరువాత అత్యధికమైనటువంటి శ్రామిక వర్గానికి జీవనోపాధి కల్పించే పరిశ్రమ అని నేను క్రొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. వ్యవసాయ రంగంలో వున్న వ్యవసాయ కూలీల దయానీయకమైనటువంటి పరిస్థితి గురించి చెప్పనక్కర లేదు. ఇప్పుడు సమయం లేదు. వారు ఎంత పేదవారుగా వుండి దేశములో వున్న దారిద్ర్య రేఖకు దిగువన వున్నారో వారితో దాదాపు తీసిపోకుండా చేనేత పరిశ్రమలో వున్న లక్షలాది కార్మికులు కూడా అదే విధంగా దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. హరిజన, గిరిజనులకు వున్న ప్రత్యేక సౌకర్యాల వల్ల కొన్ని ప్రాంతాలలో కొంత అభివృద్ధిని చూడగలుగుతున్నాము. కొంత. అది ఏ మాత్రము చెప్పుకోదగింది కాదు. సంతృప్తికరమైనటువంటిది కాదు. ఇంకా చాలా దూరం ప్రయాణం చేయాలి. కాని చేనేత పారిశ్రామికుల విషయంలో మనము తీసుకున్న శ్రద్ధ వల్ల కేటాయించిన డబ్బు వల్ల, ఏర్పాటు చేసిన నిర్మాణ వ్యవస్థ వల్ల డిపార్టుమెంటు కృషి వల్ల సాధించిన ఫలితం శూన్యం, దాదాపు శూన్యం తప్ప ఏ మాత్రము చెప్పుకోదగిన ప్రయోజనం లేదని మనవి చేస్తున్నాను. దానికి కారణం సహజంగా రాష్ట్ర ప్రభుత్వాలు అంటారు. రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి తక్షణ సౌకర్యాలు కల్పించడానికి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకొని పేదరికాన్ని తగ్గించడానికి చేనేతే కాదు, అన్ని వృత్తులకు సంబంధించినవారికి బియ్యం యివ్వడం, గుడ్డలు యివ్వడం, విద్యావైద్య సౌకర్యాలు కల్పించడం, స్కాలర్‌షిప్స్ యివ్వడం జరుగుతుంది. ఈ సంక్షేమ కార్యక్రమాల ప్రయత్నము వల్ల చేనేత పారిశ్రామికులకు కూడా మిగతా వర్గాల వారికి లభించిన విధంగానే కొంత లభిస్తుంది. కోటానుకోట్ల ప్రజలలో వారు భాగస్వాములే. అలాంటి కార్యక్రమాల వల్ల వారి దారిద్ర్యాన్ని కేవలం 5 పర్సెంటు మాత్రమే తగ్గించ గలుగుతాముగాని 95 పర్సెంటు దారిద్ర్యం యింకా వారిలో కూరుకుని వుంటుంది. దీనికి కేంద్ర ప్రభుత్వము యొక్క టెక్స్టయిల్ విధానమే ప్రధాన కారణం అని చెప్పడానికి నేను ఏ మాత్రము సంకోచించడం లేదు. ఇటీవల శ్రీ రాజీవ్‌గాంధీ గారు 12-10 p
ప్రధానమంత్రి అయిన తరువాత మొట్టమొదటసారిగా తాను భారతదేశంలో కొత్త టెక్స్టయిల్ విధాన్ని ప్రవేశ పెట్టి భారతదేశంయొక్క ఆర్థికవ్యవస్థ కొత్త పుంతలు త్రొక్కుతున్నానని ప్రగల్భాలు పలికారు. ఆ కాంగ్రెస్ పార్టీ నాయకులే అనేక సందర్భాలలో రెవ్యూచేసి, చర్చించి, పరిశీలించారు. కానీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి నరికొత్త టెక్స్టయిల్ విధానం సంపూర్ణంగా గుత్తపెట్టుబడిదారీ వర్గాల ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది కాని ఆ నూలుతో పనిచేసేటటువంటి ఆ నూలుతో [illegible]

అనేక బాధలు పడే శ్రామికులైన చేనేత పారిశ్రామికులకు ఏమీ ఉపయోగ పడడం లేదు. అది చేనేత పారిశ్రామికులపట్ల ఒక పెద్ద హానికరమైనది, ప్రమాదకరమైనది తప్ప ఏ మాత్రం ప్రయోజనకరమైనది కాదని రుజువు అయిందని మనవి చేస్తున్నాను. ఈ టెక్స్టయిల్ పరిశ్రమలలో ప్రధానంగా టెక్స్టయిల్ ఇండస్ట్రీ, పవర్‌లూమ్ ఇండస్ట్రీ, హ్యాండ్‌లూమ్ ఇండస్ట్రీ అని ఉన్నాయి. ఈ మూడింటిని సమన్వయం చేయాలని చెప్పారు. చెప్పి హ్యాండ్‌ల్యూమ్‌ను పవర్‌లూమ్‌ను టెక్స్టయిల్ ఇండస్ట్రీకి ముడిపెట్టారు. స్వాతంత్ర్యానంతరం టెక్స్టయిల్ ఇండస్ట్రీ పరిస్థితి చూస్తే గుత్తపారిశ్రామిక వేత్తలు లాభాలు సంపాదించుకున్నారు. ఈ సమస్యపైన పరిశోధన చేసిన చాలామంది నిపుణులు ఒక విషయం చెబుతున్నారు. గుత్త పెట్టుబడుదారులు రెండు వేల శాతం లాభాలు సంపాదించారని చెబుతున్నారు. టెక్స్టయిల్ ఇండస్ట్రీలోలాభాలుసంపాదించడమేకాకుండా నేసినగుడ్డనుఎగుమతిచేస్తున్నారు ఈదేశంలో గుడ్డ అమ్ముకొనడానికి మార్కెట్‌లేదట. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 1947లో మనిషి కట్టే తలసరి గుడ్డ 14 గజాలు. 40 సంవత్సరాల తరువాత ఇప్పుడు అది 12 గజాలకు దిగజారిపోయింది. 12 గజాలు కడుతున్నాము. ఎందుకు? కడుతున్నాము ? జనాభా పెరిగిపోయింది. గుడ్డ లేదా? గుడ్డ నేసేవాడు లేడా ప్రత్తి పండించే వాడు లేడా ? అన్నీ ఉన్నాయి కాని అల్లుని నోటిలో శని ఉంది. కేంద్ర ప్రభుత్వం నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో పారిశ్రామికుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బట్టను చౌక ధరకు తయారుచేయించే బాధ్యత నిర్వహించడం లేదు. అదేకాకుండా ప్రతి సంవత్సరం మనం ఎన్నో వేల బేళ్ళ నూలు ఎగుమతి చేయడంవల్ల ఎంతో గుడ్డ ఎగుమతి చేయడంవల్ల ప్రతి ఇండస్ట్రీయలిస్టు కోటీశ్వర్లుగా మారారు. వారు ప్రతి సంవత్సరం మధ్య ఆసియాకు ఎగుమతి చేసాము, ఆస్ట్రేలియాకు ఎగుమతి చేశాము, దానివల్ల తమకు ఎంతో నష్టం వచ్చిందని కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్నారు. ప్రతి సంవత్సరం కేంద్రప్రభుత్వంయొక్క బడ్జెటు చూస్తే తెలుస్తుంది. ఎక్స్‌పోర్టులో నష్టాలు వచ్చాయనిచెప్పి ప్రతిసంవత్సరం సెంట్రల్ గవర్నమెంటు బడ్జెట్‌లో వెయ్యి కోట్ల రూపాయల నుంచి 2 వేల కోట్ల రూపాయల వరకు ఎక్స్‌పోర్టు సబ్సిడీ అని గుత్త పెట్టుబడిదారులకు ఇస్తున్నారు. ఈ ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుంది. ఈనాడు నూలు ధరలు పెరిగాయి. 5 సంవత్స రాలలో 150 శాతం పెరుగుతుందా ? ప్రతి సంవత్సరానికి 10 శాతం ధరలు పెరుగుతున్నాయి, నిజమే. కాని 150 శాతం ఎలాగ పెరుగుతుంది ? రంగుల ధరలు 250 శాతం పెరిగింది. చేనేత పారిశ్రామికులకు గిట్టుబాటు అయిన ధరలకు నూలు, రంగులు సరఫరా చేయాలి. వస్త్రాలు అమ్మేవారు ఎవరు, వస్త్రానికి ధర చెల్లించేవారు ఎవరు, కొనేవారు ఎవరు - ఈ సమస్యలన్నీ ఉత్పన్నం అవుతున్నాయి. ఇదంతా సెంట్రల్ గవర్నమెంట్‌యొక్క ఈ టెక్స్టయిల్ విధానంవల్ల తప్ప ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఆదుకోవడానికి సబ్సిడైజ్డు ధరలకు కొనుకోలు చేయాలని చెప్పడం, నూలు, రంగులు సబ్సిడైజ్డు రేట్లకు సప్లయి చేయాలని చెప్పడం

వల్ల సబ్సిడీల ద్వారా దీనిని అరికట్టడం అసాధ్యమని మనవి చేస్తున్నాను. అన్నింటికీ సబ్సిడీ ఇస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వమే కాదు - ఎన్. టి. రామారావు గారి ప్రభుత్వమే కాదు - ఏ ప్రభుత్వం వచ్చినా కాని పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతూ ఉంటే ఈ దేశంలో సృష్టించిన సంపద నాశనం అయిపోతూ ఉంటే సబ్సిడీలద్వారా దీనిని అరికట్టడం అసాధ్యమని మనవి చేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంటుయొక్క టెక్స్టయిల్ విధానాన్ని మనం మార్పించాలి. కేంద్రప్రభుత్వం యొక్క యాజమాన్యంలో ఉన్నటువంటి మొత్తం టెక్స్టయిల్ పరిశ్రమను జాతీయం చేయాలి. ఇది సాధ్యం కాదని చెప్పవచ్చు. ఇంగ్లీషు వారు వచ్చినప్పటినుంచి మన దేశంలో ఏమైనా భారీ పరిశ్రమ ఉందంటే అది టెక్స్టయిల్ పరిశ్రమే. ఆ టెక్స్టయిల్ పరిశ్రమ మీద ఆధారపడిన కోట్లాది చేనేత పారిశ్రామికుల బ్రతుకులు బాగుపడాలంటే టెక్స్టయిల్ పరిశ్రమను జాతీయం చేయాలని మన రాష్ట్ర శాసనసభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేయాలని గౌరవనీయులైన శాసనసభ్యులను, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఇదివరకు రెండు, మూడు సార్లు తీర్మానం చేసాము. కాని ఈ ప్రభుత్వ హయాములో కూడా ఒక తీర్మానం చేసి పంపాలని కోరుతున్నాను. టెక్స్టయిల్ పరిశ్రమలో ధరలు పెరిగిపోతూ ఉండడంవల్ల ఇటు ప్రభుత్వానికి, సహకార సంఘాలకు, అటు చేనేతకార్మికులకు అనేక ఇబ్బందులు, ప్రతిబంధకాలు ఎదురౌతున్నాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు 250, 300 రూపాయల జీతం గిట్టుబాటు కావడం లేదు. ఈనాడు నెలకు కనీసం 1500 రూపాయలు జీతం వస్తే తప్ప వాడు, వాడి కుటుంబం బ్రతకలేదని అఖిల భారత లేబర్ ఎంప్లాయిమెంటుకు సంబంధించినవారు, కార్మిక నాయకులు నిర్ణయానికి వచ్చారు. ఈనాడు వారికి 250 రూపాయలు ఉంది. ఇటువంటి దయనీయమైన పరిస్థితినుంచి చేనేత పారిశ్రామికుడిని పైకి తీసుకొని రావడానికి సహకార సంఘాలు పెట్టాము. సహకార సంఘాలు 40 సంవత్సరాలు పని చేసాయి. సహకార సంఘాల పని విధానాన్ని మన అసెంబ్లీ కమిటీ కూడా ఎంక్వయిరీ చేసింది. సహకార సంఘాలు, అపెక్సు సొసైటీలువారు అభివృద్ధి చేసారు. వాళ్ళయొక్క పని విధానంలో మార్పు వచ్చింది, ఉత్పత్తిని పెంచుతున్నారు, ఉత్పత్తి చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇస్తున్నారు, వారిని రక్షిస్తున్నారు, వారికి సంక్షేమ కార్యక్రమాలు కలుగజేస్తున్నారు అని సాహసంతో గుండెమీద చేయి వేసుకొని చెప్పే పరిస్థితులలో లేమని మనవి చేస్తున్నాను. ఉన్న పరిస్థితి అర్థం చేసుకోవడం న్యాయం. ఏ మాత్రం దానిని మసిపూసి మారేడుకాయ చేయవలసిన అవసరం లేదు. ఈవేళ సహకార ఉద్యమం, చేనేత సహకార ఉద్యమం లంచగొండితనంతో పూర్తిగా మునిగిపోతున్నది. రోజురోజుకు దివాళా తీసిన తరువాత మీరు పైకి లేవనెత్తలేరు. నా నియోజకవర్గంలో సిరిసిల్ల పట్టణంలో చేనేత పారిశ్రామికులు 20, 30 వేల మంది ఉన్నారు. ఇక్కడే కాదు రాష్ట్రవ్యాపితంగా అలాగే ఉన్నారు. ఏ ప్రభుత్వం అయినా తమకు ఏమి చేసిందని అంటున్నారు. తాము బ్రతకలేమని అంటున్నారు. వారికి సౌకర్యాలు కావాలని అంటున్నారు.

ఆడవారు, మగవారు భిక్షాటన చేసుకొంటున్నారు. ఈనాడు ఎన్నో బోగస్ సహకార సంఘాలు ఉన్నాయి. మాస్టర్ వీవర్స్ అనేటటువంటి పెద్దచేతులలో ఎన్నో బోగస్ సహకార సంఘాలు ఉన్నాయి. ఒకటి కాదు, పరమేశ్వరునికి ఎన్ని పేర్లు ఉన్నాయో అన్ని పేర్లతో సహకార సంఘాలు పెట్టుకున్నారు. వాటిని ఎమాల్గమేట్ చేసారు, వాటిని తగ్గించారు. అయినా ఈనాటికీ నూటికి 99 బోగస్ సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో పంపల కోట్ల రూపాయలు బినామీగా తీసుకున్నారు. కార్మికుల పేరున తీసుకున్నారు. ఒక్క కార్మికుని కుటుంబానికి ఇవ్వలేదు. వారందరూ బాగుపడి ధనవంతులుగా మారిపోయి నాయకులుగా మారిపోయి ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టుకొని గెలిచే విధంగా మారిపోయారు. ఈ విధంగా చేనేత పారిశ్రామికులను సర్వదోపిడి చేస్తున్నారు. రిబేటు అంతా కార్మికులకు రావడం లేదు. ఇటీవల చౌకగా ఇచ్చే చీరలు, దోవతులు కూడా నేస్తున్నారని తెలిసింది. దేవతా వస్త్రాలుగా తయారు చేసి ఏ మాత్రం దానిమీద పెట్టుబడి పెట్టకుండా సరైన పద్ధతిలో నేయకుండా దోపిడీ చేసారు. అదేకాకుండా పవర్‌లూమ్‌పైన తయారు చేసిన బట్టలమీద చేనేతవని ముద్రవేసి లక్షల రూపాయలు సంపాదించారు. వీటిని అరికట్టడంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఓడిపోయింది. ఇదివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేతకాక చేయలేదు. ఈ ప్రభుత్వం కూడా అనేక వాగ్దానాలు చేసి ఈ రంగంలో ఏమీ చేయలేకపోయింది. ఈ రంగంలో అదే అధికారులను, అదే ఉద్యోగస్థులను, అదే డిపార్టుమెంటును, అదే పద్ధతులలో సహకార సంఘాల అధ్యక్షులను, అపెక్సు నాయకులను ఉంచి పోషించడంవల్ల సహకార ఉద్యమాన్ని సర్వ
2-20 p m. నాశనం చేసే పరిస్థితికి వచ్చిందని మనవి చేస్తున్నాను. కేంద్రంతో పోరాడుదాం - ఈ దేశంలో అది తప్ప ఇంకొక పరిష్కారం లేదు. మేము అతివాద పార్టీల తరఫున పది లక్షల మందితో ఢిల్లీలో జరిపిన ప్రదర్శనలో చేనేత పారిశ్రామికుల బ్రతుకులు బాగు చేయాలని చెప్పాము. ఈ దేశంలో ప్రముఖులు, ప్రభుత్వము దీనిని సీరియస్‌గా తీసుకుంటారో లేదో గానీ అది తప్ప మార్గం లేదు. ఈనాడు వారిని దోపిడీ చేస్తున్న అధికారులను మార్చడానికి ప్రయత్నం చేస్తుందా ప్రభుత్వం అంటే చేయడం లేదు. ఇంకా పోస్టుమార్టం చేస్తున్నాము గానీ చేనేత పరిశ్రమకు నిజమైన సహాయం చేయడం లేదు. ఇటువంటి నిస్సహాయ పరిస్థితిలో ఈనాడు చేనేత పరిశ్రమ పూర్తిగా మునిగిపోయింది. నాకు ఆశ ఏమీ కనిపించడం లేదు. ముఖ్యమంత్రి గారు విప్లవాత్మకమైన మార్పులు, పెద్ద ఎత్తున ఎన్నో మార్పులు చేస్తాము అంటారు. కానీ పరిమితమైన మార్పులు అయినా కనీసం చెయ్యాలి. గిట్టుబాటు ధరలు ఇచ్చి సరైన పద్ధతిలో వారిని ఆదుకోవాలి. సరైన పద్ధతిలో ఆప్కో పనిచేస్తున్నదా అంటే అది ఇంకా చెడిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఆ పరిస్థితి, రాష్ట్ర ప్రభుత్వం చూడబోతే ఈ దుస్థితిలోను ఉన్నాయి. చేనేత పరిశ్రమ వారు ఉద్యమాలు చేస్తే తప్ప ఈ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వారి సమస్యలు పరిష్కరించే పరిస్థితిలో లేవని, మా పార్టీ తరఫున పునరుద్ఘాటన చేస్తున్నాను.

శ్రీ ఎ. రాఘవరెడ్డి :—అధ్యక్షా : ఈ చేనేత పరిశ్రమ పరిస్థితి ఎంతో దీనావస్థలో ఉంది. గత నాలుగు నెలల క్రింద రూ. 140 ఉన్న నూలు ధర ఒక్కసారి రూ. 212 కు పెరిగింది. నూలు ధర పెరిగింది, బట్ట ధర తగ్గింది. అందువల్ల మాస్టర్ వీవర్స్ ఇచ్చే కూలీ తగ్గించారు. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము డి.ఆర్.డి.ఏ. క్రింద గ్రామీణ జనాభాను దారిద్ర్య రేఖకు పైకి తేవడానికి సహాయం చేస్తున్నారు గానీ చేనేత వారికి వస్తున్న సహాయం ఏమీ లేకపోగా వారు దారిద్ర్య రేఖకు ఇంకా క్రిందికి పోతున్నారు. దీనికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం యొక్క జౌళి విధానం. ఇటీవల వచ్చిన నూతన జౌళి విధానం వారిని ఇంకా క్రిందికి జార్చింది. మోడర్నైజేషన్ చేయడానికి, కృత్రిమ నూలు దిగుమతి చేసుకోడానికి సబ్సిడీ ఇచ్చింది. ఆ కృత్రిమ బట్ట తయారుచేసే లోపల ఈ చేనేత రంగం నష్టాలపడే పరిస్థితి వచ్చింది. ఈ నూతన జౌళి విధానంలో వారికి ఇచ్చిన సౌకర్యాల గురించి ఇందాక శ్రీరాములుగారు చెప్పారు. 600 కోట్ల రూపాయలు సబ్సిడీ క్రింద టెక్స్టైల్ రంగానికి ఇస్తున్నారు. చేనేత రంగానికి ఏమీ ఇవ్వడం లేదు, ఇచ్చింది కూడా మధ్య దళారీలకు పోతున్నది అని చెప్పారు. దీనిని ఎట్లా పరిష్కరించాలి ? ప్రభుత్వం ఆప్కో గురించి చెపుతున్నది. జనతా ధోతులు మీకు ఇస్తున్నాము అని అంటున్నది. ఇవి ఇదివరలో మిల్లులకు ఇచ్చారు. మిల్లుల వారు మాకు నష్టం వస్తున్నదని రెఫ్యూజ్ చేసిన తరువాత చేనేత రంగానికి ఇచ్చారు. జనతా ధోతులు, చీరలు లెక్కలు తీస్తే తెలుస్తుంది. ఎంత ధర అవుతుంది, ఎంత కూలి అవుతుంది. టెక్నికల్ అసిస్టెంట్స్ వెళ్లి పోగులు తక్కువ ఉన్నాయి అంటూ అభ్యంతరాలు చెప్పి, వారి మామూళ్ళు ఇస్తే ఊరుకుంటారు. ఇదివరకు ఉన్న సొసైటీల పరిస్థితి చూస్తే చేనేత రంగంలో వున్న వారిలో నూటికి 30 మందికి కూడా కోపరేటివ్ సొసైటీల్లో సభ్యత్వం లేవు. వేరే వృత్తులలో ఉంటూ ఈ సహకార సంఘాలలో సభ్యత్వం కలిగి ఉన్నారు. నేత పనివారికి సహకార సంఘాలు లేవు. రెండు మూడు రకాల చేనేత పనివారు వున్నారు. స్వంత నూలుతో చేసే వారు, మాస్టర్ వీవర్స్ నుంచి తీసుకుని నేసే వారు, సొసైటీల క్రింద నేసేవారు వున్నారు. ఒక్కొక్క సొసైటీలో వెయ్యి మంది వున్నా వందమందికి కూడా పని చూపించడం లేదు. ఆప్కో ఆర్డర్ ఇచ్చినవి ఎందుకు తీసుకోవడం లేదని అడిగితే, ఒక సొసైటీ పోగులు తక్కువ వున్నాయి అని అంటూ, ఇంకొక సొసైటీ నేను చెప్పిన దానికంటే ఎక్కువ నేశావు అనీ చెపుతున్నారు. 140 రూపాయల ధరపెట్టి నూలు తెచ్చి నేసింది జూన్ నుంచి అక్టోబర్ వరకు కొనకపోతే ఎలా అంటూ అడుగుతున్నారు. భార్య భర్తా కలిసి నేస్తే రు.300రు.400కంటే ఎక్కువ రావడం లేదు. పాలిస్టర్ నేస్తే ఎక్కువ వస్తుంది తప్ప ఈ కాటన్‌లో రు. 300 వస్తున్న వారే ఎక్కువ వున్నారు. మజూరీలు తగ్గించారు. ప్రభుత్వం డి. ఆర్. డి. ఏ. ద్వారా కూడా వారికి ఏ సౌకర్యాలు కల్పించడం లేదు. అప్పులు ఇస్తున్నాము, ఇళ్లు ఇస్తున్నాము అని అంటున్నారు. వారికి ఇచ్చే ఇళ్లు చాలా తక్కువసంఖ్యలో వున్నాయి. ప్రభుత్వం గ్రామీణులకు ఇచ్చే ఇళ్లు చేనేత పారిశ్రామికులకు

సరిపోవడం లేదు. వారు నివశించడానికే కాకుండా మగ్గం పెట్టుకోవడానికి కూడా చోటు ఉండాలి. ఆ విధంగా వారికి సరిపడేటట్లుగా ఇళ్లునిర్మించి
12-30 p.m. ఇవ్వండి. రెండవది వారికి మగ్గం కొరకు అప్పు ఇవ్వండి. శివది రాజేశ్వరరావు గారు చెప్పినట్లు కేంద్ర ప్రభుత్వం జౌళి విధానంవల్ల మిల్లు యజమానులు కోటీశ్వరులు అవుతున్నారు. చేనేత కార్మికులు దెబ్బతింటున్నారు. కనుక చేనేత కార్మికులు బాగుపడడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని వీరికి తినడానికి అవకాశం కల్పించండి. మరియు మీరు ప్రభుత్వానికి, ఆర్. టి. సి.కి కార్పొరేషన్స్‌కు యే బట్ట అవసరం ఉంటుందో నిర్ణయించి ఆ బట్టను ఈ చేనేత సహకార సంఘాల ద్వారా సప్లయి అయేటట్లు చూసి కొనుగోలు చేస్తే చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించినవారు అవుతారు. మన రాష్ట్రంలో నేత నేసే వారు చాలా మంది ఉన్నారు. వారికి మగ్గానికి కావలసిన అప్పు, మరియు వారికి సప్లయి చేసే నూలు, రంగులు, పనిముట్లు సబ్సిడైజ్ రేటుకు యివ్వండి. అప్పుడు వారి సమస్యలు పరిష్కారం అవుతాయి. మరియు ఈ మధ్య దళారీలను ఎవాయిడ్ చేస్తే కొంతవరకు ఈ చేనేత కార్మికులకు ఉపయోగం ఉంటుంది. జనతా బట్టలు పేరుమీద క్రొత్త ఆర్డరు ఇచ్చినారు. దానివల్ల యీ సేల్ లేకుండా పోయింది. దీనివల్ల యీ సొసైటీలకు యిబ్బంది కలిగి చేనేత కార్మికులకు పని లేకుండా పోయింది. కనుక వీరు తయారుచేసే బట్ట యీ సొసైటీల ద్వారా ప్రభుత్వం తీసుకుంటే యెక్కువ ఉపయోగంగా ఉంటుందని సూచిస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :— ఈనాడు రాష్ట్రంలో ప్రధానమైన పరిశ్రమ వ్యవసాయం అనుకున్నప్పుడు రెండవది చేనేత పరిశ్రమ అన్న విషయం నిర్వివాదమైన అంశం. ఇతర వృత్తులు ఉన్నాయంటే అవి ఒకరుచేసే పరిస్థితి ఉంది. కాని యీ చేనేత వృత్తి భార్యా బిడ్డలు అందరూ కలసి చేస్తేనే కాని కాదు. వీరందరూ కలసి పని చేస్తే రోజుకు రూ. 15 లు కూడా రాని పరిస్థితి ఉంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఈ చేనేత పారిశ్రామికుల యిబ్బందులు. తీర్చడానికి ఒక ప్రత్యేకమైన కార్పొరేషన్‌ను యేర్పాటు చేయడం అవసరం అని మనవి చేస్తున్నాను. నేను యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో చేనేత కార్మికులు ఇతర రాష్ట్రాలలో తయారయ్యే బట్టల అమ్మకంపైన కంపీట్ చేయలేకపోతున్నారు. ఆ విధంగా వారు కంపీట్ చేయుడానికి వీరికి ఆధునీకరమైన మగ్గాలు సప్లయి చేయాలి. మరియు యితర కుల వృత్తుల వారికి యే విధంగా అనేక రాయితీలు యిస్తున్నామో అదే విధంగా యీ చేనేత కార్మికులకు కూడా యివ్వాలని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వెనుకబడిన వర్గం వారికి ప్రాధాన్యం యిస్తామని చెప్పినారు. కనుక వీరికి ప్రాధాన్యం యిచ్చి, ఈ చేనేత కార్మికులకు సప్లయి చేసే నూలు, రంగులు, కెమికల్స్ సబ్సిడైజ్డ్ రేట్స్ మీద యివ్వాలని కోరుతున్నాను. తర్వాత ముఖ్యమైన విషయం యేమిటంటే ఈ ఆప్కోలో చాలా వరకు అవినీతి జాగ్రత్త

పెరిగిపోయింది. అందువల్ల ఈ చేనేత కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ చేనేత కార్మికులు తయారుచేసే బట్ట ప్రభుత్వం కొనుగోలు చేయడం చాలా అవసరం. కొన్ని లక్షల మీటర్లు యితర కార్పొరేషన్ నుంచి కొనడం జరుగుతోంది. అట్లా కాకుండా ప్రభుత్వం స్కూలు పిల్లలకు, ప్రభుత్వోద్యోగులకు, సప్లయి చేసే బట్ట ఈ చేనేత కార్మికులు తయారు చేసే వస్త్రాలు కొనుగోలు చేసి వారికి సప్లయి చేసినట్లయితే ఈ చేనేత కార్మికులకు ఉపాధి కల్గించిన వారు అవుతారు. మరియు ఈ చేనేత కార్మికులకు హవుసింగ్ సమస్య వుంది. వీరికి ఇళ్ళు నిర్మాణం చేసేటప్పుడు ఒక ప్రత్యేకమైన టైపుతో అంటే వారు మగ్గం నేసుకోవడానికి, నివశించడానికి అనువుగా ఇళ్ళ నిర్మాణం జరగాలి. ముఖ్యంగా ఈ చేనేత కార్మికులకు ఇన్సూరెన్స్ పధకం సదుపాయం కూడా వర్తింపచేయాలి. వీరిలో 60, 65 సంవత్సరాలు వయస్సు ఉండి వృద్ధాప్యం వచ్చిన వారికి వృద్ధాప్యపు పెన్షన్ యిచ్చే యేర్పాటు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా! మిత్రులు శ్రీరాములుగారు, జైపాల్ గారు, ఇంద్రసేనారెడ్డి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ ఈ తీర్మానానికి నేను ఒక సవరణ చివరలో ప్రవేశపెడుతున్నాను. మిత్రులు అంగీకరిస్తారనుకుంటున్నాను. ఈ సవరణ ఈ తీర్మానానికి క్రింద ఉంటుంది. 12-40 p.m.

**"Further, it recommends to move the Central Government to nationalise Textile Industry in the Country without compensation."**

ఈ విధంగా ఒక సవరణ సూచిస్తున్నాను. చేనేత కార్మికులయొక్క దుస్థితి మన అందరికి తెలియనిది కాదు. ఏదో రకంగా వారికి కొస్త ప్రయోజనకరంగా ఉండే కార్యక్రమాలు చేపడుతూ ఉంటే వాటిని కాదనే వారు ఎవరూ లేరు. కానీ అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లుగా వుంది. వారికి అమలు చేయడానికి చట్టాలు ఉన్నాయి కాని అవి అమలు జరగడం లేదు. కేంద్ర ప్రభుత్వ పారిశ్రామికా విధానంలో భాగంగా జౌళి పరిశ్రమకు సంబంధించిన విధానంలో లోపము ఉంది, ఈ చట్టము గుత్త పెట్టుబడిదార్లకు లాభము కలిగే విధంగా సామాన్య చేనేత కార్మికుడు బలిఅయ్యే విధంగా ఉంది.

దేశములో ఉన్నటువంటి మిల్లులన్నింటిని జాతీయం చేయాలి. ఆ విధంగా డిమాండు చేస్తూ తక్షణమే చేయవలసిన విధానం. తీర్మానం ప్రతిపాదించిన వారు కోరినదేమిటంటే 100 కోట్ల రూపాయల పెట్టుబడితో హేండ్‌లూమ్ కార్పొరేషను ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయాలని కోరినారు. ఇందులో సగము పెట్టుబడి అంటే 50 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వము మిగతా సగము పెట్టుబడి 50 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము పెట్టాలి అని కోరినారు. మన రాష్ట్రములో ఉన్నటువంటి ఆప్కో, ఇతర [illegible] కార్మికులకు న్యాయం జరిగేటట్లు లేదు. ఈ కార్పొరేషను మన రాష్ట్ర [illegible] 50 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినట్లయితే [illegible] రాష్ట్ర ప్రభుత్వము ఉంటుంది. [illegible] కార్పొరేషను ఉన్నప్పటికి [illegible]

నేను పూర్తిగా బలపరుస్తున్నాను. కాని మన రాష్ట్రములో చేనేత కార్మికులు పడే యిబ్బందులకు పరిష్కారము ఎక్కడ ఉంది? కేంద్ర ప్రభుత్వము చేసిన టువంటి చట్టము సరిగా అమలు కావడం లేదు. క్రొత్తగా చట్టాలు రావలసిన అవసరం ఉందా? ఉన్న చట్టము సక్రమంగా అమలు జరుగుతున్నదా? ఉన్న స్కీమ్సు దుర్వినియోగం అవుతున్నాయి. మనం కేంద్ర ప్రభుత్వాన్ని రెండు విషయాలు గురించి డిమాండు చేస్తున్నాము. టెక్స్టైల్ పరిశ్రమ జాతీయం చేయాలని రెండవది హాండులూము కార్పొరేషను ఏర్పాటు చేయడానికి 50 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. చేనేత కార్మికులకు నూలు చౌకగా సప్లయి చేసే విధము గురించి ఉన్నటువంటి చట్టము సరిగా అమలు జరుగుతున్నదా? అవి సరిగా అమలు జరిగేటట్లు చూడాలి. కేంద్ర ప్రభుత్వము యొక్క ఆదేశాలు ప్రకారం 50 శాతము యారన్ మిల్సుకు సప్లయి చేయాలని, 50 శాతము నూలు చేనేత కార్మికులకు సప్లయి చేయాలని ఉంది. కాని చేనేత కార్మికులకు వారు నూలు సప్లయి చేయడం లేదు. ఈ విధంగా రెండు రకాలు. నూలు తయారు చేయాలి. మిల్సుకు సప్లయి చేయవలసిన నూలు చేస్తున్నారు కాని చేనేత కార్మికులకు సప్లయిచేసే నూలు 10 శాతము కూడా వారు తయారు చేయడంలేదు. కేంద్ర ప్రభుత్వం యొక్క చట్టాన్ని అమలు జరుపవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వము మీద ఉంది. మన రాష్ట్రములో ఉన్నటువంటి స్పిన్నింగు మిల్సు యజమానులు పెద్ద పెద్ద రాజకీయనాయకులు, యం. పీలు ఎం. ఎల్. ఏలు, పాత మినిష్టర్సు, క్రొత్త మినిష్టర్సు ఉన్నారు. స్పిన్నింగు మిల్సుకు ఈ విధంగా బలిష్టమైన కోటీశ్వరులు యజమానులుగా ఉన్నారు. కలెక్టరు అమలు చేయించలేడు. పోలీసు ఆఫీసరు అమలు చేయించలేడు. టెక్స్టైల్స్ ఆఫీసర్సు ఏమిటని అడగరు. ఇప్పుడైనా ముఖ్యమంత్రిగారు ధైర్యము చేస్తారని అనుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వము 50 శాతము పెట్టుబడి అన్నప్పుడు లూము యారన్ ఉత్పత్తిచేసే విధానాన్ని మెరుగు పరచినట్లయితే చేనేత కార్మికులకు ఉపయోగంగా ఉంటుంది. అప్పుడు వారికి నూలు చౌకగా సప్లయి చేసే అవకాశం వుంటుంది. పెట్టుబడిదారులు ప్రతిక నేర్చినవారు, తెలివి కలిగిన వారు కాబట్టి వారి తప్పులు కప్పిపుచ్చుకొన గలుగుతున్నారు. వారి చేత నూలు ఉత్పత్తి చేయించుదాము అనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి ఉన్నట్లు కనపడడము లేదు. మార్కెట్లో ఉన్నటువంటి డిమాండును బట్టి చేనేత కార్మికులకు నూలు తయారు చేయించాలి. బెదిరించి ఏదైనా చేయిస్తారా అంటే మంత్రిగారు మాట్లాడకుండా కూర్చొని ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ చట్టము ప్రకారం స్పిన్నింగు మిల్సు యజమానులు మీద నూలు తయారు చేయనందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. వారి మగ్గాలకు నూలు సప్లయిచేసే విధానం ఉన్నటువంటి చట్టాన్ని గట్టిగా అమలు చేయాలి. క్రొత్త చట్టాలు అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయండి. మీరు స్పిన్నింగు మిల్లు యజమానుల మీద దయాదాక్షిణ్యాలు చూపకండి. వారికి సబ్సిడీ, రిబేటులు ఇస్తున్నారు. అవి

చేనేత కార్మికులకు పోతున్నాయా నిజంగా? మధ్యదళారీలకు అందుతున్నవి. ఇస్తున్నటువంటి రిబేటు 20 పర్సెంటు మధ్యదళారీలు మింగేస్తున్నారు. ఒక వైపున చేనేత కార్మికులు వీదిన పడుతూ ఉంటే- మరొక వైపున మాస్టరు వీవర్సు, బోగస్ సొసైటీలు పెరిగిపోతున్నవి. ఇందులో రుగ్మతలు పెరుగుతున్నవి. కాని ప్రభుత్వము చూస్తూ కూర్చొని ఉంది. చేనేత కార్మికులకు చేతినిండా పని ఉండాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వము దగ్గర ఆయుధము ఉంది. 95 లక్షల వరకు గ్రీన్ కార్డు హోల్డర్సు ఉన్నారు. అంటే ఒక కోటి లోపు అన్నమాట. జనతా చీరలు, జనతా ధోవతులు గురించి పంచుతున్న విధానం చేనేత కార్మికులకు ఒక విధంగా చేస్తే ఉపయోగం అవుతుంది. మధ్య దళారీలు లేకుండా, వారు బిజినెస్ చేయకుండా మీరు నిర్ణయించిన రేటుకు వీరి చేత అమ్మించండి. చేనేత కార్మికులకు చేనేత చీరలు, చేనేత ధోవతులు నేయించే కూలి 14రూపాయలు ఇస్తున్నారు. కాని వారికి 9 రూపాయలు కూడా రావడం లేదు అని వింటున్నాము. మీరు కనుక ఆ ఆయుధాన్ని ఉపయోగించినట్లయితే చేనేత కార్మికులు ఉపయోగపడడానికి వీలు ఉంటుంది. బోగస్ సొసైటీస్ గురించి ఇందాక రాజేశ్వరరావుగారు చెప్పారు. ప్రధాన మంత్రి తిన్నాడు, నేను తింటే అనే పరిస్థితికి వచ్చారు. చేనేత రంగములో అధికారులు, అనధికారులు కూడా వున్నారు. వరంగల్లు జిల్లాలో మూడు కోట్ల రూపాయల వరకు దిగమింగారు. దీని మీద తిన్న వారినే విచారణకు వేస్తే వారు నిజాన్ని బయటకు రానివ్వకుండా అసలు కారణాలు తెలియనివ్వకుండా చూస్తున్నారు. ఈ విధంగా చూసినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఎంత దుర్వినియోగం అయిందో ఊహించండి. రిబేటు విషయంలో దుర్వినియోగం అవుతున్నది. సబ్సిడీ, రిబేటు చేనేత కార్మికులకు సక్రమంగా అందేటట్లు చూడవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు యాంత్రికాభివృద్ధి, సాంకేతిక నిపుణత బాగా పెరుగుతున్నది. 12-50 p.m.
ఈ పరిస్థితులలో, వెనుకటి మాదిరిగానే చేనేత కార్మికుణ్ణి వుంచే పద్ధతిలో పెట్టడం పనికిరాదు. వారియొక్క మగ్గాలను ఆధునీకరణం చేయాలి. అందుకు వీలైన సహాయం అందించాలి. అవసరమయితే ప్రతివాడికి అంటే ప్రతి మర మగ్గానికి సహాయం అందేలా చూడాలి. అతను వుండడానికి ఇండ్లు, పిల్లలకు విద్యా వసతులుండాలి. ముఖ్యంగా మాస్టర్ వీవర్సును, మధ్య దళారీలను తొలగించాలి. అలాంటి సహాయక చర్యలు తీసుకొనడం ఎంతయినా అవసరం. ఇవన్ని కావాలంటే ఒక ఏజెన్సీ ద్వారా డబ్బుల సహాయం అందజేయాలి. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, నా సవరణను బలపరచవలెనని కోరుతున్నాను.

డా. ఎస్. చంద్రమౌళి :— అధ్యక్షా! చేనేత పారిశ్రామికులకు సంబంధించిన ఈ రెజల్యూషన్‌ను గౌరవ సభ్యులు శ్రీరాములుగారు ప్రవేశపెట్టినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా మానవ సమాజానికి వస్త్రధారణ చేసి నాగరిక సమాజానికి తోడ్పడే చేనేత కార్మికుల పరిస్థితి

చాలా దయనీయంగా, ఆందోళనకరంగా వుంది. ఈ విషయం అందరికి తెలుసు. దీన్ని గమనించవలసిన అవసరం వుంది. ఏ ఏడుకు ఆ ఏడు ఈ నేత కార్మికులు ఆందోళనకు గురి కావడం గమనించాలి. దేశంలో వ్యవసాయం తర్వాత రెండవది చేనేత పరిశ్రమ. మన రాష్ట్రములో 30 లక్షల చేనేత కార్మికులు 6 లక్షల మగ్గాలపైన ఆధారపడి జీవిస్తున్నారు. ఈ రంగాన్ని ఎంతవరకయినా పోషించవలసిన అవసరం వుంది. వీరి సంక్షోభాన్ని ఎదుర్కోడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలు కూడా ఆందోళనకు, అలజడికి కారణం అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వము యొక్క జౌళి విధానం వల్ల పెద్ద పెద్ద మిల్లు యజమానులకు, పవర్‌లూమ్స్‌కు మంచి ప్రయోజనం కలిగినట్లు కనబడుతున్నది. అయితే ఈ చేతి మగ్గాలకు ఏ మాత్రం ప్రయోజనం లేదనేది నిర్వివాదాంశం. దీన్ని బాగు చేయడానికి కేంద్ర ప్రభుత్వము వారు అనేక కమీషన్లను వేశారు. అశోక్‌మెహతా కమీషన్, శివరామన్ కమిటీ, మెహాలనాభీ కమీషన్ మున్నగునవి వేశారు. ఈ కమీషన్లు ఎప్పటికప్పుడు వీళ్ల యొక్క పరిస్థితులను గమనించి ఏవిధంగా వీళ్లను ఆదుకోవాలో సూచనలు చేస్తూ, రెకమెండేషన్స్ ఇస్తూనే వున్నాయి. కాని అమలులో విఫలం కావడం అనేక ఉదాహరణలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వములో వున్న అధికారులు జాగ్రత్త తీసుకోకపోవడం ఇందుకు మూల కారణమని నమ్ముతున్నాను. భారత దేశానికి దాదాపు వెయ్యి కోట్ల గజాల గుడ్డ ప్రతి సంవత్సరం అవసరమవుతున్నది. దాన్ని తయారు చేయడానికి మూడు రంగాలు (1) మిల్లులు (2) పవర్‌లూమ్స్ (3) చేనేత పరిశ్రమ. చేనేత సహకార సంఘాలు ఒక కుటుంబ సంఘాలుగా తయారయ్యాయి. ఇది పోవాలంటే కట్టుదిట్టమైన చర్యలు గైకొనాలి. కేంద్ర ప్రభుత్వము దీన్ని ఆలోచించకుండా వుంది. దీనిఫలితంగా పెట్టుబడిదారులు కోర్టుకు వెళ్ళి స్టేలు తెచ్చారు. వాటిని కేంద్ర ప్రభుత్వము ఏమి చేయులేని పరిస్థితిలో వుంది.

రంగు చీరెలుగాని, దోవతులుగాని చేనేత పరిశ్రమకు కేటాయించాలని వారికి మంచి ఉపాధి కల్పించాలని ఎప్పటికప్పుడు ప్రకాశంగారు వున్నప్పటి నుండి ఆలోచన చేసి ఆచరణలో పెట్టాలని అంటున్నాము. అయితే కేంద్ర ప్రభుత్వ కేటాయింపుల ప్రకారం పవర్‌లూంలు, మిల్లులు మేలు పడ్డాయి. అవి చేనేత కార్మికుని పొట్టను కొట్టాయి.

ఈ విషయంలో, మన రాష్ట్ర పరిధి చూచినట్లయితే, మన ప్రభుత్వం అనేక రకాలుగా ఈ వృత్తి వారికి ఏ విధంగా రక్షణ కలుగజేయాలి, ఎట్లా వీళ్లను ఆర్థికంగా మెరుగుపరచాలి అనేది ఎప్పటికప్పుడు గమనిస్తూ, భరత్ ప్రసాద్ కమీషన్ చేసిన సూచనలు అమలు చేయడం జరిగింది. వీరిని బాగు చేయాలనే ఉద్దేశముతో కోపరేటివ్ సొసైటీలలో మెంబర్లుగా చేర్పించి, సొసైటీలకు రక్షణ కల్పించాలనే అభిప్రాయం బలపడింది. సొసైటీ ఏర్పాటు చేశారు. దాదాపు 7 వేల పైచిలుకు సొసైటీలలో ప్రతినిధులు నీతి-నిజాయితీకి

తిలోదకాలు వదలి, అవి వారి యొక్క సంస్థలుగా, వారియొక్క కుటుంబ సంఘాలుగా మలచుకోవడంవల్ల నేత కార్మికులు సంక్షోభానికి గురి కావడం జరిగింది. ముఖ్యంగా సొసైటీలలో అనేక రకాలవారిని మెంబర్లుగా చేర్చుకోవడం, వారు షేర్ కాపిటల్ కట్టినట్లు చూపడం, దానికి పది రెట్లు లోను తీసుకోవడం, బినామీ పేర్లతో గుడ్డ నేసినట్లుగా బయటి నుండి గుడ్డ కోనడం, సొసైటీలో ఉత్పత్తి అయినట్లుగా ఆప్కోకు అమ్మడం, వచ్చిన రిబేటును, సబ్సిడీని దుర్వినియోగం చేసి, కొంపరు మాత్రమే పెద్దగా లాభ పడుతున్నారు. దీనిని తెలుసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. సొసైటీలకు సంబంధించినంతవరకు అధికారులు కూడా సొసైటీల ప్రెసిడెంట్లతో డైరెక్టర్లతో కలిసిపోయి, వారికి, ఏ విధంగా అక్రమంగా ప్రభుత్వము నుండి లాగాలో సలహాలు ఇస్తూ, వచ్చిన డబ్బులో సగం వారు సగము వీరు పంచు కోవడం గమనించాలని కోరుతున్నాను.

ఒంగోలు చేనేత సహకార సంఘాలలో బోగస్ మెంబర్లను చేర్చు కొంటున్నారు. అసలువాళ్ళను చేర్చుకోవడం లేదు. వీటిపైన ఎన్నో రెప్రెజెంటేషన్స్ యిచ్చినా విచారణ చేయడం లేదు. అదే విధంగా, రిబేటు రావాలంటే 3 లక్షల టర్నోవర్ వుండాలి. ఆ విధంగా టర్నోవర్ వున్నట్లుగా చూపి రిబేటు కాజేయడం, వర్కింగ్ కాపిటల్ లేకుండా, మగ్గాలు లేకుండా గుడ్డ తయారు చేయకుండా రిబేటు పొందడం అధికారుల మద్ధతుతో జరుగుచున్నది.

తెలుగుదేశం ప్రభుత్వము వచ్చిన తరువాత చేనేత వృత్తివారికి ఉపాధి కల్పించాలని, ప్రజలకు చౌక ధరల వస్త్రాలు ఇప్పించాలని గొప్ప ఆదర్శ భావంతో జనతా వస్త్రాలను చేనేత రంగానికి తయారు చేయాలని ఏర్పాటు చేస్తే, అది కొంత మంది స్వప్రయోజనాలకు బలయిపోయింది. నేసే వాడు లాభపడలేదు, చాకిరి మాత్రం చేశాడు. ఈ విధంగా సరియైన పద్ధతిలో వ్యవహరించకపోవడం అందరికి తెలుసు. ఫలాని సొసైటీ ఫలాని ఫలాని గుడ్డలు ఇంత క్వాంటిటీలో తయారు చేయాలని ప్రతి సొసైటీకి ప్రొడక్షన్ ప్రోగ్రాము పంపుతారు. అయితే ఏ ప్రాంతములో ఏ రకాలు ఎక్కువగా నేసేవారు వున్నారు. ఏ ప్రాంతములో ఏ రకాలకు ఎక్కువగా డిమాండు వుంది అనేది గమనించకుండా పి.పి.లు ఇస్తున్నారు. దీనివల్ల ఒకే వెరయిటీ నేసేవారు వారు మరొక వెరైటీ నేయలేకపోవడంవల్ల దెబ్బతింటున్నారు. దీనిని ప్రభుత్వము గమనించాలి. ఏ రకంలో 1-00 p.m. నైపుణ్యత ఉంది అని గమనించకుండా ప్రొడక్షను ప్రోగ్రాము ఇవ్వడం, ఆ విధంగా సొసైటీలను మోసము చేసి లేకపోతే సొసైటీలను మధ్యపెట్టి ఆ విధంగా వారు అక్రమ ఆర్జనలు చేస్తు ఉన్న సంగతి అందరికి తెలిసినదే. నా ఉద్దేశం ఏమిటంటే ఎవరైతే మగ్గము మీద ఆధారపడి మగ్గము నేస్తు న్నారో వారినే సొసైటీ మెంబర్లుగా చేసుకోవాలి అన్న నియమం తప్పని సరిగా పాటించవలసిన అవసరం ఉంది. ఇటీవల అలాంటి పరిస్థితి లేనందు

వల్ల ఎవరో గ్రామాలలోగాని లేకపోతే పట్టణంలోగాని అక్కడ ఉన్నటు వంటి పెత్తందార్లు దాని మీద ఆధిపత్యము వహించి దానిని దుర్వినియోగం చేయడం జరుగుతోంది. అందువల్ల మగ్గము మీద ఆధారపడినవారినే అందరిని గుర్తించి వారందరికి గుర్తింపు కార్డులు, లూమ్ ఐడెంటిఫికేషన్ కార్డులు ఇచ్చే విధంగా చేయాలి. అందరికి తెలుసు. కొంతమంది ఇండివిడ్యువల్‌గా స్వతంత్రంగా చేసుకుంటూ ఉంటారు. కొంతమంది మాష్టర్ వీవర్సు దగ్గర నేర్చుకుని చేసుకునేవారు కూడా ఉంటారు. మాష్టరు వీవర్సు కూడా పడుగులు ఇస్తారు. మాష్టర్ వీవర్సుని తప్పు పడుతున్నది ఎందుకంటే వాళ్లు వారిని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారు అని. కాని అటువంటి వారికి కనీస వేతనం తప్పనిసరిగా ఇచ్చేట్టు చూసి చేయాలని మనం మాష్టర్ వీవర్సుని కోరడం జరగాలి. అంతమాత్రంచేత మాష్టరు వీవర్సుని మనం సమర్థించినట్లు కాదు. మనం వారి దగ్గర ఉన్న వారికి వర్కింగు కేపిటల్ ప్రొవైడు చేయాలి. సొసైటీలకు కేష్ క్రెడిట్ ఉంటుంది మూడు లక్షలు, నాలుగు లక్షలు అంటారు. కాని కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో డ్రాయల్ పర్మిషన్ ఉండడంలేదు. వారికి స్టాఫ్ పొజిషన్ సరిగా లేదు. వారికి ఆ విధంగా సౌకర్యాలు లేకపోవడంవల్ల వారికి వర్కింగు కేపిటల్ లేకపోవడంవల్ల సొసైటీలలో 200 మంది 300 మంది ఉంటున్నా 30, 40 మందికి కూడా అవకాశం లేనిది కనబడుతూ వుంటుంది. ఆ సొసైటీలను మనం బాగు చేయవలసిన అవసరం ఉంది. మనం స్కూల్ చిల్డ్రన్ డ్రెస్సులు ఎన్.టి.సి.కో బిన్నీ కంపెనీకో ఇస్తున్నాము. అట్లా కాకుండా వాటిని చేనేత మగ్గాలకు సంబంధించిన గుడ్డను తయారుచేసుకుని ఆ 40 లక్షల జతలు ఇచ్చినట్లయితే రెండు సంవత్సరాలు ముందుగానే ప్లాన్ చేసుకుని చేస్తే ఆ చేనేత పారిశ్రామికులకు మనం సహాయం చేసినవారము అవుతాము. అంతేకాకుండా ఈ సొసైటీలలో బోగస్ సంస్థలు చాల ఉన్నాయి. ముఖ్యంగా మేము ఒక రిపుకాటెడ్ సంస్థకు వెళ్లాము. ఎమ్మిగనూరు. అందరూ చాల బాగుంది అని అనుకుంటారు. కాని అక్కడ బోగస్ మెంబర్‌షిప్ ఉంది. కావలసిన మెంబర్సుని చేర్చుకోకపోవడం కూడా జరిగింది. వీటన్నిటిని సరి అయిన పద్ధతిలో పెట్టాలి అంటే త్రిఫ్టు ఫండు ఏర్పాటు చేయాలి. ఆరు పైసలు సొసైటీ ఇవ్వాలి. తతిమా ఆరు పైసలు సెంట్రల్ గవర్నమెంటు మూడు పైసలు, స్టేటుగవర్నమెంటు మూడు పైసలు ఇస్తుంది. అప్పుడు దానిని సక్రమమైన పద్ధతిలో పెట్టి బోగస్ మెంబర్సుని తీసివేయడానికి అవకాశం ఉంటుంది. చేనేత వారికి ఇళ్లు ప్రధానమైనది. మిగతా వృత్తులలో వారిలాగ వారు బయట చేయలేరు. ఇంటిలోనే ఏర్పాటు చేసుకుంటారు. కాబట్టి వారి హవుసింగు కొరకు స్పెషల్ ప్రోగ్రాము ఉండాలి. వర్కు షెడ్సు ఉండాలి. 3000 రూపాయల వర్కుషెడ్ సబ్సిడీ ప్రోగ్రాము ఉంది. కాని దానిలో చిన్న ఇబ్బంది ఉన్నది. సొసైటీలో 1800 రూపాయలు ఆదాయం ఉన్నవారికి అని అన్నారు. పని కల్పించలేని ఈ పరిస్థితులలో 1800 వేజస్ లేనివారికి

ఎగ్జంప్షన్ చేయాలి. లేకపోతే వారికి చాల అన్యాయం చేసిన వారము అవుతాము. కాలనీలలో ఉన్న వారికి కొంతమందికి సొసైటీలలో లేకపోయినా వర్కుషెడ్సు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇటీవల మా ప్రాంతం సైక్లోను వల్ల వరదలవల్ల గుంటలలోని నీళ్లు రావడం జరిగింది. ఆ నీరు పోయేవరకు అంటువంటివారికి రీహేబిలిటేట్ చేయాలి. వారికి 15,20 కిలోల బియ్యము ఇవ్వవలసిన అవసరం ఉంది. కాని మగ్గము పడిపోతేనేగాని ఇవ్వడానికి వీలులేదు అని చెప్పడం జరిగింది. ఇది ఇటీవల్ల ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తే కలెక్టరు రిపోర్టు చూసి సహాయం చేస్తామని వారు చెప్పడం జరిగింది. అందుకు సభాముఖంగా వారికి ధన్యవాదాలు చెపుతున్నాను. చేనేత కార్మికులు దగ్గుతూ ఉంటారు. పనికి సరిపడ తిండిలేక క్షయ, రక్తహీనత మొదలైన జబ్బులతో బాధపడుతూ ఉంటారు. అటువంటి వారికి ఉచిత పరీక్షలు చేయడమే కాకుండా ఉచిత వైద్య సహాయము కూడా అందజేయాలి. ఈ వృత్తిలో చేతులూ కాళ్ళేకాకుండా మెదడు కూడా ఉపయోగించాలి. కాబట్టి వయో వృద్ధులకు పెన్షన్ సదుపాయం కూడా కలుగజేయాలి. పెద్ద పెద్ద స్పిన్నింగు మిల్లులు చాల నష్టముతో నడుస్తున్నవి. మినీ స్పిన్నింగు మిల్సు ఏర్పాటు చేసుకుంటే వానిని కాటేజి ఇండస్ట్రీగా చేస్తే చేనేత వృత్తికి సంబంధించినటువంటి నూలు వారికి సప్లయి చేసిన వారము అవుతాము. నష్టాలు ఉండవు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఎస్. టి. రామారావు :— అధ్యక్షా! చాలా ప్రముఖమైన చేనేత 1-10 p. m. పరిశ్రమమీద యీనాడు గౌరవసభ్యులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు. అందుకు వారికి హృదయపూర్వకముగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ చేనేత పనివారు తమ విలువైన నైపుణ్యంతో వస్త్రాలు నేసి పూర్వకాలంలో యితరదేశాలకు కూడా యీ పట్టువస్త్రాలు ఎగుమతి చేసేవారు. చేనేత పరిశ్రమ ద్వారా దేశానికి ఆ విధంగా చాలా ప్రాముఖ్యత తెచ్చింది. కాని యీనాడు యీ చేనేత పారిశ్రామికులు మన రాష్ట్రంలో చాలా వెనుకబడిపోయి కేవలం కూలి చేసుకునే విధానంగా వారు శ్రమ పడుతున్నారు. మధ్య దళారీలు స్వార్థంతో చేనేత పారిశ్రామికులకు గిట్టుబాటు ధర అందించడంలేదు. ఆ విషయం ప్రభుత్వం ఇదివరకే గుర్తించింది. దానికిగాను యీ సొసైటీలను పటిష్టం చేయాలి. ఎవరు అయితే చేనేత పని చేస్తున్నారో, ఎవరు అయితే మగ్గం స్వయంగా నేస్తున్నారో అటువంటివారికి సొసైటీలలో సభ్యత్వం కల్పించి వారి భార్యాబిడ్డలకు జీవనాధారము కల్పించే విధంగా చేయాలి. అందుకోసము ఇళ్ళలో చేనేత పారిశ్రామికుల ఇళ్ళలోనే మగ్గాలు ఏర్పాటుచేసుకునేందుకు షెడ్డులు నిర్మించుకోవడానికిగాను 9,000 రూపాయిల నుంచి 12,000 రూపాయిల వరకు వారికి సహాయం అందించడం జరుగుతున్నది. స్థానికంగా మగ్గం నేసుకునేవారికే సభ్యత్వం యిస్తారు. 10, 12 మగ్గాలు పెట్టుకొని డబ్బు సంపాదించే సొసైటీలను శిక్షించవలసిన అవసరముంది

ప్రభుత్వ విధానం, నూలును చేనేత పనివారు స్పిన్నింగు మిల్సునుంచి హెచ్చు ధరకు కొనకుండా కూడా చూడవలసి ఉన్నది. చేనేత చీరలు, ధోవతులు బీదవారికి చౌకధరలకు అందిస్తున్నపుడు వాటిని నేయడానికి యీ నేతపనివారికి అప్పగిస్తే వారికి జీవనాధారం ఏర్పడుతుంది. సబ్సిడీ ధరకు చేనేతపనివారికి నూలు అందించాలని చాలామంది సభ్యులు యిక్కడ చెప్పారు. అదే ప్రభుత్వ విధానం. వీటికి సంబంధించిన వివరాలు సంబంధిత మంత్రి గారు చెబుతారు. ఇపుడు సిరిసిల్లలో, ప్రొద్దుటూరులో టెక్స్టైల్ ప్రొడక్షన్స్ కార్పొరేషన్స్ ఏర్పాటు చేసారు. ఇంకా జమ్మలమడుగు మొదలైన ప్రాంతాలు నేను వెళ్ళినపుడు వీవర్సు అక్కడ ఎక్కువమంది ఉన్నట్లు తెలిసింది. దీనికి లో ప్రయారిటీ ఏరియా అంటే తక్కువ ప్రత్తి పండే ఏరియాగా అని స్పిన్నింగు మిల్స్ యివ్వలేదు. అటువంటి తక్కువ ప్రత్తిపండే ఏరియాలలో కూడా మిల్లులు శాంక్షన్ చేయునిచోట కొన్ని మిల్లులు శాంక్షన్ చేయడం జరిగింది. ఇపుడు జనతా చీరలు నేసేవారికి సబ్సిడీమీద నూలు అందించిడం కూడా జరుగుతున్నది. అయినా యీ అన్ని విషయాలు చర్చించడానికి యీరోజు 4 గంటలకు వివిధ పక్షములవారితోనూ మీటింగు ఏర్పాటు చేస్తున్నాను. ఆ మీటింగుకు ప్రతిపక్ష ప్రతినిధులను ఆహ్వానిస్తున్నాను. దీనిమీద వీవర్సుకు సంబంధించి ప్రత్యేకంగా హవుస్ కమిటీని వేయడం జరిగింది. దానికి మాధవరెడ్డిగారు అధ్యక్షులుగా ఉన్నారు. వారు సరైన నిర్ణయాలు చేసి సభకు రిపోర్టు యిస్తారు. రాష్ట్రానికి వన్నె తెచ్చే యీ చేనేత పరిశ్రమను ప్రభుత్వం ప్రోత్సహించడం తన బాధ్యత అని మనవి చేస్తున్నాను. ఇపుడు దీనికి సంబంధించన మంత్రి రాజుగారు యిచ్చే సమాధానలను కూడా అందుకోవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ పి. జనార్థనరెడ్డి :— ముఖ్యమంత్రిగారు యీ చేనేత కార్మికుల విషయంలో మధ్య దళారీలు ఉండి చేనేతవారిని దోచుకుంటున్నారన్నారు. ఆప్కో ఛైర్‌మెన్‌గా ఉన్న రంగనాయకులుగారు 30 లక్షల రూపాయలు అవినీతికి పాల్పడి డబ్బు కాజేశారు. ఆ విషయం ముఖ్యమంత్రిగారే స్టేటుమెంటు చేసారు. దీనిమీద ఏమి చర్యలు రంగనాయకులగారి మీద తీసుకున్నారు?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఈ విషయంలో యిదివరకే చర్య తీసుకున్నాము. రంగనాయకులగారిని ఆప్కో ఛైర్‌మెన్‌నుండి తొలగించడం జరిగింది. వారిని తిరిగి దానికి నియమించడం జరగలేదు. తరువాత తెలుగు దేశం పార్టీనుంచి కూడా రంగనాయికులుగారిని బహిష్కరించడం జరిగింది. ఆయన సభ్యత్వాన్ని రద్దు చేసాము.

శ్రీ పి. జనార్థనరెడ్డి :— పార్టీనుంచి బహిష్కరించినంతమాత్రాన చర్య తీసుకున్నట్లు కాదు. ఎం. ఎల్. ఏ. క్వార్టర్సులో మానభంగం జరిపిన వ్యక్తిని ఆప్కో ఛైర్‌మెన్‌గా వేసారు. ఆప్కో ఛైర్‌మన్‌గా 30 లక్షలు దుర్వినియోగం పరిచినపుడు ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఆప్కోలో పనిచేసే 30 మంది అధికారులను సస్పెండు చేయడం జరిగింది. వారిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయడం జరిగించని యిదివరకే చెప్పడం జరిగింది. ఎవరినీ వదలిపెట్టము. ఇప్పుడు జనతా పార్టీవారిని కూడా సాయంత్రం 4 గంటలకు జరిగే మీటింగుకు హాజరు కావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయుని నరశింహారెడ్డి :— అధ్యక్షా! ఈ వివరాలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ యీ చేనేత కార్మికులను ఆదుకుంటామన్నారు. దీని విషయంలో ప్రతిపక్షాలవారితో సమావేశం 4 గంటలకు జరుపుతామన్నారు. ఇపుడు రాష్ట్రంలో 30 లక్షలమంది వీవర్సు ఉన్నారు. 6 లక్షలు మగ్గాలు ఉన్నాయి. చట్టపరంగా వారికి రక్షణలేదు. అందువల్ల యీ సమాజంలో చేనేత కార్మికులకు న్యాయం జరగడంలేదు. ఇపుడు కాపీ పనికివారికి రోజుకు 20 రూపాయలు యిస్తున్నారు. కాని చేనేత పనివారు కుటుంబం అంతా నెలరోజులు పనిచేసినా 200 రూపాయలకంటే ఆదాయం రావడం లేదు. చేనేత కార్మికులు యీ పరిస్థితినుంచి బయటపడడానికి పండగ సీజన్‌లోనే కాకుండా మాములు రోజులలో కూడా యీ చేనేత వస్త్రాలకు సబ్సిడీ యిచ్చి చేనేత కార్మికులను ఆదుకోవాలి. మధ్యదళారీలు చాలామంది బినామీ సొసైటీలు ఏర్పాటు చేసి సబ్సిడీ డబ్బు తీసుకుంటున్నారు. వారిని యీ ప్రభుత్వం ఏరివేస్తామంటున్నది. ఈ మధ్యదళారీలను తొలగించి కనీసం చేనేత పనివారికి నెలకు 800 రూపాయలు కుటుంబానికి వచ్చేలా చూడాలి. ఈ చేనేత పరిశ్రమమీద ఆధారపడి చీరాల, అనంతపురం, భువనగిరి, నిజామాబాదు జిల్లాలో ఉన్న చేనేత పారిశ్రామికులు వారి కుటుంబాలు పోషించుకుంటున్నారు. ఇపుడు ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అందులో చేనేత కార్మికులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను,

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):—అధ్యక్షా ! మానవుడి జీవనానికి 1-20 P. M.
కావలసినవి ప్రధానంగా మూడు. అందులో మొదటిది కూడు, రెండవది మానాన్ని రక్షించేటటువంటి గుడ్డ. అలాంటి గుడ్డను నేసే కార్మికుల గురించి పెద్దలు చాలా విషయాలు చెప్పారు. ఆ వివరాల్లోకి నేను వెళ్ళదలచుకోలేదు. కాని అలాంటి గుడ్డను నేసే శ్రమజీవుల శ్రమ ఇంత అని చెప్పడానికి వీలులేని విధంగా వుంది. నేను నిన్నగాక మొన్న ఒక హౌస్ కమిటీ వెంట కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో పర్యటన చేసినప్పుడు చూశాం. ఆ వివరాలు మీకు చెప్పి విసిగించదలచుకోలేదు. తరువాత రిపోర్టు వస్తుంది. కాని నేను ఒక విషయం మాత్రం చెప్పదలచుకొన్నాను. అన్న వస్త్రం పెట్టలేక పోయినా వున్న వస్త్రాన్ని ఊడబెరికే విధంగా ఈ పాలసీలు నిర్ణయం అవుతున్నాయి. వీటిని ఆపకపోతే నిరుద్యోగం, దారిద్ర్యం పెరిగిపోయి మనలను, ప్రభుత్వాలను దహనంచేసే పరిస్థితి వస్తుందనే చెప్పాలి. ఈనాడు ముగ్గురు మనుషులు నేసే బట్టను ఒక పవర్‌లూమ్ నేసే అవకాశం వుంది, అట్లాగే 40

మంది చేయగలిగిన పనిని ఒక మిషన్ ద్వారా చేయగలిగే అవకాశాన్ని కల్పించే విధంగా పాలసీలు నిర్ణయించడం వల్ల కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 1984 నుంచి ఈనాటి వరకూ 12 నుంచి 15 లక్షల మంది నిరుద్యోగులుగా బజారుపాలై దారిద్ర్యంలో మునిగి తేలుతున్నారు. ఆ చేనేత పనివారి ఒడగండ్లు అంతా ఇంతా అని చెప్పడానికి వీలులేకుండా వుంది. కాబట్టి ఈ టెక్స్‌టైల్ పాలసీని అరికట్టడానికి మనం పోరాడాలి లేకపోతే వారిని రక్షించలేము. పైగా దీనిని కేంద్ర ప్రభుత్వానికే వదిలివేసి రాష్ట్ర ప్రభుత్వం మీద బాధ్యత ఏమీలేదనే విధంగా వ్యవహరించకుండా చేనేత పాలసీని నిర్ణయించవలసిన అవసరం వుంది. ఈ సందర్భంలో ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఒక గుడ్డ నేసిన వాడికి మనం 17 నుంచి 18 రూపాయిలు ఇస్తుంటే అక్కడ దొరుకుతున్నది రెండు పంచెలు నేసిన వారికి 12 రూపాయలు, ఒక చీర నేసిన వారికి 8 నుంచి 9 రూపాయలు. ఇంతమాత్రం ఇచ్చి చేతులు కడుక్కొంటున్నారు. మిగతా డబ్బు కాజేస్తున్నారు. వారికి ఇవ్వవలసిన కూలి డబ్బులు కూడ ఇవ్వడంలేదు. అందువల్ల నేసే వాడికి డబ్బు నేరుగా చేరే ప్రయత్నం చేయాలి. నేసే వారికి స్వంత మగ్గాలు లేవు. వారు మగ్గాలు కిరాయికి తెచ్చుకొని బట్టలు నేసే దుస్థితి కలిగింది. మగ్గం కిరాయి కట్టగా మిగిలిన డబ్బుతో భార్యా పిల్లలను పోషించలేని పరిస్థితి వుంది. అంతే కాక నేసిన గుడ్డలు అమ్మకం జరగక కోట్లాది రూపాయల సరుకు నిలువలు వుండిపోతున్నాయి. ఫలితంగా చేనేత పనివారు తమ వృత్తిని మానివేసి బిక్షాటన జరపడం, మట్టితవ్వే వృత్తులలోకి మారిపోతున్నారు. చేనేత పరిశ్రమ అయోమయ పరిస్థితిలో పడింది. ఇక్కడ ప్రొడక్షన్ ఆఫీసర్స్ విషయం చెప్పాలి. ఈ ప్రొడక్షన్ ఆఫీసర్లు బాగా నేయగలిగేవారికి ప్రొడక్షన్ ఇవ్వక తాము అనుకొన్న పద్ధతిలో గుడ్డలు నేయులేనివారికి, డబ్బులు ఇచ్చేవారికి ప్రొడక్షన్ ఇస్తున్నారు. మన ప్రభుత్వం నిర్ణయించిన పాలసీ వల్ల జరుగుతున్న అన్యాయం ఇది. ఈ దుర్మార్గాన్ని మనం సహిస్తూ కూర్చోవలసిన అవసరం లేదు. వెంటనే దీనిని అరికట్టాలి. వారికి కావలసిన ఇంటి వసతి కల్పించాలి, ఇంటిలో మగ్గం వసతి కల్పించాలి, నూలును తక్కువ ధరకు, సబ్సిడీ ధరకు సప్లయిచేసి సక్రమంగా నేయడానికి శిక్షణను ఇప్పించాలి. నేసిన గుడ్డను ప్రభుత్వమే ఖరీదుచేసి పాఠశాల విద్యార్థులను, మనలాంటి ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వోద్యోగులకు సరఫరా చేయాలి. విలాసానికి వాడుకొనే వస్త్రాలు తప్ప మనం వాడే అన్ని వస్త్రాలను చేనేత కార్మికులచే నేయించి, వాళ్ళకు సబ్సిడీ ధరపై నూలు ఇచ్చి, వారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించాలి. ప్రతి చేనేత కార్మికుడికి నెలకు 800 రూపాయల నుంచి వెయ్యి రూపాయలు ఆదాయం వచ్చేట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. ఈ బాధ్యతను ప్రభుత్వం తీసుకొని చేనేత కార్మికులను రక్షించక పోతే ఆ సమస్య ప్రభుత్వాలను దహింప జేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. కేవలం కేంద్రాన్ని తిడుతూ కూర్చోవడం కాదు. చేనేత కార్మికులకు సరఫరా చేసే నూలు ధర ఎక్కువగా వుండడం వల్ల వారు మిల్లులతో పోటికి తట్టుకోలేక

పోతున్నారు కాబట్టి తయారయ్యే నూలులో సగం నూలు తక్కువ ధరలకు చేనేత కార్మికులకు సరఫరాచేసి ఈ వ్యవస్థను కాపాడడానికి కృషిచేయ వలసిందిగా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు):— అధ్యక్షా ! ఈనాడు రాష్ట్ర ప్రభుత్వంగానీ, కేంద్ర ప్రభుత్వంగానీ చేనేత కార్మికుల కొరకు చేపట్టిన కార్యక్రమాల అమలు కేవలం కాగితాలపైనే జరుగుతోందని మనవి చేస్తున్నాను. వారికి ఏమాత్రం న్యాయం జరగడం లేదు. మన దేశంలోగాని, రాష్ట్రంలోగాని లక్షలాది మంది చేనేత కార్మికులు ఉన్నారు. ఆ కార్మికులకు ఏ రకంగా ఉపాధి కల్పించాలో ఆలోచించాలి. చేనేత కార్మికులవల్ల మన దేశానికి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతులు వచ్చాయని చరిత్ర చెపుతున్నది. మన దేశాభివృద్ధిగానీ, రాష్ట్రాభివృద్ధిగాని ఆర్థికాభివృద్ధి మీదనే ఆధారపడి వుంది. అలాంటి ఆర్థికాభివృద్ధికి ఈ చేనేత పరిశ్రమ తోడ్పడుతుంది. ఈ పరిశ్రమవల్ల ఒకవైపు చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తూ మరొకవైపు దేశానికి ఆదాయంకూడా పెరుగుతుంది, విదేశీ మారకద్రవ్యం ఎంతో వస్తుంది. విదేశీయులు మన చేనేత వస్త్రాలపై మక్కువ చూపుతున్నారు. ఇలాంటి పరిస్థితిలో చేనేత పరిశ్రమలను ప్రోత్సహించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మన దేశంలో వ్యవసాయం ప్రధానమైన వృత్తి. దీనివల్ల ఒక వైపు ప్రజలకు ఉపాధి లభిస్తూ మరొక వైపు దేశానికి సంపద వస్తుంది. అదే విధంగా వ్యవసాయం తరువాత దేశానికి సంపద చేకూర్చే పెద్ద రంగం చేనేత రంగం. ఈ పరిశ్రమవల్ల ఒకవైపు లక్షలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తోంది, మరొక వైపు దేశానికి సంపద లభిస్తోంది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఎక్కువ రాయితీలు ఇచ్చి, సబ్సిడీ వసతులు కల్పించి ఈ పరిశ్రమను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. ఆర్థికాభివృద్ధి వల్ల దేశ ప్రగతి సాధ్యమవుతుందని నేను ఇంతకు ముందే చెప్పాను. అందువల్ల శ్రీరాములుగారు ప్రతిపాదించినట్లు 100 కోట్ల రూపాయలతో హాండ్‌లూం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయ వలసిందిగా కోరుతున్నాను. ఇక ఈనాడు చేనేత కార్మికుల కొరకు చట్టాలు వున్నప్పటికీ వాటిలో లోపాలు వున్నాయి, అవి సరిగా అమలు జరగడం లేదు. ఈనాడు తయారయ్యే నూలులో 50 శాతం లూమ్స్‌కు కావాలి. కాని చేనేత కార్మికులకు 10 శాతంకూడా లభించడం లేదు. అందువల్ల వారికి తక్కువ ధరకు ఎక్కువ నూలు లభించేట్లు చట్టాన్ని అమలుచేయవలసిన అవసరం

-30 p. m. వుందని మనవిచేస్తున్నాను. అనేక మంది దళారీలు, అనేకమంది కోటీశ్వరులు దీన్ని అమలు చేయకుండా చేస్తున్నారు. కోటీశ్వరులైనవారు స్పిన్నింగ్ మిల్లులలో వుండే యాజమాన్యం ఇంప్లిమెంటు కాకుండా చూస్తున్నారు. కాబట్టి, తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— తేది 14-12-1987న, సోమవారము ఉదయం గం. 8-30 ని. వరకు సభ వాయిదా వేస్తున్నాను.

(The House then Adjourned at 1-33 P.M. to meet again at 8-30 A.M. on Monday the 14th December, 1987).